
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఉత్తరాంధ్ర
శనివారం
01-3-2025
పేజీలు 14
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం




## అవినీతి మత్తులో..

# ఆగని అనధికార నిర్మాణం..!

'గ్రేటర్' జోన్ 2,
చంద్రంపాలెంలో అక్రమ అంతస్తు
టౌన్ ప్లానింగ్ అండతో బరితెగించిన బిల్డర్



(సూర్య బ్యూరో - విశాఖపట్నం )

జీవీఎంసీ జోన్ 2లో అక్రమ నిర్మాణాలు జోరు పెరిగింది. మధురవాడ విచ్చలవిడిగా ఈ అనధికార నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. ఓ బిల్డర్ అత్యుత్సాహం అధికం కావడంతో అపార్ట్మెంట్ పై అదనపు అంతస్తు నిర్మాణం చేపట్టారు. అందరికీ భారీగా ముడుపులు ఇచ్చిన ఆ బిల్డర్ బరితెగించి.. తనకేమి ఎదురులేదన్నట్టు వ్యవహరిస్తూ మళ్లీ యదేచ్ఛగా నిర్మాణాలను కొనసాగిస్తున్నారు. ఫిర్యాదు రావడంతో టౌన్ ప్లానింగ్ అధికారులు తూతూ మంత్రంగా చిన్న రంధ్రాలు కొట్టి చేతులు దులిపేసుకున్నారు. చంద్రంపాలెంలో ఓ భారీ అపార్ట్మెంట్ నిర్మాణం జరుగుతుంది. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరగడంతో పాటు ఆపై అనధికార పై అంతస్తు నిర్మాణం కూడా జరగడం, బిఏ నెంబర్ 1086/6652/22 ప్లాన్ పొందిన ఈ భవనం 2022లో ప్లాన్ తీసుకున్నప్పటికీ ఇంకా నత్తనడకన అనధికార నిర్మాణాలతో సాగుతుంది. ఇటీవల ఫిర్యాదు చేస్తే తూతూ మంత్రంగా చిన్న రంధ్రాలు పెట్టి చేతులు దులిపేసుకున్న ప్లానింగ్ సెక్రటరీ టౌన్ ప్లానింగ్ అధికారులకు భారీగా ముడుపులు అందడంతోనే అటువైపు కన్నెత్తి చూడడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పేద, సామాన్య ప్రజలు చిన్నచిన్న ఇల్లు నిర్మించుకుంటే ప్రతాపం చూపించే టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, ధనవంతులు భారీ బలవంతులు నిర్మించుకుంటున్న వాటి జోలికి వెళ్లకపోవడంపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇంత భారీ నిర్మాణం సాగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు నియంత్రించలేకపోతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



## రాష్ట్ర పండగగా నూకాలమ్మ జాతర

ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే కొణతాల

## పారిశ్రామిక ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత

### ఆటోనగర్ లో వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక స్థలం గుర్తించాలి

### డీఐఈపీసీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



విశాఖపట్నం, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :

జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ.. ఔత్సాహికులకు సంపూర్ణ సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన జిల్లా ఇండస్ట్రియల్ ఎగుమతి ప్రోత్సాహక

..మిగతా 2లో





## స్వచ్ఛ సర్వేక్షన్ లో నగర ప్రథమ స్థానమే లక్ష్యంగా కృషి చేయండి

2లో

జీవీఎంసీ అదనపు కమిషనర్ ఆర్.సోమన్నారాయణ

## ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు



పరీక్ష కేంద్రాలు వద్ద 144 సెక్షన్
౨ హాజరుకానున్న 82,899 మంది విద్యార్థులు

2లో



## దీపం పథకం అమల్లో మరింత అప్రమత్తంగా ఉంటాం

2లో

సీఎస్ కు తెలిపిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

## పార్వతీపురం మన్యం జిల్లాలో టి.బి. రోగులకు

# నిక్షయ్ మిత్రలుగా నమోదు చేసుకోవాలి

### సహకరించాలని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, పిలుపు

పార్వతీపురం, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :

ప్రధాన మంత్రి టి.బి. ముక్త్ భారత్ అభియాన్ పథకం కింద టి.బి. రోగులకు పోషకాహార సహకారం అందించడానికి నిక్షయ్ మిత్ర లుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ జిల్లా పౌరులకు విజ్ఞప్తి చేశారు. టి.బి. రోగులకు పోషకాహార మద్దతు కోసం నిక్షయ్ మిత్ర లుగా నమోదు చేసుకున్నవారు, నెలకు రూ. 700 చొప్పున గరిష్ఠంగా 6 నెలల వరకు, మొత్తం రూ. 4200 ఆర్థిక సహాయం అందించవచ్చు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ ఎ. శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ, "తాను స్వయంగా నిక్షయ్




మిత్ర గా నమోదు చేసుకుని టి.బి. రోగులకు సహకారం అందిస్తున్నానని, ముఖ్యంగా ఉద్యోగులు ముందుకు వచ్చి టి.బి. రోగులను దత్తత తీసుకొని నిక్షయ్ మిత్రగా నమోదు చేసుకోవాలని కోరుతున్నాను. టి.బి. రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని అన్నారు.జిల్లా టి.బి. నియంత్రణ అధికారి డాక్టర్ ఎం. వినోద్ కుమార్ మాట్లాడుతూ, "నిక్షయ్ మిత్రగా సహకారం టి.బి. రోగులకు ఎంతో అవసరం. ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో పోషకాహార లోపం టి.బి. వ్యాధిని మరింత తీవ్రతరం చేస్తుంది. నిక్షయ్ మిత్ర సహకారంతో రోగులు త్వరగా కోలుకోవడానికి

..మిగతా 2లో

## కూటమి ప్రభుత్వ బడ్జెట్ భేష్

### జనసేన నేత గురాన అయ్యలు



విజయనగరం టౌన్ , ఫిబ్రవరి28, మేజర్ న్యూస్ :

శాసనసభలో ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మూడు లక్షల కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ సంతృప్తికరంగా ఉందని జనసేన నేత గురాన అయ్యలు అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజామోదయోగ్యమైనదని ప్రశంసించారు. గత వైసీపీ ప్రభుత్వ బడ్జెట్ కొందరికి మాత్రమే లాభదాయకమైనదిగా ఉండేదన్నారు. వ్యవసాయరంగానికి పెద్దపీట వేశారన్నారు. సంక్షేమం, అభివృద్ధికి బడ్జెట్ కేటాయింపుల్లో ప్రాధాన్యం ఇచ్చేరన్నారు. ప్రధానంగా అధికారంలోకొచ్చేందుకు దోహదపడ్డ సూపర్ సిక్స్ పథకాలకు ఈ బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం అభినందనీయమన్నారు. కరువు రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దేలా ఏపీ బడ్జెట్ కేటాయింపులు చేసేరన్నారు. ఆర్థిక లోటు ఉన్నా కూడా సంక్షేమ పథకాలకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పోలవరం, అమరావతికి భారీ కేటాయింపులు చేయడం హర్షనీయమన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ లో నగర ప్రథమ స్థానమే లక్ష్యంగా కృషి చేయండి

### జీవీఎంసీ అదనపు కమిషనర్ ఆర్.సోమన్నారాయణ



విశాఖపట్నం, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్

విశాఖలో 2024 స్వచ్ఛ సర్వేక్షన్ లో ప్రథమ స్థానానికి ప్రజాభిప్రాయం సేకరణకు సిద్ధం కావాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ ఆర్ సోమనారాయణ పేర్కొన్నారు.శుక్రవారం అయిన జీవీఎంసీ మూడవ జోనల్ కార్యాలయంలో జీవీఎంసీ జోనల్ కమిషనర్, ఏ ఎం ఓ హెచ్, శానిటరీ సూపర్వైజర్లు శానిటరీ ఇన్స్పెక్టర్లు సి ఓ లు సచివాలయం శానిటరీ కార్యదర్శులతో స్వచ్ఛ సర్వేక్షన్ 2024 ప్రజాభిప్రాయ సేకరణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ జీవీఎంసీ పరిధిలో 2024 సంవత్సరంనకు సంబంధించి స్వచ్ఛ సర్వేక్షన్ ప్రారంభమైందని, విశాఖ నగర ప్రథమ స్థానం లక్ష్యంగా జీవీఎంసీ అధికారులు ,ఉద్యోగులు కృషి చేయాలని, విశాఖ నగర ప్రజల అభిప్రాయ సేకరణ ముఖ్య భూమికని, అందుకు విశాఖ నగర ప్రజలు తమ అమూల్యమైన అభిప్రాయాలను స్వచ్ఛ సర్వేక్షన్ లో తెలియపరిచేలా అవగాహన కల్పించాలన్నారు. అందుకు సంబంధించి విశాఖ నగరంలో నిత్యం ప్రతి ఇంటి నుండి విభజించిన వ్యర్థాల సేకరణ, తరలింపు, రోడ్లు, కాలువల పరిశుభ్రత, మార్కెట్లు, బజార్లు, పార్కులు,ఉద్యానవనాలు, ఇతర బహిరంగ ప్రదేశాలలో అధికారుల పరిశుభ్రతా నిర్వహణ , రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్ ( ఆర్.ఆర్.ఆర్) కేంద్రాలు వాటి వినియోగం గురించి ప్రజలకు అవగాహన ,పబ్లిక్ టాయిలెట్లు పరిశుభ్రత, వాటి నిర్వహణ, పారిశుద్ధ్య పనుల ఫిర్యాదులపై అధికారుల స్పందన, పనితీరుపై ప్రజల సంతృప్తి తదితర అంశాలపై విశాఖలో స్వచ్ఛ సర్వేక్షన్ కొరకు పలు ప్రశ్నలకు గానూ ప్రజల నుండి ప్రజా అభిప్రాయ సేకరణ ప్రారంభమైనందున వారు అడిగే ప్రశ్నలపై ప్రజాభిప్రాయ సేకరణ స్వచ్ఛ సర్వేక్షన్ బృందం నేరుగా ముఖాముఖిగా, అలాగే స్వచ్ఛత యాప్, వెబ్సైట్ లింకు ద్వారా సేకరించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే విశాఖ నగరం దేశంలోనే పరిశుభ్ర నగరంగా 4వ స్థానాన్ని పొంది ఉన్నదని, విశాఖ నగరాన్ని మరింత అభివృద్ధి దిశగా తీర్చిదిద్దుటకు జీవీఎంసీ యంత్రాంగం నిత్యం ప్రజలకు సేవలు అందిస్తూ, మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, నగరాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. విశాఖ నగర అభివృద్ధి దృష్ట్యా నగర ప్రజలు ఈ ప్రశ్నలకు స్వచ్ఛ సర్వేక్షన్ బృందం నేరుగా ముఖాముఖిగా మీ వద్దకు వచ్చినప్పుడు అలాగే స్వయంగా మీరే ఈ %ష్ట్రజూం://ంఎఎబతీఖ్ఖఅ.శీతీస్త్ర/టవవ఑ఖ్ఖఎ% లింకు నందు గాని లేదా %ూఖ్ఖఎష్ట్రఖ్ఖ వీశీంఖూ% యాప్ ద్వారా గాని మీ ఫోన్లో %ఉూ% ( ఒన్ టైమ్ పాస్ వర్డ్) ను నమోదు చేసి తమ అమూల్యమైన అభిప్రాయాలను తెలిపి విశాఖ నగర అభివృద్ధికి, విశాఖ నగరం దేశంలోనే ప్రథమ స్థానం లక్ష్యసాధనకు ప్రజలు సహకరించేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ విషయమై ప్రజల అవగాహన కొరకు వార్డు కార్యదర్శులు అన్ని సచివాలయాల పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సహకారం అందించాలని, వారి సేవలను నగర ప్రజలు వినియోగించుకుంటూ స్వచ్ఛ విశాఖ లక్ష్యసాధనకు సహకరించాలని అదనపు కమిషనర్ అధికారులను ఆదేశించారురు.

# దీపం పథకం అమల్లో మరింత అప్రమత్తంగా ఉంటాం

### సీఎస్ కు తెలిపిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



విశాఖపట్నం, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :-

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దీపం -2 పథకం అమల్లో మరింత అప్రమత్తంగా ఉంటామని, సబ్సిడీ నగదు వెనువెంటనే లబ్దిదారుల ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు స్థితిగతులపై సమీక్షించే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శుక్రవారం సాయంత్రం అమరావతి నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. దీనిలో స్థానిక కలెక్టరేట్ వీసీ హాలు నుంచి భాగస్వామ్యమైన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఇక్కడ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు గురించి వివరించారు. జిల్లాలో దీపం పథకం ద్వారా అర్హులైన అందరికీ సకాలంలో రాయితీ నగదు జమ చేస్తున్నామని, అక్కడక్కడ తలెత్తుతున్న సాంకేతిక సమస్యలను అధిగమించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన తాగునీరు అందిస్తామని, దానికి తగిన కార్యాచరణ రూపొందించుకొని ముందుకెళ్తామని పేర్కొన్నారు. ఎం.ఎస్.ఎం.ఈ. పార్కుల ఏర్పాటు నిమిత్తం అవసరమైన భూములను గుర్తిస్తామన్నారు. ఎం.ఎస్.ఎం.ఈ. సర్వేను మరింత వేగవంతం చేస్తామని తెలిపారు. ఆహారం, తాగునీరు కలుషితం కాకుండా, వ్యాధులు ప్రభలకుండా జాగ్రత్తలు తీసుకుంటామని చెప్పారు. వీసీలో జిల్లా నుంచి కలెక్టర్ తో పాటు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి)

కమిటీ (డీఐఈపీసీ) సమావేశంలో ఆయన పలు అంశాలపై చర్చించారు. అన్ని రకాల సాంకేతిక అంశాలపై అధికారులు అవగాహన కలిగి ఉండాలని, పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే వారికి అన్ని విధాలుగా సహకారం అందించాలని సూచించారు. సమావేశంలో భాగంగా గతంలోని అజెండా అంశాలపై తీసుకున్న చర్యల గురించి జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వి. ఆదిశేషు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపనకు అనువైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించే లక్ష్యంతో అధికారులు పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేయాలన్నారు. జిల్లాలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ పారిశ్రామికంగా అభివృద్ధి పథంలో నడిపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గాజువాక, ఆటోనగర్ వద్ద గల రోడ్ ఓవర్ బ్రిడ్జి(ఆర్.వో.బి.), పెదగంట్యాడ, అగనంపూడి, ఆటోనగర్లలో ఫ్లాట్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్, పీఎం విశ్వకర్మ యోజన పథకం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించిన ఆయన పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. నిర్మాణాలకు, పరిశ్రమల నిర్వహణకు అవసరమైన నీటి వనరులను సమకూర్చాలని, సొసైటీ భవనాల నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. భూ సేకరణ, సింగిల్ విండో క్లియరెన్స్ అంశాల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఎంఎస్ఎంఈ సెక్టార్ల ఏర్పాటులో చురుగ్గా వ్యవహరించాలన్నారు. కోర్టు కేసులు, ఆక్రమణల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, నిర్ణీత సమయంలో చర్యలు తీసుకోవాలని చెప్పారు.

**వాహనాల పార్కింగ్ కు, ఆర్టీసీ బస్సులు నడిపేందుకు చర్యలు**

సమావేశంలో భాగంగా ఐలా ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు ఆటోనగర్, ఐటీ హిల్స్ వద్ద కావల్సిన సదుపాయాలపై కలెక్టరుకు నివేదించారు. ఆటోనగర్ లో వాహనాల పార్కింగ్ కు చాలా ఇబ్బంది అవుతుందని, బయట నుంచి ప్రయివేటు వాహనాలు వచేస్తున్నాయని వాటిని తనిఖీ చేసేందుకు పోలీస్ సాయంతో చెక్ పోస్టులు పెట్టాలని, అదనపు పార్కింగ్ స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ చర్యలు చేపట్టాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. చెక్ పోస్టుల కోసం పోలీస్ అధికారులకు లేఖ రాయాలని పరిశ్రమల శాఖ అధికారికి సూచించారు. ఆటోనగర్, ఐటి హిల్స్ ప్రాంతాలకు ఉద్యోగులు చేరుకునేందుకు వీలుగా ప్రత్యేక ఆర్టీసీ సర్వీసులు నడపాలని ఆర్టీసీ ఆర్.ఎం.ను ఆదేశించారు. సమావేశంలో పరిశ్రమల శాఖ జీఎం ఆదిశేషు, విశాఖపట్టణం ఆర్డీవో పి. శ్రీలేఖ, ఐలా ప్రతినిధులు, పారిశ్రామకవేత్తలు, ఇతర విభాగాల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పండగగా నూకాలమ్మ జాతర

### ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే కొణతాల

అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ :

ఎన్నికలలో అనకాపల్లి ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు మాజీ మంత్రి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కలిసి నూకాలమ్మ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించాలని కోరారు. తక్షణమే తన వ్యక్తిగత కార్యదర్శి రవిచంద్ర ని పిలిచి నూకాలమ్మ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించడం కోసం ఏర్పాట్లు చేయమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సిఎం రమేష్ , హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ మరియు కేంద్ర మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు కూడా పాల్గొన్నారు. కోరిన వెంటనే నూకాలమ్మ జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించాలని ముఖ్యమంత్రి తో మాట్లాడినా ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి కొణతాల రామకృష్ణ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలకు ఇచ్చిన మాటను పెట్టుకున్న ఎమ్మెల్యే కొడుతాలను ఓటమి నాయకులతోపాటు పలువురు ప్రజలు అభినందిస్తూ అనకాపల్లిలో సంబరాలు చేసుకున్నారు. భవిష్యత్తులో మాజీ మంత్రి కొణతాల మరింత ఉన్నత స్థాయికి నూకాలమ్మ దయవల్ల చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.

### పార్వతీపురం మన్యం జిల్లాలో టి.బి. రోగులకు

# నిక్షయ్ మిత్రలుగా నమోదు చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

అవకాశం ఉంటుంది" అని తెలిపారు.నిక్షయ్ మిత్రలుగా నమోదు చేసుకోవడానికి ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది బ్యాంకు ఖాతా వివరాలను ఉపయోగించి విరాళాలు అందించవచ్చు:ఖాతా పేరు: జిల్లా లెప్రసీ ఎయిడ్స్ మరియు టి.బి. అధికారి, పార్వతీపురం మన్యం ఖాతా సంఖ్య: 004012010003135 %×ఖీూజ% కోడ్: %ఖదీ×చీ%0800406 బ్రాంచ్, చిరునామా: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బెలగాం, మెయిన్ రోడ్, పార్వతీపురం మన్యం ఫోన్ నంబర్: 9440365134టి.బి. రహిత పార్వతీపురం మన్యం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఏఎస్ఐ సన్యాసిరావుని సన్మానించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



అనకాపల్లి, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్:

అనకాపల్లి జిల్లా పోలీసు విభాగంలో నిరంతరం విధులు నిర్వర్తించి, పదవీ విరమణ పొందిన ఎస్.బి ఏ.ఎస్.ఐ ఆడారి వెంకట సన్యాసిరావుని జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ ఆడారి వెంకట సన్యాసిరావుని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడారి వెంకట సన్యాసిరావు సుదీర్ఘకాలంగా పోలీసు శాఖలో అంకితభావంతో విశేష సేవలు అందించారని, క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వహించడంతో పాటు, ప్రజలకు అహర్నిశలు సేవలు అందించారని ప్రశంసించారు. పోలీసు ఉద్యోగం ఒత్తిడితో కూడుకున్నదైనా, సమాజ రక్షణ కోసం సేవ చేయడం గొప్ప గౌరవంగా అభివర్ణించారు. పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ సుమారు 35 సంవత్సరాలు వివిధ హోదాల్లో విధులు నిర్వహించి, పోలీసు శాఖకు విశేష సేవలు అందించారని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యంగా, ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. అలాగే అవసరమైనప్పుడు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన రావు, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, ఏ.ఓ ఎ.రామ కుమార్, ఇన్స్పెక్టర్లు లక్ష్మణ మూర్తి, బాల సూర్యరావు, రమేష్, రామకృష్ణరావు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

### పరీక్ష కేంద్రాలు వద్ద 144 సెక్షన్ -ఎ హాజరుకానున్న 82,899 మంది విద్యార్థులు

విశాఖపట్నం, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్

ఇంటర్మీడియట్ పరీక్షలు శనివారం నుంచి ప్రారంభకానున్నాయి. శనివారం మొదటి సంవత్సరం ఇంటర్ పరీక్ష జరగనుంది. మూడవ తేదీన ద్వితీయ ఇంటర్ పరీక్ష జరుగుతుందని ఇంటర్మీడియట్ బోర్డు జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి పి.మురళీధర్ వెల్లడించారు. మొదటి సంవత్సరం పరీక్షలు 19వ తేదీవరకు, రెండవ సంవత్సరం పరీక్షలు 20వ తేదీతో ముగియనున్నాయి. దీంతో పాటు మార్చి 3వ తేదీ నుంచి 15వ తేదీ వరకూ ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ ఇంటర్మీడియెట్ పరీక్షలు కూడా జరగనున్నాయి. ఇదిలా ఉండగా ఈ ఏడాది జిల్లాలో 188 కళాశాలల నుంచి 82,899 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో ప్రథమ సంవత్సరం నుంచి 42,228 మంది, ద్వితీయ సంవత్సరం నుంచి 40,671 మంది హాజరవుతున్నారు. మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం వొకేషనల్ విద్యార్థులు 3,111 మంది హాజరవుతున్నారు. రవాణా సౌకర్యం లేని గాజువాకలోని విశాఖ డిఫెన్స్ అకాడమీ, మౌలిక సదుపాయాలు లేనందువలన అగనంపూడి, మధురవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు పరీక్షల కేంద్రాలను కేటాయించలేదు. విద్యార్థులకు పరీక్ష కేంద్రాలు దూరాభారం కాకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. నాలుగైదు కిలోమీటర్ల పరిధి లోనే పరీక్షల కేంద్రాలు ఉండేలా చర్యలు చేపట్టారు. దీనికి సంబంధించి జోన్లను ఏర్పాటు చేశారు. ఏ జోన్ పరిధిలోని విద్యార్థులు ఆ జోన్లోనే పరీక్షలు రాసేవిధంగా ఏర్పాట్లు చేశారు. విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా అధికారులు ఏర్పాట్లు చేశారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పరీక్షల నిర్వహణకు అధికారులు సన్నాహాలు ప్రారంభించారు. ఫర్నిచర్, విద్యుత్, పరిశుభ్రమైన గదులు, త్రాగునీరు, మరుగుదొడ్లు వంటి పూర్తిస్థాయి మౌలిక వసతులు కలిగిన జూనియర్ కళాశా లలను గుర్తించారు. 2023-24 ఏడాదిలో 93 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. ఈసారి ఒకటి, రెండు కేంద్రాలు పెరిగే అవకాశాలు ఉన్నాయి. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆయా పరీక్ష కేంద్రాల వద్ద అత్యవసర మందులతో పాటు వైద్య సిబ్బంది విధులు నిర్వర్తించాలన్నారు.

# ఎస్సి,ఎస్టి సబ్ ప్లాన్ పక్కాగా అమలు చేయాలి.

### డిహెచ్ పిఎన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు.




పలాస,ఫిబ్రవరి 28,మేజర్ న్యూస్.

ఎస్సి,ఎస్టి సబ్ ప్లాన్ చట్టం పక్కాగా అమలు చేసి సబ్ ప్లాన్ లో భాగంగా ఎస్సి,ఎస్టి నిధులు కేటాయించి వారి అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడాలని దళత హక్కుల పోరాట సమితి (డిహెచ్ పిఎన్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు కోరారు.కాశీబుగ్గలోని దళిత కమ్యూనిటీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు నిండినప్పటికీ నేటికి కులవివక్షత,దాడులు, సరైన విద్యా,వైద్యం అందక దళితులు నేటికి వెనుకబడి ఉండే పరిస్థితి ఏర్పడిందన్నారు. కులనిర్మూలన జరగడానికి పాలకులు ప్రయత్నం చేయాలన్నారు.ప్రతీ ఒక్కరికీ విద్యా,వైద్యం అందాలని,సరైన వైద్యం అందించేందుకు ఆసుపత్రులలో వైద్యులు, మందులు లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎస్సి, ఎస్టి చట్టం వచ్చి ఏళ్లు గడుస్తున్నా నేటికి పూర్తి స్థాయిలో ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు.పోరాటాలు,ఆందోళనలు చేసినా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు.బడ్జెట్లో సబ్ ప్లాన్ నిధులు ఎస్సి,ఎస్టీ లకు పూర్తి స్థాయిలో కేటాయించి విద్య,వైద్యం,మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేయాలని, పాలకులు నిర్లక్ష్యం వల్ల వీటి అమలుకు నోచుకోక దళితవాడలు వెనకబడి ఉన్నారని అన్నారు.ఎన్నో పోరాటాలు చేసి సుప్రీమ్ కోర్టు నుంచి తెచ్చుకొన్న అట్రాసిటీ యాక్ట్ ఎస్సీ ఎస్టీ లకు రక్షణగా ఉండేదని దీనిని కూడా నిర్లక్ష్యం చేసి,దీనిపై పోరాటాలు చేసిన వారికి,కుల వివక్షత పై ప్రశ్నించిన వారిపై కౌంటర్ కేసులు పెట్టి, అట్రాసిటీ కేసులపై స్టేషన్ బెయిల్ ఇవ్వడం సరైన పద్ధతి కాదన్నారు. దళితవాడలకు శ్మశానాలు,రహదార్లు ఏర్పాటు చేయాలన్నారు.ప్రతీ కుటుంబానికి రెండు ఎకరాల భూమి అందించి,ఇంటి నిర్మాణం చేసి అందించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు కోళ్ల చిన్నారావు,ప్రధాన కార్యదర్శి యడ్ల.గోపి,ఉపాధ్యక్షుడు బాదాపు వాణి,డివిజన్ అధ్యక్షులు ఎన్.కైలాస్,టెక్కలి డివిజన్ అధ్యక్షులు పి.భాస్కరరావు, నియోజకవర్గ అధ్యక్షులు విజయ్ నాయక్, పలాస అధ్యక్షులు బోనెల గోపి తదితరులు పాల్గొన్నారు.

# పప్పుశట్టిపాలెం రంగురాళ్ల క్వారీని సందర్శించిన నర్సీపట్నం డిఎస్పీ



గొలుగొండ, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్

గొలుగొండ మండలంలో పప్పు శెట్టిపాలెం పంచాయతీలో శివార్లో గల రంగురాళ్ల క్వారీని నర్సీపట్నం డి.ఎస్.పి పి శ్రీనివాసరావు సందర్శించి క్వారీని ఎవరైనా తవ్వినట్లయితే వారిపై కేసులు నమోదు చేయాలని గులుగొండ ఎస్సై పి రామారావు కు తెలిపారు డి.ఎస్.పి . పి శ్రీనివాసరావు వారితో పాటు నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీమతి రేవతమ్మ, గొలుగొండ సబ్ ఇన్స్పెక్టర్ పోలీస్ పి రామారావు గొలుగొండ రెవెన్యూ అధికారులు మరియు మైనింగ్ డిపార్ట్మెంటు అందరూ కలిసి శుక్రవారం నాడు రంగురాళ్లు క్వారీ ను విజిట్ చేయడం జరిగింది.

# కాండ్రేగుల శ్రీరామ్ ఆర్థిక సహకారంతో భారీ సెట్టింగు.

### నాగలోకములో ఆరుగురు అక్కచెల్లెళ్ళుతో శ్రీ నూకంబిక.



అనకాపల్లి, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్:

పట్టణంలోని శ్రీ నూకంబిక అమ్మవారి మాల ధారాల సంఘం వ్యవస్థాపకులు పొలిమేర శ్రీను ఆధ్వర్యంలో శ్రీ నూకాంబిక అమ్మవారి మాలధారణ మహోత్సవంలో భాగంగా శుక్రవారం ఆలయ ప్రాంగణంలో దుర్గమ్మ సేవకుడు, కృష్ణయ్య సాధకుడు, ఎస్ఠి గ్రూప్ అధినేత కాండ్రేగుల శ్రీరామ్ - సంతోష్ కుమారి దంపతులు ఆర్థిక సహకారంతో నాగలోకములో ఆరుగురు అక్కచెల్లెళ్ళుతో శ్రీ నూకంబిక అమ్మవారు సెట్టింగులు రూపొందించారు. అర్ధ మండల దీక్ష 21 రోజు మాల వేసుకునే భక్తులు వచ్చే నెల 9న ఆదివారం మాల వేసుకోవడం జరుగుతుందని, నవరాత్రుల దీక్ష తొమ్మిది రోజులు మాల వేసుకునే భక్తులు వచ్చిన 21 శుక్రవారం మాల వేసుకోవడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. వచ్చేనెల 25వ తారీఖున మంగళవారం ఆలయం వద్ద భారీ అన్న సమారాధన, అంగరంగ వైభవంగా అమ్మవారి ఉత్సవమూర్తితో పలు సంస్కృతి కార్యక్రమాలతో ఊరేగింపు నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూరిశెట్టి శ్రీను, బుద్ధరాజు, మల్ల గణేష్, కొలపర్తి శ్రీను, బుద్ధ చిన్ని, సూరిశెట్టి హృదయ్, అక్షయ్ పవన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పలాస రైల్వే ప్లై ఓవర్ వంతెన నిర్మాణానికి నిధులు కేటాయింపు

### కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు,పలాస ఎమ్మెల్యే శిరీష కల సఫలీకృతం.

పలాస,ఫిబ్రవరి 28,మేజర్ న్యూస్.

పలాస ప్లై ఓవర్ వంతెన నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించింది.నిధులు కేటాయింపు పై పలుమార్లు కేంద్ర ప్రభుత్వానికి ఈ ప్రాంత ప్రజలు కు కలుగుతున్న అసౌకర్యాలను కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష విన్నవించారు.పలాస వాసులకు కీలకంగా మారిన ప్లై ఓవర్ వంతెన నిర్మాణ పనులు పెండింగ్ లో పడిపోవడంతో రైల్వే గేటు దాటడానికి ప్రజలు గంటల సమయం నిరీక్షించాల్సి వస్తుంది.దీంతో పలాస నగరానికి ఎంతో అవసరమైన రైల్వే ప్లై ఓవర్ వంతెన పనులకు సంబంధించి రూ.46.64 కోట్ల సవరించిన అంచనాలను కేంద్ర ప్రభుత్వం ఆమోదించిందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడును తెలిపారు.ఆర్వోబీ పనులను పూర్తిగా రైల్వే శాఖ చేపట్టేలా పనులు పునః ప్రారంభం కాబోతున్నాయని తెలిపారు.పలాసఎమ్మెల్యే గౌతు శిరీష శిరీషా తోపాటు తాను పలుమార్లు ఢిల్లీలో రైల్వే మంత్రిని కలిసి చేసిన అభ్యర్థన మేరకు నిధులు మంజూరుకు కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు.ఆర్వోబీ నిర్మాణాన్ని నాణ్యతతో త్వరగా పూర్తి చేస్తామని..ఈపెండింగ్ నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేసిన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కు,రైల్వే శాఖకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,సీఎం చంద్రబాబునాయుడు మార్గదర్శకత్వంతో శ్రీకాకుళం జిల్లా అభివృద్ధికి మరిన్ని ప్రాజెక్టులు తీసుకువచ్చి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు.కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు,పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష తీసుకున్న ప్రత్యేక చొరవ వల్ల పలాస రైల్వే ప్లైఓవర్ వంతెన నిర్మాణం పూర్తి కావస్తున్న సందర్భంగా పలాస వాసులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్లైఓవర్ బ్రిడ్జ్ పనులకు కూటమి ప్రభుత్వం ఆవిర్భవించాక ఈ ప్రాంతం అభివృద్ధికి అహర్నిశలు శ్రమించే ఎమ్మెల్యే గౌతు శిరీష ఆ బ్రిడ్జిని పూర్తి చేయాలనే దీక్ష...ఆమె పట్టుదల...కృషి సత్ఫలితాన్నిచ్చింది.ఇందుకు కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సహకారం ఎనలేనిది.ఇదిలాఉండగా గత వైసీపీ పాలకుని అసమర్థత కారణంగా పలాస ప్రాంత ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురయ్యారు.ఒక పనిని పూర్తి చేయడానికి రెండు సార్లు శంకుస్థాపనలు చేసి కూడా చతికిలపడిపోయిన వైనం ఈ ప్రాంతప్రజలకు బాగా తెలుసు.అయితే ప్రస్తుత ఎమ్మెల్యే హస్తిన పర్యటన ఫలితాన్నిచ్చింది.ఇందులో భాగంగా రూ. 46.64 కోట్ల సవరించిన అంచనాలతో పూర్తిగా రైల్వే శాఖ చేపట్టేలా జీఓ విడుదలవ్వడం పట్ల కూటమి నాయకులు,ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# టైలర్ల సంక్షేమానికి ప్రభుత్వాలు కృషి చేయాలి

## -నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



విశాఖపట్నం ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్

టైలర్ల సంక్షేమానికి ప్రభుత్వాలు కృషి చేయాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె శంకరమఠం ఎదురుగా పద్మశాలి కళ్యాణ మండపంలో గ్రేటర్ విశాఖ టైలర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ టైలర్ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ టైలర్ల సంక్షేమానికి వారి అభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలని, నేడు ప్రపంచవ్యాప్తంగా రెడీమేడ్ వస్త్రాలు వస్తున్నందున దర్జీల జీవనం చిన్నాభిన్నం అవుతున్నాయని, వస్త్రానికి ఆకృతిని ఇచ్చి కళాత్మకంగా తీర్చి దిద్దే నైపుణ్యం దర్జీల సొంతమని పేర్కొన్నారు. వృత్తిని వీడలేక మరో రంగంలోకి పోలేక సంక్షోభంలో కూరుకుపోతున్న దర్జీల జీవితాలను ప్రభుత్వాలు ఆదుకోవాలని అన్నారు. అనంతరం టైలరింగ్ నేర్పిన గురువులను మేయర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ విశాఖ టైలర్స్ వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ సిహెచ్. యాదగిరి రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కే. సత్యనారాయణ, సెక్రెటరీ సిహెచ్. వేణు, జాయింట్ సెక్రెటరీ ఎస్.కె ఇశాక్, క్యాషియర్ సిహెచ్. తిరుమలరావు, జాయింట్ క్యాషియర్ ఆర్కే రాజు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ సభ్యత్వ కార్డులు పంపిణీ.

## - కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది: బగ్గు అర్చన



నరసన్నపేట ఫిబ్రవరి 28 న్యూస్ :

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు కార్యకర్తల సంక్షేమం కొరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పార్టీ సభ్యత్వ నమోదు చేపట్టిన కార్యకర్తలకు నియోజకవర్గ సమన్వయ కర్త బగ్గు అర్చన సభ్యత్వ నమోదు కార్డులను పంపిణీ చేశారు. నరసన్నపేట పట్టణంలో 13వ వార్డ్ పరిధిలో పంపిణీ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలోనే కోటి మంది సభ్యత్వం కలిగిన ఏకైక ప్రాంతీయ పార్టీ తెలుగుదేశమని, నియోజకవర్గంలో శాసన సభ్యులు పిలుపు మేరకు 52000లకు పైగా సభ్యత్వం నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవడం చరిత్ర అని సభ్యత్వం నమోదు పొందిన తెలుగుదేశం పార్టీ ప్రతి కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుంది అని అన్నారు.ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శిమ్మ చంద్రశేఖర్ ,ప్రధాన కార్యదర్శి అదపా చంద్రశేఖర్ , క్లస్టర్ ఇంచార్జ్ గొద్దు చిట్టిబాబు ,పట్టణ పార్టీ అధ్యక్షులు కెంజరపు రామారావు , వార్డ్ సభ్యులు, గుసుపురం రామలక్ష్మి , గోలివి రామారావు, ముఖ్య నాయకులు కార్యకర్తలు,తెలుగు యువత సభ్యులు పాల్గొన్నారు...

# ప్రజలను మరో సారి దగా చేసిన చంద్రబాబు

## -రాష్ట్ర బడ్జెట్ పై ధర్మాన కృష్ణదాస్



నరసన్నపేట ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ :

భారీగా అప్పుల అంచనాతో బడ్జెట్ ప్రవేశపెట్టిన చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం.. మళ్లీ అన్ని వర్గాలను దగా చేసిందని వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణందాస్ తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.. అందులో ఏముందంటే" సూపర్ సిక్స్ హామీలకు మంగళం పాడే విధంగానే ఈసారి బడ్జెట్ను రూపొందించింది. పైగా కిందటిసారి లాగే సంక్షేమం పేరుతో కోతల నాటకానికి తెర తీసింది. ఎన్నికల హామీలను గాలికి వదిలేసి చంద్రబాబు బడ్జెట్.. కీలక హామీలకు కూడా ప్రభుత్వం ఎగనామం పెట్టింది. మహిళల మహాశక్తి, నిరుద్యోగ భృతి, ఉచిత బస్సు ప్రయాణంకి పైసా ఇవ్వని ప్రభుత్వం.. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, దీపం పథకాలకు భారీగా కోత విధించింది. అప్పులతోనే అమరావతి కడతామని కూటమి ప్రభుత్వం ప్రకటించింది. మహిళలకు నెలకు 1500 ఇస్తామని దగా చేసిన చంద్రబాబు ప్రభుత్వం.. మహిళలకు ఏడాదికి 32 వేల కోట్లు ఎగనామం పెట్టింది. దీపం పథకానికి భారీగా కోత పెట్టింది. కోటి 55 లక్షల మంది లబ్దిదారులను 90 లక్షలకు కుదించింది. బడ్జెట్లో 4 వేల కోట్లకు గాను రూ. 2601 కోట్లు మాత్రమే కేటాయించింది. డ్వాక్రా మహిళలకు బడ్జెట్లో కూటమి ప్రభుత్వం టోకరా వేసింది. 10 లక్షల వరకు సున్నా వడ్డీ రుణాలు పథకం ప్రభుత్వం ప్రకటించలేదు. ఎన్నికల్లో డ్వాక్రా మహిళలకు 10 లక్షల వరకు సున్నా వడ్డీ రుణాలు ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం.. ఇప్పుడా హామీని బడ్జెట్లో చూపించలేకపోయింది. అన్నదాత సుఖీభవకు కూడా కూటమి సర్కార్.. భారీగా కోత పెట్టింది. అన్నదాత సుఖీభవకు కేవలం రూ.6300 కోట్లు మాత్రమే కేటాయించింది. ఉచిత బస్సు పథకాన్ని గాలికి వదిలేసింది" అని ఆయన ఆ ప్రకటనలో విమర్శించారు.

# విద్యార్థులు ప్రపంచ శాస్త్రవేత్తలుగా ఎదగాలి.

## -పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ వి రమణ రావు.



పలాస,ఫిబ్రవరి 28,మేజర్ న్యూస్.

విద్యార్థులు ప్రపంచ శాస్త్రవేత్తలుగా ఎదగాలని పలాస మండలం బ్రాహ్మణ తర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ వి రమణ రావు కోరారు.జాతీయ విజ్ఞానశాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని బ్రాహ్మణ తర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సైన్స్ ఎక్సిబిషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ముందుగా సీ.వి.రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఎక్సహిబిషన్ లో విద్యార్థులు సైన్స్ నమూనాలను ప్రదర్శించి వివరించారు.అనంతరం ఉత్తమ ప్రాజెక్టులకు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులు రమేష్,శ్రీనివాసరావు, సుధాకుమారి,పద్మ,చంద్రశేఖర్,శివప్రసాద్,మెహర్ సుధ,కృష్ణవేణిలను ఘనంగా సన్మానించారు.వక్తలు ప్రసంగిస్తూ..మన ప్రాచీన విజ్ఞానశాస్త్ర గొప్పతనాన్ని గుర్తిస్తూ మనకు మనమే గ్లోబల్ గా ఎదిగే దిశగా విద్యార్థులు ప్రపంచ శాస్త్రవేత్తులుగా తయారవడానికి కృషి చేయాలని,అవసరాలకు మాత్రమే కాకుండా నిరంతరం పరిశోధన చేసేవారు తన నిజమైన వారసులు అన్న రామన్ మాటలు గుర్తుచేసి ఆ దిశగా ఆలోచన చేయాలని కోరారు.ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు ఎస్వీ.రమణా రావు ఆధ్వర్యంలో జరగగా ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# రవీంద్ర భారతిలో ఘనంగా సైన్స్ ఎక్స్పో

## - విద్యార్థుల్లో సృజనాత్మక శక్తి పెంపొందుతుంది : డాక్టర్ చల్లా కృషి. - విజ్ఞానంతో పాటు, సహకార భావన పెరుగుతుంది: డాక్టర్ చల్లా అనిల్ కుమార్. దిలీప్ రెడ్డి (సాఫ్ట్వేర్ ఇంజనీర్).



నరసన్నపేట ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ :

నరసన్నపేట పట్టణం పెద్దపేటవీధి లో ఉన్న రవీంద్రభారతి పాఠశాలలో సైన్స్ ఎక్స్పో సంబరాలు అంబరాన్ని తాకిన రీతిలో యాజమాన్యం నిర్వహించింది.విజ్ఞాన శాస్త్రంలోని వివిధ అంశాలను నమూనాల, నివేదికల రూపంలో ప్రదర్శించడానికి ఒక వేదికను రవీంద్ర భారతి విద్యాసంస్థలు ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులలోని సృజనాత్మక శక్తిని,వాక్పటిమను పరిశోధనలోని పదార్థాలు,సాధనాలు నమూనాల నేపథ్యంలో ద్వారా విజ్ఞాన శాస్త్ర పరిధిని అధ్యయనం చేయడానికి అవకాశం ఉంటుందని ముఖ్య అతిథిగా విచ్చేసిన చల్లా అనిల్ కుమార్ ఎం.డి (రేడియాలజిస్ట్), చల్లా కృషి (గైనకాలజిస్ట్) అన్నారు. ప్రాజెక్టుల పనిని ఇతరులతో పంచుకోవడం వల్ల ఆ భావనలపై అవగాహన పెరిగి తద్వారా మిగిలిన విద్యార్థులకు కూడా భాగస్వాములు కావాలన్న భావన కలుగుతుందని గౌరవ అతిథిగా విచ్చేసిన దిలీప్ రెడ్డి సాఫ్ట్వేర్ ఇంజనీర్ అన్నారు. శోధన,ప్రయోగాలు, ప్రతి ఆకృతీకరణ విశ్లేషణ ద్వారా మరింతగా విజ్ఞాన శాస్త్రములోని మెళకువలను తెలుసుకోవడం ద్వారా విద్యార్థుల అభివృద్ధి జరుగుతుందని, భవిషత్ కాలములో విజ్ఞానశాస్రముదే అంతిమవిజయ ముగా ఉండే తరుణములో విద్యార్థులు మరింతగా రాణించి దేశ ప్రఖ్యాతిని ఇనుమ డింపజేయాలనీ, విద్యార్థులను అభినందిస్తూ ఆశీర్వదిస్తున్నానని పాఠశాలల చైర్మన్ ఎంఎస్ మణి అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థి దశ నుండే విజ్ఞాన శాస్త్రంలోని మెలకువలను తెలుసుకుని రాణించడం ద్వారా భవిష్యత్తు అద్భుతంగా, అమోఘముగా ఉంటుందని తద్వారా దేశానికి కీర్తి ప్రతిష్టలు లభిస్తాయని నార్తాంధ్ర జోనల్ ఇంచార్జ్ ఎన్ వెంకటేష్ అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ధర్మాన వాసుదేవరావు ఉపాధ్యాయులు, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు, నమూనాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి.

# మానాపురం ఆర్.ఓ.బి పనులు వేగవంతం కావాలి

## -:జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్



విజయనగరం, ఫిబ్రవరి 28 :

మానాపురం రైల్ ఓవర్ బ్రిడ్జి ను ఏప్రిల్ నెల నాటికి ప్రారంభం అయ్యేలా పనులు వేగవంతం కావాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. శుక్రవారం అయన ఛాంబర్ లో నేషనల్ హై వే, ఆర్ అండ్ బి అధికారులు, కాంట్రాక్టర్లతో ఆర్.ఓ.బి పనులపై కలెక్టర్ సమీక్షించారు. గత శుక్రవారం వరకు 81 శాతం పనులు పూర్తయ్యాయని, ఈ శుక్రవారం కు 82.06 శాతం పూర్తయ్యాయని , నెమ్మదిగా జరుగుతున్నాయని అసహనం వ్యక్తం చేశారు. మార్చి లోపల మిగిలిన 18 శాతం పూర్తి చేసి ఏప్రిల్ 1 నాటికి ప్రారంభించడానికి సిద్ధం చేయాలనీ ఆదేశించారు. 2021 లో పనులు ప్రారంభం అయ్యాయని, 2023 జనవరి నాటికీ పూర్తి చెయ్యవలసి ఉందని, ఇప్పటికే ఆలస్యం అయ్యిందని, ఇక పై వారం వారం సమీక్ష చేస్తానని, పనుల్లో పురోగతి కనపడాలని ఆదేశించారు. మార్చి 1 నుండి 31 వరకు వారం వారం లక్ష్యాలను నిర్దేశించాలని, ప్రాధాన్యత వారీగా పనులు చేయడానికి కార్యాచరణ ప్రణాళికను తయారు చెయ్యాలని ఆర్ అండ్ బి ఎస్.ఈ కు ఆదేశించారు. మార్చి 31 నాటికి పనులన్నీ పూర్తి కావాలని, ఏప్రిల్ నుండి ఎట్టి పరిస్థితుల్లో ప్రారంభం కావాలని తెలిపారు.గుంతలు లేని రహదారుల నిర్మాణం లో భాగంగా మొదటి దశ క్రింద రెండవ, మూడవ దశలలో మంజురైన 100 పనులకు గానూ 15 పనులు పెండింగ్ ఉన్నాయని, వాటిని కూడా వేగంగా పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. పూర్తి చేసిన పనులకు సంబంధించిన బిల్లులను అప్లోడ్ చేయాలనీ అన్నారు. ఈ సమావేశంలో , ఆర్. అండ్ బి ఏస్.ఈ కాంతిమతి, డి.ఈ. లు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# డిటిఎఫ్ టీం పోలాకి సందర్శన



పోలాకి ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ :

డిస్టిక్ టాస్క్ ఫోర్స్ కమిటీ ఈరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పోలాకి ను సందర్శించింది. జిల్లా గణాంక అధికారి, శ్రీకాకుళం, శ్రీ వి రామనాగేశ్వరరావు మరియు పి మురళి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్ఆర్హెచ్ఎం వారు ఈరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వివిధ రికార్డులను తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. బడి పిల్లలు మరియు బడి చదవని బడి ఈడు పిల్లల హిమోగ్లోబిన్ స్థాయిని మదింపు చేస్తూ వారికి తగిన ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు మరియు ఇతర ఆహారం గురించి అవగాహన వారిని ఆరోగ్య వంతులుగా తీర్చిదిద్దడంలో క్షేత్రస్థాయి పారామెడికల్ ఉద్యోగుల పనితీరును సమీక్ష చేస్తూ అదే విధంగా ఆర్ సి హెచ్ పోర్టల్ లో గర్భిణీ నమోదు, శిశు నమోదు మరియు సేవల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ మరియు ఆఫ్ లైన్ మదింపు చేస్తూ మాతా శిశు మరణాల నివారణ లక్ష్యంగా ఈ సందర్శన జరిగింది. ఈ సందర్భంగా క్షేత్రస్థాయి ఉద్యోగుల ఏఎన్ఎం, ఆశ రికార్డులను తనిఖీ చేసి ఎప్పటికప్పుడు సేవల అప్డేషన్ వివరాలను గమనించి కొన్ని సూచనలు ఇచ్చారు. వైద్యాధికారి డాక్టర్ శ్రీనాథ్ మరియు విస్తరణాధికారి డాక్టర్ నల్లి రవికుమార్ సమక్షంలో ఈ కార్యక్రమం చేపట్టబడింది. జిల్లా గణాంక అధికారి శ్రీ రామనాగేశ్వరరావు గారు మాట్లాడుతూ శాస్త్ర స్థాయి ఉద్యోగుల రికార్డులను తనిఖీ చేయడం జరిగిందని వివిధ సేవల మదింపులు పోలాకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనితీరు సంతృప్తికరంగా ఉందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఆరోగ్య విస్తరణ అధికారి డా. నల్లి రవికుమార్ మాట్లాడుతూ జిల్లా గణాంక అధికారి మరియు ఎన్హెచ్ఎం అధికారి మురళి గారు ఇచ్చిన సూచనలు పాటిస్తామని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మరింత ముందు స్థాయిలో నడిపిస్తామని ఇందుమూలంగా తెలిపారు. కార్యక్రమంలో శేఖర్ బాబు, బరాటం లక్ష్మి, కృష్ణవేణి సోమేశ్వరి, సిహెచ్ వోలు, రమణమ్మ, కుమారి, నాగమణి సుజాత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# ముగిసిన పోతురాజు బాబు ఆలయ ఉత్సవాలు



రావికమతం ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ :

మండలంలో చీమలపాడు పంచాయతీ కల్యాణపు లోవలో పోతురాజు బాబు పెద్దింటి అమ్మవార్ల ఆలయ శివరాత్రి ఉత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. మూడు రోజులపాటు కొనసాగిన ఈ ఉత్సవాలకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివచ్చారు. ఎండోమెంట్ శాఖ ఆధ్వర్యంలోఅన్నీ ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఈ ఉత్సవాలను ఎటువంటి అపశృతి లేకుండా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు వివిధ రూపాల్లో 16 లక్షల 3వేల 171 రూపాయలు ఆదాయం సమకూరింది. దీనిలో అగ్ర భాగం భక్తులు హుండీలో వేసిన నగదు ఎనిమిది లక్షల 4 వేల 521 రూపాయలు కాగా దర్శనము ప్రత్యేక దర్శనము, కేశఖండన టికెట్టు, పులిహోర లడ్డు అమ్మకాలు కొబ్బరి చిప్పలు, తలనీలాలు సహకరించుటకు వేలం ద్వారా సమకూర్న ఆదాయం మొత్తం 16 లక్షల 3వేల 171 రూపాయిలు. గత ఏడాది కంటేఇ ఏడాది 65 వేల 246 రూపాయలు ఆదాయం తక్కువ వచ్చిందని ఈవో ఆశ కిరణ్మయి తెలిపారు.

# నేటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు





భీమునిపట్నం, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :

భీమిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 01.03.2025 నుండి 18.03.2025 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్నట్లు చీఫ్ సూపరింటెండెంట్ ఎస్. రామూర్తి, డిపార్ట్మెంట్ ఆఫీసర్ వై. వి. అప్పారావు శుక్రవారం స్థానిక పత్రికా విలేకరులకు తెలిపారు. 566 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు చెప్పారు. ప్రతిరోజు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని, శ్రీ భవిష్య, సదార్, నవజీవన, నారాయణ, తిరుమల, శశి, బాసర తదితర 11 కళాశాల నుండి విద్యార్థులు హాజరవుతారని చెప్పారు. ఈ సందర్భంగా చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటు ఆఫీసర్ ఎగ్జామ్స్ హాల్ ను పరిశీలించారు. విద్యార్థులకి మంచినీటి సదుపాయం, విద్యుత్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

# క్విజ్ పోటీలలో ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభ.!

## -జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధన.!



మెరకముడిదాం ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్.

సైన్స్ దినోత్సవం సందర్భంగా మండల స్థాయిలో జరిగే క్విజ్ పోటీలలో గర్భాం ఆదర్శ పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభను కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు హర్హతను సాధించారు.శుక్రవారం ఎంఇఓ లు చంద్ర శేఖర్, ధర్మ శ్రీనుల ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలకు మండలం మొత్తం మీద ఆరు పాఠశాల నుండి విద్యార్థులు ఈ పోటీ పరీక్షలకు హాజరు కాగా, ఒక్క గర్భాం ఆదర్శ పాఠశాల విద్యార్థులు డి. వెంకటేష్, కె. వెంకటేష్, కె.జననీ మొదటి స్థానంలో నిలిచారు. దీంతో వీరు జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు. సైన్స్ దినోత్సవం సందర్భంగా అర్హత సాధించిన వారికి ఎంఇఓ లు కె. చంద్ర శేఖర్, ఎం.ధర్మ శ్రీను లు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్లు, సి ఆర్ ఎం టి లు, ఎమ్మార్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జాతీయ విజ్ఞాన దినోత్సవం



తగరపువలస, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :

స్థానిక ఒకటవ వార్డు, జి వి యం సి ప్రాథమిక పాఠశాల బంగ్లామెట్ట నందు ఉపాధ్యాయులు,విద్యార్థుల ఆధ్వర్యంలో జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.1928లో ఫిబ్రవరి 28న సర్ సి.వి. రామన్ రామన్ ఎఫెక్టు ను కనుగొన్న సందర్భాన్ని పురస్కరించుకుని భారతదేశంలో ఫిబ్రవరి 28న జాతీయ విజ్ఞాన దినోత్సవంగా జరుపుకొంటారని తెలియజేశారు.రామన్ ఎఫెక్టు అంటే పారదర్శకంగా ఉన్న ఘన లేదా ద్రవ లేదా వాయు మాధ్యమం గుండా కాంతిని ప్రసరింపచేసినప్పుడు అది తన స్వభావాన్ని మార్చుకుంటుంది. ఈ దృగ్విషయాన్ని బెంగుళూరులో జరిగిన శాస్త్రజ్ఞుల సదస్సులో చూపించారని ఉపాధ్యాయులు తెలిపారు. సర్ సి.వి రామన్ ఒక సందర్భంలో విజ్ఞాన శాస్త్ర సారాంశం, ప్రయోగశాలల పరికరాలతో వికసించదు. నిరంతర పరిశోధన, స్వంతంత్రంగా ఆలోచించే ప్రవృత్తి ఇవే విజ్ఞానశాస్త్ర సాగరాన్ని మథించి వేస్తాయి' అన్న మాటలు నేటికి ఆలోచింపచేసేలాగా ఉన్నాయని తెలిపారు. అతని సేవలు గుర్తించి 1954 లో భారత ప్రభుత్వం అతనిని భారతరత్న పురస్కారంతో సత్కరించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రెడ్డిపల్లి అప్పలరాజు, నరహరిశెట్టి రమేష్, బుగత మల్లిక తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎస్. వి. ఎల్.ఎన్. ఎస్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం జరిగినది




**భీమునిపట్నం, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :**

స్థానిక ఎస్. వి. ఎల్.ఎన్. ఎస్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ కె మనీషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉష్ణోగ్రత మరియు పీడనం వల్ల సముద్ర గర్భంలో కలిగే మార్పులను ఆమె వివరించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ మంజుల అధ్యక్షత వహించి మాట్లాడుతూ 2025 జాతీయ సైన్స్ దినోత్సవ థీమ్ వికసిత్ భారత్ కోసం సైన్స్ మరియు ఇన్నోవేషన్ లో ప్రపంచ నాయకత్వం కోసం భారతీయ యువతకు సాధికారత కల్పించడం అనే అంశంపై ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చీడి విష్ణుమూర్తి గారు హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ఫిజిక్స్ శ్రీ.బి. ప్రసాద్ రావు, అధ్యాపక బృందం,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మాకివలసలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు..
## - సూర్య కదనానికి స్పందన.





**నరసన్నపేట ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్:**

నరసన్నపేట మండలం మాకి వలస గ్రామంలో పారిశుద్ధ్య పనులను శుక్రవారం సర్పంచ్ రావాడ మోహనరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. పారిశుధ్య పనుల నిర్వహణ లోపం అనే శీర్షికతో శుక్రవారం ప్రచురించిన సూర్య కథనానికి స్పందించిన సర్పంచ్ రావాడ మోహనరావు మాట్లాడుతూ మండలంలో పారిశుధ్య నిర్వహణ పనుల్లో మాకివలస పంచాయితీ ముందంజలో ఉంటుందని, ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నామని, ప్రభుత్వం నుండి నిధులు విడుదల కానప్పటికీ కాలువలను శుభ్రపరచడం, రోడ్లను శుభ్రపరచడం, వీధిలైట్ల ఏర్పాటు, త్రాగునీరు అందించడంలో మొదలగు అవసరమైన పనులు గ్రామపంచాయతీ సారధ్యంలో నిర్వహిస్తున్నామని, పంచాయతీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నామని, గ్రామంలో పారిశుధ్యం లోపం ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే చర్యలు చేపడతామని, స్థానిక వీధివాసులు పాలిథిన్ కవర్ లను,వేస్టేజ్ ను మురికి కాలువలలో పడి వేయడం వల్ల సమస్య ఏర్పడుతుందని, ప్రజలు విజ్ఞతతో ఆలోచించి కాలువల పరిశుభ్రతకు సహకరించాలని సర్పంచ్ విజ్ఞప్తి చేశారు.

## అవంతిలో వ్యక్తిత్వం - జీవిత లక్ష్యంపై అవగాహన సదస్సు



**తగరపువలస, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :**

అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో శ్రీ బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో "ప్రస్తుత సమాజములో యోగ, ధ్యానం మరియు అభ్యాసన పై కార్యక్రమమును అనుభవజ్ఞులైన బ్రహ్మ కుమారీలు శ్రీ మంజు సోదరి అవంతి కళాశాల మానేజ్మెంట్ స్టడీస్ సిబ్బందికి అభ్యాసన మరియు జీవిత-లక్ష్యంలో సమతుల్యమైన సానుకూల వ్యక్తిత్వం-సమతుల్యతపై అవగాహన కల్పించారు. ఆమె సిబ్బందికి మరియు విద్యార్థులకు ప్రతికూల పరిస్థితులకు అనుగుణంగా ఆలోచనా విధానాన్ని మార్చుకోవడం మరియు నిరంతర అభ్యాసం ద్వారా మనస్సును ఏకాగ్రతలో ఎలా ఉంచాలో అవగాహన కల్పించారు. ఆమె యోగ ధ్యానం ద్వారా మానసిక ఒత్తిడి తగ్గుతుందని , ప్రశాంతమైన మరియు సమతుల్య మానసిక స్థితి. వ్యక్తిత్వ వికాస కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.బి. మురళీకృష్ణ, డైరెక్టర్ డా. ఎ. చంద్రశేఖర్, మానేజ్మెంట్ విభాగాధిపతి డా. యు. రాము మరియు అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారి శ్రీ మంజు సోదరిని అవంతి కళాశాల యాజమాన్యం మరియు సిబ్బంది సత్కరించారు.

## మేడిచర్ల జిల్లా పరిషత్ హై స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవం.

**కే కోటపాడు ఫిబ్రవరి 28 (మేజర్ న్యూస్)**



అనకాపల్లి జిల్లా, కే కోటపాడు మండలంలో మేడిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు జి. శివానంద ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు ఎం.వెంకటరమణ ఎం. నారాయణమ్మల పర్యవేక్షణలో నిర్వహించిన ఈ జాతీయ సైన్స్ దినోత్సవం కార్యక్రమాన్ని ఎంఈఓ 1 సత్యనారాయణ, ఎంఈఓ 2 డివిడి ప్రసాద్ పాల్గొని విద్యార్థిని విద్యార్థులను ప్రాజెక్టుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు సైన్స్ టి ఎల్ ఎం లు తయారు చేశారు. అదేవిధంగా సైన్స్ ప్రయోగాలను నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారులు విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్ డబ్ల్యు పి సి,షెడ్, సచివాలయాలను కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో.





**కొయ్యూరు ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ :**

మంప రేవళ్లు సచివాలయాలను ఎంపీడీవో ఎస్ కే వి ప్రసాద్ శుక్రవారం సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం (ఎస్డబ్ల్యుపిసి ) ఘన వ్యర్థ పదార్థాల నుంచి సంపద తయారీ కేంద్రాలను పరిశీలించారు. ఈ కేంద్రాలను వారంలోగా పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది
## -వరల్డ్ టైలర్స్ డే సమావేశంలో గంటా

**తగరపువలస , ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :**





టైలర్స్ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. వరల్డ్ టైలర్స్ డే సందర్భంగా చిట్టివలస జూట్ మిల్ కళ్యాణమండపంలో స్థానిక శ్రీ ఎల్లమాంబ టైలర్స్ సంక్షేమ సేవా సంఘం శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికుల మాదిరిగా టైలర్స్ ను కూడా కళాకారులుగా అభివర్ణించారు. రెడీమేడ్ ప్రభంజనంలో టైలరింగ్ కు ఆదరణ తగ్గుతోందని, మారుతున్న ట్రెండ్ కు తగ్గట్టు వ్యాపార సరళిని మార్చుకోవాలని సూచించారు. టైలర్స్ సంఘం కోరినట్టు సామాజిక భవన నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వరల్డ్ టైలర్స్ డే సందర్భంగా గంటా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గాడు అప్పలనాయుడు, కొప్పల రమేష్, తమ్మిన సూరిబాబు, కొప్పల కృష్ణారావు, టైలర్స్ సంఘం అధ్యక్షులు చోడిపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి సురేష్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సైన్స్ డే ఆకృతితో అలరించిన విద్యార్థులు..

**నరసన్నపేట ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్:**





శ్రీ జ్ఞాన జ్యోతి పాఠశాలలో నిర్వహిస్తున్న సైన్స్ డే వారోత్సవాలలో భాగంగా శుక్రవారం సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు సైన్స్ డే ఆకృతితో తమ ప్రతిభ ప్రదర్శిస్తూ పలువురిని ఆకర్షించారు . గత వారం రోజులుగా పాఠశాలలో నిర్వహిస్తున్న సైన్స్ టాలెంట్ టెస్ట్ లో బహుమతులు పొందిన విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ బహుమతులను పాఠశాల యాజమాన్య ప్రతినిధులు అందజేశారు. సైన్స్ మానవ జీవితానికి కల్పిస్తున్న సౌకర్యాలను ఈ సందర్భంగా వివరించారు అనంతరం సైన్స్ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజ్మెంట్ వెలమల భాస్కర రావు బోర రామారావు తర్ర సత్యనారాయణ పాగోటి లక్ష్మీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు..



**కొయ్యూరు ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ :**

మండలం లో డౌనూరు గిరిజన సంక్షేమ ఆశ్రమపాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయులు జె.బెనర్జీ, కె.అప్పారావు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ప్రఖ్యాత భారత శాస్త్రవేత్త శ్రీ సి వి రామన్ కాంతి పై ప్రయోగాలు చేసి రామన్ ఎఫేక్ట్ కనుగొని నోబెల్ బహుమతి పొందారు. రామన్ ఎఫెక్టు కనుగొన్న ఈ రోజు ను జాతీయ సైన్స్ దినోత్సవం గా డౌనూరు విద్యార్థులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రదానోపాధ్యాయులు . ప్రభుదాస్ సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నిత్య జీవితంలో సైన్స్ ఏ విధంగా ఉపయోగ పడుతుంది అనేది వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కే.కోటపాడు గవర వీధిలో వైభవంగా గౌరీ పరమేశ్వర 9వ వార్షికోత్సవం.



**కే కోటపాడు,ఫిబ్రవరి 28 (మేజర్ న్యూస్)**

శ్రీశ్రీశ్రీ గౌరీ పరమేశ్వర 9వ వార్షికోత్సవం సందర్భంగా కే కోటపాడు గవర వీధి లో ఏర్పాటుచేసిన శ్రీ గౌరీ పరమేశ్వర కళ్యాణ మహోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా జరుగుతుంది. అదే విధంగా మధ్యాహ్నం అన్న సంతర్పణ కార్యక్రమం, సాయంత్రం బ్యాండ్ మేళాలతో సారి ఊరేగింపు కార్యక్రమం అమ్మవారికి సారి ఊరేగింపు కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దోకల లక్ష్మీనరసింహమూర్తి, సూరిశెట్టి రామకృష్ణ, సరగడం సన్యాసినాయుడు, సూరిశెట్టి ఎరుకు నాయుడు, వేగి రామారావు, ఆడారి భీమ నాయుడు, రాజగిరి రామకృష్ణ, పెంటకోట సీతారాం, వేగి ప్రకాష్, గిరి, సూరిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. శ్రీ గౌరీ పరమేశ్వరుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిపారు.

## శృంగవరంలో ఘనంగా సీతా రాములు అభయాంజనేయ వారి తీర్థం.
### -ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి.

**కే కోటపాడు ఫిబ్రవరి 28 (మేజర్ న్యూస్)**



అనకాపల్లి జిల్లా కే కోటపాడు మండలంలోని శృంగవరం గ్రామంలో శుక్రవారం శ్రీ సీతా రాములు అభయాంజనేయ తీర్థ మహోత్సవం ఘనంగా జరిగింది. గ్రామస్తులంతా ఉదయం నుండే సీతారాముల వారిని సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా బాలికల కబడ్డీ పోటీలను నిర్వహించారు. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ఆటగాళ్లను పరిచయం చేసుకొని బాలికల కబడ్డీ పోటీలను ప్రారంభించారు. విజేతలకు నగదు బహుమతులను అందజేశారు. తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు రొంగలి మహేష్, మాజీ బీజేపీ అధ్యక్షులు కొట్టాన ఈశ్వరరావు, తెలుగుదేశం నాయకులు కన్నూరు సూర్యనారాయణ, పూడి నారాయణమూర్తి నారెం తాతబాబు కూటమి నాయకులు తదితరులు పాల్గొనగా ఈ వేడుకలు గ్రామ ప్రజలు యూత్ సభ్యులు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో జరిపారు. సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

## అయ్యన్న స్కూల్ లో నేషనల్ సైన్స్ డే.

**కె.కోటపాడు,ఫిబ్రవరి28 (మేజర్ న్యూస్)**




స్థానికఅయ్యన్న ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శుక్రవారం "నేషనల్ సైన్స్ డే"ను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు పాఠశాల ప్రాంగణంలో సైన్స్ సంబంధిత పలు నమూనాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా స్కూల్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ మన భారత శాస్త్రవేత్త సర్ సీవీ రామన్ తన పరిశోధనల్ని 'రామన్ ఎఫెక్ట్' పేరుతో 1928 సంవత్సరం ఫిబ్రవరి 28న ప్రతిపాదించారని చెప్పారు. వికసిత్ భారత్ కోసం శాస్త్రం మరియు ఆవిష్కరణల్లో ప్రపంచ స్థాయి నాయకత్వం కోసం మన దేశ యువత శక్తివంతం కావాల్సిన అవసరం ఉందని ఉపాధ్యాయులు విద్యార్థులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో పలు ఉపాధ్యాయులు, అయ్యన్న విద్యాసంస్థల యాజమాన్యం పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రం వద్ద సిఆర్పిసి 144 సెక్షన్ అమలు తాసిల్దార్ వెంకటరమణ

**రావికమతం ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ :**



మండలంలో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించనున్న కొత్తకోట జూనియర్ కాలేజీ వద్ద సిఆర్పిసి 144 సెక్షన్ అమలకు తాసిల్దార్ వెంకటరమణ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. మార్చి ఒకటి నుంచి 20వ తేదీ వరకు ఈ ఆదేశాలు అమలులో ఉంటాయని సంబంధిత ఉత్తర్వులు పేర్కొన్నారు. యువతరాలలో కొత్తకోట పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ అమలు చేయాలని తెలిపారు.

## గీతాంజలి పాఠశాలలో ఘనంగా సైన్స్ డే ఉత్సవాలు...



నరసన్నపేట ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ :

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సైన్స్ డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు విజ్ఞాన పరమైన ప్రాజెక్టులను ప్రదర్శించారు. సాంకేతికత ఉపయోగాలను వివరిస్తూ అద్భుత నమూనా మోడల్స్ తో అబ్బురపరిచారు. విద్యార్థుల ప్రతిభను పాఠశాల కరస్పాండెంట్ ఆర్.శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు కె.వి శివప్రసాద్, ప్రిన్సిపల్ కె.కోటి బాబు, ఉపాధ్యాయులు సత్యనారాయణ మల్లికార్జున శాస్త్రి అభినందించారు. మీరు మాట్లాడుతూ విధమైన కార్యక్రమాల నిర్వహణ ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తి పరిశోధనా శక్తి బయటపడుతుందని పిల్లల్లో శాస్త్రీయ దృక్పథం అలవడి ఆలోచన శక్తి పెంపొందింప చేస్తుందని అన్నారు. ఈ విజ్ఞాన ప్రదర్శనను విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పరిశీలించి విద్యార్థుల ప్రతిభ పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## కామ్రేడ్ అల్లు బాబురావు మృతి పట్ల పలువురు సంతాపం



భీమునిపట్నం, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :

సిపిఐ , ఏఐటీయూసీ సీనియర్ నాయకుడు కామ్రేడ్ అల్లు బాబురావు (78) శుక్రవారం మధ్యాహ్నం 1 గంటకు తగరపువలస ఎన్ ఆర్ ఐ హాస్పిటల్ లో మరణించినారు. అంత్యక్రియలు నేడు శనివారం ఉదయం 8 గంటలకు చిట్టివలసలో వారి స్వగృహం నుండి ప్రారంభం అవుతుందని బాబురావు కుమారుడు తెలిపారు. కామ్రేడ్ బాబురావు మృతిపట్ల మాజీ మంత్రివర్యులు, మాజీ భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు ,ఏఐటీయూసీ అధ్యక్షులు పడాల రమణ, చిట్టివలస కాంగ్రెస్ కార్మిక సంఘం జె. వి. కైలాష్ రెడ్డి, దల్లి అప్పలరెడ్డి, , టి. ఎన్. టి. యు ట్రేడ్ యూనియన్ సభ్యులు మద్దిల దేవుళ్ళు, చిలక నర్సింగ రావు, నరవ రామారావు , ఇంటాక్ యూనియన్ సభ్యులు జీరు వెంకట రెడ్డి, టి. డి. పి.. రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు ప్రగాఢ సంతాపం ప్రకటించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

## శ్రీశ్రీ ఉమా దారు మల్లేశ్వర స్వామి ఉత్సవాలు ద్వారా దేవాలయమునకు 2 లక్షలు రూపాయలు ఆదాయం

### -దేవా దాయ శాఖ ఇన్స్పెక్టర్ డి ఉమా దేవి కార్య నిర్వహణ అధికారి దివ్య తేజ ఆధ్వర్యంలో లెక్కింపు





గొలుగొండ మండలం ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్

గొలుగొండ మండల లో పాత మల్లంపేట పంచాయతీలో దార మఠం శ్రీశ్రీ ఉమా దార మల్లేశ్వర స్వామి శివరాత్రిమహా పర్వదినం న భక్తులు తేదీ 26 నుండి 28 తేదీ వరకు శివరాత్రి పర్వదినములు ముగిశాయి ఈ మూడు రోజులు భక్తులు స్వామివారికి హుండీని లెక్కింపు దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ డివిజనల్ కార్య నిర్వహణ అధికారి అండ్ కమిటీ వారు ఆధ్వర్యంలో వారి ద్వారా హుండీ లెక్కింపు కార్యక్రమము మొదలుపెట్టగా ఉండి ద్వారాసుమారు 75000భక్తులు దర్శనార్థ నకు టికెట్ ద్వారా సుమారు 1 28000 రూపాయలు భక్తుల ద్వారా స్వామివారికి ఆదాయం వచ్చింది ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ డివిజనల్ కార్య నిర్వహణ అధికారి దివ్య తేజ మరియు దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ డి ఉమాదేవి మరియు ప్రభుత్వశాఖల సమన్వయంతో ఎటువంటి అప శృతి జరగకుండా మరియు కమిటీ వారు పాత మల్లంపేట పంచాయతీ తెలుగు నాయకులు గెద్దం ఆనందు ఈ కార్యక్రమంలో పాల్గొని ఉన్నారు

## యాజ్ఞవల్క్య రాజాశ్రమ వార్షికోత్సవానికి జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ సూర్యచంద్ర కు ఆహ్వానం



నర్సీపట్నం ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ :

ఏప్రిల్ 15, 16, 17 తేదీల్లో ఏలూరు జిల్లా పెదవేగి మండలం ముందూరు గ్రామంలోని ముందూరు క్షేత్రంలో జరిగే శ్రీయాజ్ఞవల్క్య రాజాశ్రమ 67వ వార్షికోత్సవవేదాంత మహాసభలకు హాజరు కావాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్రకు ఆహ్వానం అందింది. ఈ మేరకు నాతవరం మండలం చెర్లోపాలెం గ్రామంలో సూర్యచంద్ర స్వగృహానికి శ్రీ యాజ్ఞవల్క్య రాజా శ్రమ పీఠాధిపతులు, భారతీయ ధర్మపరిషత్, జాతీయ అధ్యక్షులు డాక్టర్ కృష్ణచరణానందభారతీ స్వాములు స్వయంగా వచ్చి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమానికి అనేక మంది హాజరవుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని జనసేన పార్టీ ధర్మాక కార్యకర్తలు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

## నర్సీపట్నం శ్రీ చైతన్య స్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుక

నర్సీపట్నం ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్:,



నర్సీపట్నం శ్రీ చైతన్య ఆంగ్లమాధ్యమ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు . ఘనంగా నిర్వహించారు. సర్ సివి. రామన్, రామన్ ఎఫెక్ట్ కనుగొన్న రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుతారు. పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశాఖపట్నం డిస్ట్రిక్ట్ లైన్స్ క్లబ్ గవర్నర్ డాక్టర్ అధికారి గోపాలరావు %ఖ% జ్యోతి ప్రజ్వలనం చేసి సివి.రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం సభలో మాట్లాడుతూ భారతీయ శాస్త్రజ్ఞుల గొప్పతనాన్ని కొనియాడారు. పాఠశాల ప్రిన్సిపాల్ చిటికెల శ్రీను కాంతి పాఠ్యాంశానికి సంబంధించిన రామన్ ఫలితం గురించి వివరించారు. విద్యార్థులచే ఏర్పరిచిన సైన్స్ ఎక్స్‌పో-2025ను ముఖ్యఅతిథి ప్రారంభించి స్టాల్సు సందర్శించారు. విద్యార్థులు తయారు చేసిన శాస్త్రీయ వ్యవసాయం, పేదవాని ఫ్రిజ్, పర్యావరణ కాలుష్య నిర్మూలన, ఒజోన్ ఫలితం, ముఖ్యంగా సోలార్ సిస్టం మొదలగు ప్రాజెక్టులను ప్రదర్శించారు. ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు సంస్థ ఏజిఎం సురేష్, ప్రాంతీయ సంచాలకులు ఎం.రమణ, మెయిన్ జెడ్.ఎ.సి.ఓ లెంక రాజేష్, కోఆర్డినేటర్ పట్నాయక్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఉత్తమ ప్రతిభ చూపిన ప్రదర్శనలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ వానపల్లి నాగేశ్వరరావు, ఇన్చార్జులు గోవిందరావు, మైథిలి, ప్రమీల, ఏవో పాండురంగ నాయుడు,సైన్సు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పలు ఆఫీసులలో ఫీడింగ్ రూమ్ లను ఏర్పాటు చేసిన సిడిపిఓ విజయ కుమారి.





కొయ్యూరు ఫిబ్రవరి 28మేజర్ న్యూస్ :

శుక్రవారం రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తాసిల్దార్ కార్యాలయం , మండల పరిషత్ కార్యాలయాలలో ( ఫీడింగ్ రూం) తల్లి పాలిచ్చి గది ని ఏర్పాటు చేసామని సిడిపిఓ విజయకుమారి తెలిపారు. ఏదైనా మీటింగ్ లో తల్లులు హాజరు అయిన లేదా కార్యాలయాల్లో పని చూసుకుని వెళ్ళుటకు తల్లులు వచ్చినప్పుడు ఈ గదులను తమ పిల్లల కోసం ఉపయోగించుకొన వచ్చని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమములో ఎమ్మార్వో ఎస్ ఎల్ వి ప్రసాద్, ఎంపిడిఓ ఎస్ కె వి ప్రసాద్, సూపర్వైజర్ బాలామణి, వైద్య సిబ్బంది, మరియు డిప్యూటీ తాసిల్దార్ కుమారస్వామి, ఆర్ ఐ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంతా లెక్కల గారడిలా ఉంది. బిఎస్పీ నాయకుడు బొట్టా నాగరాజు.



నర్సీపట్నం ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్:

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మొదటిసారిగా అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెలు గారడీలా ఉందే తప్ప సామాన్యులకు ఉపయోగకరంగా లేదని నర్సీపట్నం నియోజకవర్గ బిఎస్పీ నాయకుడు బొట్టా నాగరాజు ఆక్షేపించారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ అంటూ బడ్జెట్ లో సూపర్ త్రీ కి పడిపోయిందని, కేవలం సూపర్ సిక్స్ అమలుకు సంబందించిన పథకాల్లో కేవలం మూడింటికి మాత్రమే ప్రాధాన్యత ఇచ్చారని, మిగిలినవి ఎన్నికల ముందు అమలు చేస్తారేమోనని ఆరోపించారు. బడ్జెట్ మొత్తం అంకెల్లో బాగుంది కానీ గత ప్రభుత్వాల మాదిరిగానే అమలులో ఏమీ ఉండదని, బడ్జెట్ మొత్తం అమలు చేసి,ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అన్నీ నెరవేర్చాలని, బడ్జెట్ అమలులో జవాబుదారితనం ఉండాలని అప్పుడే ప్రజలకు బడ్జెట్ వల్ల ప్రయోజనం ఉంటుందని, లేదంటే బడ్జెట్ వలన ప్రజలకు ఒరిగేది ఏమి ఉండదని తెలియజేశారు.

## మండలంలో వివిధ పాఠశాలలో సైన్స్ డే వేడుకలు




రావికమతం ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ :

మండలంలో వివిధ గ్రామాల పాఠశాలలో జాతీయ సైన్స్ డే ఉత్సవాలు శుక్రవారం వేడుకగా నిర్వహించారు. మరి పాక ఏపీ మోడల్ స్కూల్, కొత్తకోట పెంటపాడు సూర్యరావు మెమోరియల్ హై స్కూల్ తదితర పాఠశాలకు చెందిన విద్యార్థులు స్వంతగా తయారుచేసిన కిరణజన్య సంయోగ క్రియా, గుండె పనితీరు, పర్యావరణ పరిరక్షణ, తదితర వైజ్ఞానిక నమూనాలు ను ఆయ పాఠశాలలో ప్రదర్శనగా ఉంచారు. విద్యార్థులు తయారుచేసిన ఈ నమూనాలు సహచర విద్యార్థులను ఆలోచింప చేశాయి. ఈ కార్యక్రమం పురస్కరించుకొని కొత్తకోట పెంటపాటి సూర్యారావు మెమోరియల్ హైస్కూల్లో కు ముఖ్య అతిథిగా హాజరైన జాలిపర్తి నిరంజన్ మాట్లాడుతూ ఈ ఏడాది పదో తరగతిలో ఈ ఈ పాఠశాలకు చెందిన విద్యార్థులులో అత్యధిక మార్కులు సాధించిన వారికి వరుసగా 5వేలు 3వేలు 2వేలు నగదు బహుమతి ఇస్తామని ప్రకటించారు.

## ఘనంగా టైలర్స్ దినోత్సవం ప్రభుత్వం చేయూతఅందించాలి



రామభద్రపురం మేజర్ న్యూస్

టైలర్స్ కు మొత్తం చేయత నంది ఇవ్వాలని టైలర్ సంక్షేమ సంఘం నాయకుడు చింతలపూడి కృష్ణమూర్తి కోరారు మండల పరిధిలోఅరికతోట గ్రామంలో శుక్రవారం ప్రపంచ టైలర్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టైలర్ సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక పథకాలు రూపొందించాలని కోరారు అయితే ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా రెడీమేడ్ దుస్తులు వస్తున్నందున టైలర్ జీవన ప్రమాణాలు దెబ్బతిన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు బట్టలకు ఆకృతి నిచ్చే ఎంతో కళాత్మకంగా తీర్చిదిద్దుతున్న టైలర్ కు ఒకప్పుడు మంచి ఆదరణఉండేదని అన్నారు ప్రస్తుతం ఈ రంగంలో ఉండలేక టైలర్లు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు అనంతరం టైలరింగ్ నేర్పిన గురువు పున్నల వెంకట్రావును ధుస్సాలవుతోసత్కరించారు ఈ కార్యక్రమంలో టైలర్స్ వెల్ఫేర్ సొసైటీ నాయకుడు సిరాపు భాస్కరరావు పెంకి రాము బొజ్జల నారాయణరావు వెంకట్రావు శ్రీనివాసరావు త్రినాధరావు గార నారాయణరావు ఆవా లఅప్పారావు తిప్పాన పంచముఖి తదితరులు పాల్గొన్నారు

## ఆర్గానిక్ వలె పంటలు పండించాలి



మునగపాక ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్

మండల కేంద్రమైన వెలుగు ఆఫీసులో ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్,వెలుగు ఆఫీస్,( ఐకెపి), అగ్రికల్చర్ డిపార్ట్మెంట్లు కలిపి శుక్రవారం సమావేశం నిర్వహించారు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సిహెచ్ లచ్చన్న, జిల్లా వ్యవసాయ అధికారి బి మోహన్ రావు,మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు, మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రసాయనిక ఎరువులు,మందులు వాడకుండా, పంటలు పండించడానికి పైలట్ గ్రామంగా మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి అందులో గల రైతులకు శిక్షణ ఏర్పాటు చేసి ఆర్గానిక్ పంటలు పండించే విధంగా శిక్షణ ఇస్తామన్నారు, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని సిహెచ్ జోష్నా కుమారి, ఏ ఈ ఓ లక్ష్మి, ఏపీఎం బాలరాజు,తదితరులు పాల్గొన్నారు

## ఎల్వీఆర్ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం.

నరసన్నపేట ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ :



నరసన్నపేట పట్టణంలో ఎల్వీఆర్ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులకు పి పి టి ప్రజెంటేషన్, చార్ట్ ప్రజెంటేషన్, వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించి, విద్యార్థులు సైన్స్ దినోత్సవ ఆవశ్యకతను వివరించారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేసిన కళాశాల యాజమాన్యం. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎం ప్రసాద్ మాట్లాడుతూ సైన్స్ లో ప్రపంచానికి భారత ఉనికిని చాటిన ప్రముఖ వ్యక్తి సి.వి.రామన్ గారిని కొనియాడారు, ఆసియాలోని అతి తక్కువ ఖర్చుతో రామన్ ఎఫెక్ట్ శక్తిని కనుక్కొని నోబుల్ బహుమతి పొందిన ప్రథమ భారతీయుడు సి.వి.రామన్ అని అన్నారు కళాశాల ఎకడమిక్ డైరెక్టర్ జి వి జగన్నాథ్ మాట్లాడుతూ విద్యార్థులు సివి రామన్ ను ఆదర్శంగా తీసుకొని శాస్త్ర సాంకేతిక రంగాల్లో దేశాన్ని ఉన్నత దిశగా దేశాన్ని అభివృద్ధి పరచాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఫిజిక్స్ అధ్యాపకులు బి.రవీంద్ర విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ పి . మోహన్ రావు, అధ్యాపకులు విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఫైలేరియా రోగులకు మార్బులిటి మేనేజ్మెంట్ కిట్లు పంపిణి

### -ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలి -జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ టీవీ బాలమురళీకృష్ణ

శ్రీకాకుళం టౌన్, ఫిబ్రవరి 28:



ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ టీవీ బాలమురళీకృష్ణ అన్నారు.తన పర్యటనలో భాగంగా ఆదివారంపేట పట్టణ ఆరోగ్య కేంద్రం పరిదిలో జరిగిన ఎఫ్ ఎం ఎం కిట్లు పంపిణీలో పాల్గొని మాట్లాడారు. శ్రీకాకుళం టౌన్ ఆదివారం పేటలో ఫైలేరియా ( బోదకాలు)రోగులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఫైలేరియా ( బోదకాలు) రోగులకు ఫైలేరియా మార్బులిటి మేనేజ్మెంట్ కిట్లు వలన కలిగే ఉపయోగాలు వివరించారు. కిట్ లోని టబ్, జగ్, సబ్బు, టవల్, అయిట్మెంట్ ఫైలేరియా రోగులకు ఉపయుక్తంగా ఉంటాయన్నారు. రోగులు వీటితో స్వయంగా ఇంటి వద్ద డ్రెస్సింగ్ చేసుకునే వీలు ఉంటుందని వివరించారు. ఈ కిట్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి పీవీ సత్యనారాయణ, వైద్యాధికారి హరినాయుడు, పేరా మెడికల్ ఆఫీసర్ వాన సురేష్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇన్ఫోసిస్ క్యాంపస్ ఇంటర్వ్యూ లలో 12 మంది కాకినాడ శ్రీ ఆదిత్య డిగ్రీ విద్యార్థుల ఎంపిక



**శ్రీకాకుళం టౌన్, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :**

స్థానిక శ్రీకాకుళం ఆర్ట్స్ కాలేజీ రోడ్డు లో గల కాకినాడ శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాల లో బెంగళూరుకు చెందిన ప్రముఖ సాఫ్ట్ వేర్ సంస్థ ఇన్ఫోసిస్ క్యాంపస్ ఇంటర్వ్యూ ల ను నిర్వహించింది. ఇటీవల జరిగిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో తమ కాకినాడ శ్రీ ఆదిత్య డిగ్రీ (కో-ఎడ్) బ్రాంచి విద్యార్థులు 12 మంది ఎంపికయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ యన్ వి వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ యన్.వి. వేణుగోపాల్ మాట్లాడుతూ తమ కళాశాల లో విద్యార్థుల కు డిగ్రీ తో పాటు ఉద్యోగం లక్ష్యం తో శిక్షణ ఇస్తున్నామనీ తెలిపారు. ప్రస్తుతం ఆరవ సెమిస్టరు లో ఉండగానే ఇన్ఫోసిస్ కంపనీ వంటి ప్రముఖ సంస్థ లో ఉద్యోగం సాధించడం అభినందనీయమనీ తెలిపారు. వీరికి సంవత్సరానికి 2.2 లక్షల వార్షిక వేతనం లభిస్తుందనీ తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాల లో విద్యార్థులకు డిగ్రీ తో పాటు ఉద్యోగం సాధించే విధంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. అనంతరం కళాశాల సెక్రెటరీ శ్రీమతి.డా. సుగుణా రెడ్డి మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు డిగ్రీ మొదట సంవత్సరం నుండే క్యాంపస్ ఇంటర్వ్యూ లకు తగిన శిక్షణ అందిస్తూన్నామనీ, తద్వారా వారు వివిధ కంపనీల క్యాంపస్ ఇంటర్వ్యూ లలో ఎంపిక కాగలుగుతున్నారనీ తెలిపారు. అనంతరం అకాడమిక్ డైరెక్టర్ బి.ఈ.వి.ఎల్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులకు డిగ్రీ తో పాటు సాఫ్ట్ స్కిల్స్ కోడింగ్ వంటి సబ్జెక్టు లో శిక్షణ ఇస్తున్నామన్నారు తద్వారా వారు అత్యుత్తమ ఫలితాలను సాధించగలుగుతున్నారని తెలిపారు. ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ ఎన్. శేషారెడ్డి ,కళాశాల డైరెక్టర్ బి యస్ చక్రవర్తి , వైస్ ప్రిన్సిపాల్ జి జి వి సుబ్రహ్మణ్యం, ప్లేస్మెంట్ ఆఫీసర్ ఆర్ రాజు, ఆద్యాపక బృందం ఎంపికయిన విద్యార్థులను అభినందించారు.

## అమ్మానాన్న ఆశ్రమంలో అన్నదానం



**ఆరిలోవ, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్**

ఆరిలోవ లోగల అమ్మానాన్న చారిటబుల్, ట్రస్ట్ నైట్ సెలక్టర్ లో ఉన్న వృద్ధులకు ఆరిలోవ స్థానిక నాయకులు జాటోతు శ్రీనివాస్ నాయక్, విజయలక్ష్మి దంపతుల కుమార్తె జె. లక్ష్మీమనోజ్ఞ ఐదవ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి , అన్నవితరణ చేశారు. ట్రస్టులో ఉన్న చిన్నపిల్లలకు జె.లక్ష్మీమనోజ్ఞ చేతులు మీదుగా దుస్తులను పంపిణీ చేశారు. కుటుంబ సభ్యులు, అమ్మానాన్న వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎలమంచిలి రమణ తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల దాహార్తిని తీర్చిన "నేచర్ సేవ్ సొసైటీ " సభ్యులు..




**జలుమూరు ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ :**

ప్రముఖ శైవ క్షేత్రం, దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ ముఖలింగంలో శ్రీ మధుకేశ్వర స్వామి వారి చక్ర తీర్థ స్నానాలకు పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. ప్రతి యేట శివరాత్రి తరువాత జరిగే ఈ "చక్రతీర్థ స్నానాలుకు "కు లక్షల సంఖ్యలో పొరుగు రాష్ట్రాల నుండి సైతం హాజరైనారు. భక్తులకు "నేచర్ సేవ్ సొసైటీ " ఆధ్వర్యంలో ఉచితంగా మజ్జిగ, మంచి నీరు పంపిణీ చేసిన సంఘం అధ్యక్షులు లుకలాపు రంజిత్ కుమార్ , ఉపాధ్యక్షులు తంగి కృష్ణ, ప్రధాన కార్యదర్శి కోరుకొండ శాంతారావు. భక్తుల దాహార్తిని తీర్చేందుకు, వాహనాలు వద్దకు, భక్తుల వద్దకు వెళ్లి, మంచినీరు మజ్జిగను అందజేశారు.

## అక్రిడిటేషన్లు కాలపరిమితి 3 నెలలు పెంపు

### -మార్చి 3వ తేదీలోగా ఆర్గనైజేషన్స్ లేఖలు అందజేయాలి దీ -జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె. చెన్నకేశవరావు



**శ్రీకాకుళం,ఫిబ్రవరి,28, మేజర్ న్యూస్:**

మీ సంస్థల్లో పని చేయుచున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ ప్రతినిధుల పేర్లను మార్చి 3వ తేదీ లోగా అందజేయాలని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె. చెన్నకేశవరావు శుక్రవారం తెలిపారు. అక్రిడిటేషన్లు కాల పరిమితి ఫిబ్రవరి 28తో ముగిసినందు వలన కాలపరిమితిని తే 01.03.2025 ది నుండి తే 31.05.2025 దీ వరకు ప్రభుత్వం పెంచినట్లు పేర్కొన్నారు. మీ మీ మీడియాలలో ప్రస్తుతం పని చేయుచున్న మిత్రులకు అక్రిడిటేషన్లు కాలపరిమితి పెంపు(%జుశ్వఅంఱశీఅ%)ను అందరికి ఎక్స్ టెన్షన్ జారీ చేయాలా లేదా సంస్థలు ఇచ్చే లేఖలు ఆధారంగా కొంత మందికే జారీ చేయాలనేది లేఖలను మార్చి 3వ తేదీ లోగా డిఐపిఆర్ఓ కార్యాలయంలో లేఖలు అందజేయాలన్నారు. లేఖలు సత్వరమే అందజేస్తే వాటి ఆధారంగా జిల్లా కలెక్టర్, అధ్యక్షులు, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ వారి అనుమతి తీసుకోవలసి ఉందని ఆయన వివరించారు.

## మహిళా కళాశాల లో"నేషనల్ సైన్స్ డే "సెలబ్రేషన్స్ 2025




**శ్రీకాకుళం టౌన్, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్:**

ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయంప్రతిపత్తి) కళాశాలలోని సైన్స్ విభాగం వారు "నేషనల్ సైన్స్ డే " కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. సూర్యచంద్రరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ-నిత్య జీవితంలో ఉన్న సమస్యలు, అనగా నీటి కాలుష్యము, ఆహారపు కల్తీ, వంటి వాటికి శాశ్వత పరిష్కారాలు కనుగొనే దిశగా సైన్స్ పరిశోధనలు కొనసాగాలని తెలియజేస్తూ ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని అన్నారు. తరువాత ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ జి. నాగేశ్వరరావు (మాజీ వైస్ ఛాన్సలర్, ఆంధ్ర యూనివర్సిటీ) హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ - 2047 భారత్ వికసిత్ భారతదేశంగా రూపొందించడానికి దేశ యువత ప్రధాన పాత్ర పోషించాలని, విద్యార్థులంతా విజ్ఞాన శాస్త్ర రహస్యాలను ఛేదించడానికి ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని, అన్నారు .తర్వాత ఈ కార్యక్రమంలో విద్యార్థినులు సైన్సు ప్రాజెక్టులు మరియు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లను ప్రదర్శించారు.ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి. శంకరనారాయణ, అకాడమిక్ కో ఆర్డినేటర్ సిహెచ్. కృష్ణారావు, ఐక్యూఎసి కోఆర్డినేటర్ ఎస్. పద్మావతి పాల్గొన్నారు .ఈ కార్యక్రమాన్ని భౌతిక శాస్త్రం వారైనా డాక్టర్ టి.స్వర్ణలత, కెమిస్ట్రీ శాఖ వారైనా డాక్టర్ పి .సూర్య సునీత, మైక్రో బయాలజీ శాఖావారైన డాక్టర్ పి .లలిత మొదలైన వారు సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాలలోని సైన్స్ అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## 36వ రోజుకు చేరుకున్న దీక్ష



**దుంబ్రిగుడ, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్:-**

ఏకలవ్య మోడల్ గురుకుల విద్యాలయానికి భూములిచ్చిన బాధిత గిరిజనులు చేపట్టిన ఆందోళన దీక్ష 36వ రోజుకు చేరుకుంది. బాధిత గిరిజనులు డొంబు, రాంచందర్ మాట్లాడ్లారు. కుటుంబీకులతో నెల రోజులుగా దీక్ష చేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి ఉపాధి కల్పించాలని వార కోరారు.

## పదవి విరమణ పొందిన ఏఎస్ఐ ను ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి .



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్:**

సుమారు 33 సంవత్సరాల సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందించి, పదవీ విరమణ పొందుతున్న జలుమూరు పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ (ఏఎస్ఐ) బి లక్ష్మీ నారాయణ ను జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా శాలువాలు తో సత్కరించి, జ్ఞాపికలు అందజేసి వారి కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ లోకి ప్రవేశించిన నాటి నుండి నేటి వరకు అహర్నిశలు ప్రజల కొరకు పోలీస్ సేవలు అందించి, పదవి విరమణ పొందడం అదృష్టమని,పదవీ విరమణ పొందడం బాధగానే ఉంటుందని కానీ జీవితంలో ఉద్యోగం అన్న తరువాత పదవి విరమణ పొందడం అనే అంశం సహజం అన్నారు.ఉద్యోగంలో చేరినప్పుడు మొదటి రోజు ఎలా సంతోషంగా ఉంటామో చివరి రోజున కూడా అంతే ఉత్సాహంగా ఉండాలని తెలిపారు.పదవి విరమణ పొందిన తరువాత మీ కుటుంబ సభ్యులతో మిగిలిన శేష జీవితాన్ని సుఖ సంతోషాలతో గడుపుతారని, పదవి విరమణ పొందిన తరువాత కూడా మీకు ఏదైనా సమస్యలు వస్తే పోలీస్ శాఖ ఎప్పుడూ అండగా ఉండి మీ సమస్యలను పరిష్కరించడంలో ముందు ఉంటామని, మిగిలిన మీ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో గడపాలని, ఆరోగ్యం విషయంలో శ్రద్ధ కనబరచాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ సన్మాన కార్యక్రమంలో అదనపు ఎస్పీ కేవీ రమణ డిఎస్పి ఎల్ శేషాద్రి, పరిపాలన అధికారి సి.హెచ్ గోపీనాథ్, కార్యాలయ సిబ్బంది, ఏఎస్ ఐ కుటుంబ సభ్యులు ఉన్నారు.

## అబ్బురుపరిచిన సైన్స్ ప్రదర్శన



**ఆరిలోవ , ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్**

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఇసుక తోటలో ఉన్న రోజరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో విద్యాసంస్థ అధినేత రామస్వామి ఆధ్వర్యంలో ఘనంగా సైన్స్ ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు వారి వారి మేధాశక్తికి పదును పెట్టి వివిధ రకాల సైన్స్ ప్రాజెక్ట్ లతో అందరిని ఆకట్టుకున్నారు. వారి పనితీరును తోటి విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులకు వివరించి ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు సత్యనారాయణ, రాధ మాట్లాడుతూ.. మా పాఠశాలలో ఉన్న పిల్లలు దాదాపు 50 పైగా ప్రాజెక్టులు ప్రదర్శించారని , ఈ విధంగానే శాస్త్రీయ వైఖరితో విద్యార్థులు ఉంటే రేపటి తరానికి కావాల్సినటువంటి శాస్త్రీయ విజ్ఞానాన్ని సమాజానికి అందించగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఒమ్మి శ్రీనివాసరావు తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**దుంబ్రిగుడ, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్:-**

మండల కేంద్రం దుంబ్రిగుడలో మాజీ ఎమ్మెల్యే ఫాల్గుణ జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, నాయకుల సమక్షంలో మాజీ ఎమ్మెల్యే ఫాల్గుణ కేకును కట్ చేశారు. నియోజకవర్గ అభివృద్ధితోపాటు గిరిజనుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేయడం దేవుడు ఇచ్చిన వరంగా భావిస్తున్నానని అన్నారు. ప్రజలతోనే మమేకంగా ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. మాజీ జడ్పీటీసీ సభ్యులు శ్రీరాములు, మాజీ అధ్యక్షుడు గోపాల్, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు గాసి తదితరులు పాల్గొన్నారు.

## సీడ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల పై అవగాహన కార్యక్రమం.




**పాయకరావుపేట ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్.**

సీడ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మంగవరం గ్రామంలో బాల్య వివాహాల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రచార రథం పై గ్రామంలో తిరుగుతూ గ్రామస్తులకు అవగాహన కల్పించారు.18 సంవత్సరాల వయసు కన్నా తక్కువ ఉన్న ఆడపిల్లలకు వివాహం చేయటం చట్టరీత్యా నేరమని తెలిపారు.జీవో నెంబర్ 31,39 ప్రకారం బాల్య వివాహాలకు సపోర్ట్ చేసిన వారి పై కూడా చట్ట రిత్యా చర్యలు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమం లో సచివాలయం మహిళా పోలీస్ తోట చరిష్మా, పాఠశాల హెడ్మాస్టర్,సీడ్ ఆర్గనైజేషన్ అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

## సదర్ ల్యాండ్ కంపెనీకి ఎంపిక అయిన విశాఖ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు...



**మర్రిపాలెం, మేజర్ న్యూస్:**

విశాఖ ఇనిస్ట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల కి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థులు, గీతం ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన "సదర్ ల్యాండ్" కంపెనీ ఇంటర్వ్యూస్ కి హాజరయ్యారు. ఈ ఇంటర్వ్యూస్ లో తొమ్మిది మంది విద్యార్థులు ఉద్యోగ అర్హత సాధించారు. ఈ అర్హత సాధించిన విద్యార్థులకు వార్షిక వేతనం మూడున్నర లక్షలు గా ఉంటుందని "సదర్ ల్యాండ్" కంపెనీ ప్రతినిధులు తెలియజేశారు. ఈ ఎంపికైన విద్యార్థులకు కళాశాల చైర్మన్ జి.సత్యనారాయణ, ప్రిన్సిపల్ డా.జీ.వి ప్రదీప్ వర్మ, %జణజ ణజూాచీ% వర్మ అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రాక్టికల్ నాలెడ్జ్ ని పెంపొందించుకొని కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవాలని తెలియజేశారు. ఇలాగే ప్రతి కంపెనీ ఇంటర్వ్యూస్ కి హాజరు అవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ టీం ను అభినందించారు. ఈ ఇంటర్వ్యూస్ కళాశాల ప్లేస్ మెంట్ టీం ఎం. సుదీప్తి, ఎం.డి శరణ్య, పర్యవేక్షణలో నిర్వహించబడ్డ విద్యార్థులు ఎంపిక పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## భూమి కాలువ 18 గేట్లను పరిశీలించిన ఇరిగేషన్ డి.ఈ.

**పాయకరావుపేట ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్.**



పాయకరావుపేట మండలం భూమి కాలువకు సంబంధించిన 18 గేట్లను శుక్రవారం ఇరిగేషన్ డి.ఈ పరిశీలించారు.అనంతరం భూమి కాలువకు కొత్త గేట్లు అవసరమని నిర్ధారించారు.ఇందుకు సంబంధించి ఎస్టిమేషన్ వేస్తామని తెలిపారు.ఇరిగేషన్ ఈ.ఈ దృష్టికి తీసుకెళ్లి మే,జూన్ నెల ఆఖరుకు నిధులు మంజూరు చేయిస్తామని డి.ఈ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భూమి కాలువ చైర్మన్ గెద్దం చైతన్య, వైస్ చైర్మన్ నూకయ్య నాయుడు,రైతులు పాల్గొన్నారు.

## దర్జీలకు పూర్వవైభవం రావాలి

**మునగపాక ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్**

చేతివృత్తి ఆధారంగా జీవిస్తున్న దర్జీలకు ప్రభుత్వ పరంగా ప్రోత్సాహాన్ని అందించి ఆదుకోవాలని వీరభద్ర టైలర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు.ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా మండలంలోని గవర్ల అనకాపల్లిలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.సంఘం గౌరవ అధ్యక్షుడు టి సిరసపల్లి సర్పంచ్ మద్దాల నాగ అప్పారావు,వ్యవస్థాపక అధ్యక్షుడు ఆళ్ల వెంకటరావు మాట్లాడుతూ చేతివృత్తిపైనే



ఆధారపడిన టైలర్లు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని అన్నారు.రెడీమేడ్ వస్త్ర ప్రపంచం మార్కెట్ లోకి వచ్చాక టైలర్లు మరింత కష్టాల్లోకి వెళ్లారని ఇటువంటి సమయంలో ప్రభుత్వం ఆర్థిక భరోసాన్ని కల్పించే మార్గాన్ని చూపాలని కోరారు.కార్యక్రమంలో పెంటకోట శివాజీ,అప్పికొండ శివ,కాండ్రేగుల వెంకటలక్ష్మి,పొలమరశెట్టి శారద,అంగులూరి శ్రీనివాస్,ద్రాక్షారపు రామకృష్ణ,వానపల్లి వెంకట అప్పారావు,పెంటకోట రామ జోగినాయుడు,అప్పికొండ రామచంద్రరావు,దాడి శ్రీనివాస్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# బాడంగి హైస్కూల్లోఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



బాడంగి, ఫిబ్రవరి 28,మేజర్ న్యూస్:

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాడంగిలో శుక్రవారం సైన్స్ డిపార్ట్మెంట్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు.ముందుగా చంద్రశేఖర్ వెంకటరామన్ (సి.వి.రామన్).చిత్రపటానికి ఎంఈఓ రాజేశ్వరి,హెచ్ఎం సత్యన్నారాయణ నివాళులు అర్పించారు అనంతరం హెచ్ఎం మాట్లాడుతూ సి.వి రామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్నారు దీంతో ఈ రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటారని తెలిపారు.ఎంఈఓ రాజేశ్వరి మాట్లాడుతూ సి వి రామన్ చిన్నతనం నుంచి భౌతికశాస్త్రంలో ఎన్నో అద్భుతాలను సృష్టించారు. అయన స్ఫూర్తి అందరికీ అందేలా విద్యా సంస్థల్లో సైన్స్ దినోత్సవాలు నిర్వహిస్తున్నాయని, విద్యార్థులు వైజ్ఞానిక దృక్పథాన్ని అలవర్చుకోవాలని సైన్సు ఫలాలు మంచిపనులకు మాత్రమే విద్యార్థులు వాడాలని,విద్యార్థినీ,విద్యార్థుల్లో ఆయన స్ఫూర్తిని నింపుతూ సైన్స్ అంటే మక్కువ కలిగేలా మండల స్థాయిలో ప్రతీ ఏడాది సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నామని ప్రతీ విద్యార్థి సృజనాత్మక ఆలోచనలతో కొత్త విషయాలను తెలుసుకోవాలని తెలిపారు విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రాజెక్ట్స్ చూపరులను ఆకర్శించాయి,సైన్స్ క్విజ్,సైన్స్ ప్రాజెక్ట్స్ విజేతలకు బహుమతులను హెచ్ఎం,ఎంఈఓ అందజేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు రమేష్,సత్యన్నారాయణ, రామారావు,ఈశ్వరరావు ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫిష్ పాండ్స్ తో రైతులకు ఆర్థికంగా ఎంతో మేలు ఎంపీడీవో ఎస్ రామకృష్ణ



బాడంగి, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్:

ఉపాధి హామీ పథకంలో భాగంగా గూడెపు వలస, వాడాడ గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్నటువంటి ఫిష్ పాండ్స్ పనులను క్షేత్ర స్థాయిలో శుక్రవారం ఎంపీడీవో ఎస్ రామకృష్ణ పరిశీలించారు గూడుపు వలస చెగుడివాని చెరువులో నిర్వహిస్తున్నటువంటి పని ప్రదేశాల్లో ఎంపీడీవో రామకృష్ణ వేతనదారులతో మాట్లాడుతూ వేసవి తీవ్రతను బట్టి పని ప్రదేశాలలో నీడ నిచ్చేటటువంటి టెన్స్ గాని లేదా కొబ్బరి మట్టలతో లేదా హౌరు గడ్డితో చిన్న పాకలు వంటి నిర్మాణాలు ఏర్పాటు చేయాలని అలాగే ప్రజలందరూ కూడా పనికి వచ్చే సమయంలో కలిగితే పల్చని మజ్జిగ, త్రాగునీరు తీసుకున్న రావాలని మంచినీటి సౌకర్యాలు పని ప్రదేశంలో ఏర్పాటు చేయాలని క్షేత్రస్థాయి సహాయకులకి సూచించారు ఫిష్ పాండ్స్ 50 మీటర్లు పొడవు 40 మీటర్లు వెడల్పు కొలతలతో నిర్మించాలి అని ఆయన అన్నారు వీటివలన రైతులు చేపలు పెంపకం చేసుకొని చేపలు పెరిగాక విక్రయించుకోవచ్చని ఆ నీటి గుంతలు చుట్టూ బొప్పాయి చెట్లు కూడా వేసుకొని ఆర్థికంగా ప్రయోజనం పొందవచ్చునని వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు ఆ నీటితో పంటలు పండించవచ్చునని ఆయన సూచించారు క్షేత్ర సహాయకులు అందరు కూడా నిశితంగా పరిశీలించి సరాసరి వేతనం వేతనదారులందరికీ గరిష్టంగా 300 రూపాయలు వచ్చే విధంగా ముందుగా కొలతలు కొలిచి పని కల్పించాలని ఆయన అన్నారు

# ఈఎస్ఐ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



నెల్లిమర్ల, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్:

ఈఎస్ఐ ఆధ్వర్యంలో అమలుచేస్తున్న ఆరోగ్య బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఈఎస్ఐ ఆస్పత్రి వైద్యాధికారి డాక్టర్ నవీన్ కుమార్ సూచించారు. పట్టణంలోని ఆదిత్య విద్యాలయం ప్రాంగణంలో శుక్రవారం ఆ సంస్థ 74వ వార్షికోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ ఈఎస్ఐలో 150 రకాల ఖరీదైన మందులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. విజయనగరం ఈఎస్ఐ ఈఎస్ఐ కార్యాలయం బ్రాంచి మేనేజర్ ఎం.ఎ బేగ్ మాట్లాడుతూ ఈఎస్ఐ కార్డుదారులకు అమలు చేస్తున్న పథకాలు, సౌకర్యాల కోసం వివరించారు. పాఠశాల కరస్పాండెంట్ సూరిబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సిబ్బంది సాయి సంతోష్, లావణ్య పాల్గొన్నారు.

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి



నెల్లిమర్ల, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్:

విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలని డైట్ కళాశాల ప్రిన్సిపాల్ పగడాలమ్మ చెప్పారు. పట్టణంలోని వేణుగోపాలపురం ప్రభుత్వ డైట్ కళాశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సైన్స్ తోనే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. సర్ సివి రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్టు గురించి తెలుసుకోవాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ రామకృష్ణారావు మాట్లాడుతూ శాస్త్ర సాంకేతికత రంగాలలో భారతీయుల పాత్ర గొప్పదన్నారు. మూఢ విశ్వాసాలకు దూరంగా ఉండాలని చెప్పారు. మానవుని అభివృద్ధికి వైజ్ఞానికి శాస్త్రం దోహదపడుతుందని చెప్పారు. కార్యక్రమంలో అధ్యాపకులు రవికుమార్, రామకృష్ణ, భారతి, శ్రీనివాస్, సూర్యారావు, ఎం రామకృష్ణ, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# కోటిపల్లి వాడాడ గ్రామ సచివాలయాలను సందర్శించిన ఎంపీడీవో రామకృష్ణ



బాడంగి, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్:

మండలంలోని కోటిపల్లి వాడాడ గ్రామ సచివాలయంలో శుక్రవారం ఎంపీడీవో ఎస్ రామకృష్ణ సందర్శించారు రికార్డులను పరిశీలించి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వర్క ఫ్రం హెూం సర్వే నిరుద్యోగ యువతకు మంచి అవకాశం అని ఎవరైతే స్వంత ఊరిలో ఉంటూ పని దొరకని వారికి అంటే 18 సంవత్సరాల నుండి 49 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న ఐ టి, ఐ టి ఈ రంగాల లో ఆశక్తి ఉన్న వాళ్ళు ను నిర్ధారించి తగు అవకాశాలను కల్పించే దిశ గా ఉపయోగపడుతుంది అని ఆయన అన్నారు ఎంపీడీవో స్వయంగా క్షేత్ర స్థాయి లో పాల్గొని ప్రజలకు దీనిపై అవగాహన కల్పించారు కోటిపల్లి వాడాడ గ్రామ సచివాలయాల ఉద్యోగులతో మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పింఛను సకాలంలో సక్రమంగా పంపిణీ చేయాలని పెన్షన్ పంపిణీ పైన వచ్చినటువంటి మార్గదర్శకాలను ఆయన వివరించారు ఇంటికి వెళ్లి మాత్రమే పెన్షన్ పంపిణీ చేయాలని ఉపాధి హామీ పనికి వెళ్లేటటువంటి వేతనదారులు ఎవరైనా ఉంటే వాళ్లకి వీలైనంత త్వరగా ఉదయం 7:30 లోపే పెన్షన్ పంపిణీ చేయాలని సూచించారు సచివాలయంలో మూమెంట్ రిజిస్టర్ అటెండెన్స్ రిజిస్టర్ ఇతర రికార్డులను పరిశీలించారు పరిశీలించే సమయంలో లేనటువంటి ఫిషరీస్ అసిస్టెంట్ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ మరియు జేఎల్ఎం కి చరవాణి ద్వారా ఫోన్ చేసి హెచ్చరికలు జారీ చేస్తూ మెమో ఇష్యు చేయడం జరుగుతుందని సకాలంలో సచివాలయానికి అందరూ ఎంప్లాయిస్ వచ్చి బయోమెట్రిక్ హాజరు మార్క్ చేయాలని దీనికి ఎవ్వరికి ఎలాంటి మినహాయింపులు లేవని ఆయన హెచ్చరించారు రీ సర్వే వాళ్లకు మాత్రమే మినహాయింపు ఉంది అని ఎవరైతే సమయపాలన పాటించరో వారికి ఆ నెల జీతం ఉండదని ఆయన వివరించారు బయోమెట్రిక్ హాజరుతో పాటు జి ఎస్ డబ్ల్యు ఎస్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఇచ్చినట ఆదేశాన్ని అనుసరించి సచివాలయం అనే గొడుగు కింద సచివాలయ ఉద్యోగులు పనిచేస్తున్నారు కనుక ప్రభుత్వం అప్పజెప్పే ప్రతి పనిని చేయాల్సి ఉంటుందని దీని పై అందరికీ కూడా గురువారం క్లుప్తంగా వివరించానని ఆయన మాటలతోనే చురకలాంటించారు కావునా సచివాలయ ఉద్యోగులు అందరు కూడా దీన్ని తూచా తప్పకుండా పాటించాలని ఆయన అన్నారు

# క్విజ్ పోటీలలో ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభ.!

## -జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధన.!



మెరకముడిదాం ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్.

సైన్స్ దినోత్సవం సందర్భంగా మండల స్థాయిలో జరిగే క్విజ్ పోటీలలో గర్భాం ఆదర్శ పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభను కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు హర్హతను సాధించారు.శుక్రవారం ఎంఇఓ లు చంద్ర శేఖర్, ధర్మ శ్రీనుల ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలకు మండలం మొత్తం మీద ఆరు పాఠశాల నుండి విద్యార్థులు ఈ పోటీ పరీక్షలకు హాజరు కాగా, ఒక్క గర్భాం ఆదర్శ పాఠశాల విద్యార్థులు డి. వెంకటేష్, కె. వెంకటేష్, కె.జనని మొదటి స్థానంలో నిలిచారు. దీంతో వీరు జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు. సైన్స్ దినోత్సవం సందర్భంగా అర్హత సాధించిన వారికి ఎంఇఓ లు కె. చంద్ర శేఖర్, ఎం.ధర్మ శ్రీను లు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్లు, సి ఆర్ ఎం టి లు, ఎమ్మార్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

బాడంగి, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్:

ఇంటర్మీడియట్ పరీక్షలకు సర్వం సిద్ధం చేశామని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు చీఫ్ సూపరింటెండెంట్ సిహెచ్ విజయ కుమారి తెలిపారు శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ శనివారం నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు బాడంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతాయని దానికి కావలసిన ఏర్పాట్లు అన్నీ సిద్ధం చేశామని ఆమె అన్నారు నేడు జరిగే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షకు రామభద్రపురం దత్తిరేజేరు బాడంగి మండలాలకు చెందిన వివిధ 7 కళాశాలకు చెందిన సుమారుగా 388 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాస్తారని అదేవిధంగా ఈనెల 3వ తేదీన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షకు సుమారుగా 400 మంది విద్యార్థులు హాజరయ్యే అవకాశం ఉందని ఆమె అన్నారు ఈ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని ఆమె అన్నారు పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు సెల్ ఫోన్, స్మార్ట్ వాచ్, తదితర ఎలక్ట్రానిక్ వస్తువులు ఏవి తేకూడదని ప్లాంక్, హాల్ టికెట్, పెన్, పెన్సిల్ తో మాత్రమే హాజరవ్వాలని ఆమె తెలిపారు

# పార్వతీపురం మన్యం జిల్లాలో టి.బి. రోగులకు నిక్షయ్ మిత్రలుగా నమోదు చేసుకోవాలి

## -సహకరించాలని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, పిలుపు



పార్వతీపురం, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :

ప్రధాన మంత్రి టి.బి. ముక్త్ భారత్ అభియాన్ పథకం కింద టి.బి. రోగులకు పోషకాహార సహకారం అందించడానికి నిక్షయ్ మిత్ర లుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ జిల్లా పౌరులకు విజ్ఞప్తి చేశారు.టి.బి. రోగులకు పోషకాహార మద్దతు కోసం నిక్షయ్ మిత్ర లుగా నమోదు చేసుకున్నవారు, నెలకు రూ. 700 చొప్పున గరిష్టంగా 6 నెలల వరకు, మొత్తం రూ. 4200 ఆర్థిక సహాయం అందించవచ్చు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ ఎ. శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ, “తాను స్వయంగా నిక్షయ్ మిత్ర గా నమోదు చేసుకుని టి.బి. రోగులకు సహకారం అందిస్తున్నానని, ముఖ్యంగా ఉద్యోగులు ముందుకు వచ్చి టి.బి. రోగులను దత్తత తీసుకొని నిక్షయ్ మిత్రగా నమోదు చేసుకోవాలని కోరుతున్నాను. టి.బి. రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని అన్నారు.జిల్లా టి.బి. నియంత్రణ అధికారి డాక్టర్ ఎం. వినోద్ కుమార్ మాట్లాడుతూ, “నిక్షయ్ మిత్రగా సహకారం టి.బి. రోగులకు ఎంతో అవసరం. ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో పోషకాహార లోపం టి.బి. వ్యాధిని మరింత తీవ్రతరం చేస్తుంది. నిక్షయ్ మిత్ర సహకారంతో రోగులు త్వరగా కోలుకోవడానికి అవకాశం ఉంటుంది” అని తెలిపారు.నిక్షయ్ మిత్రలుగా నమోదు చేసుకోవడానికి ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది బ్యాంకు ఖాతా వివరాలను ఉపయోగించి విరాళాలు అందించవచ్చు:ఖాతా పేరు: జిల్లా లెప్రసీ ఎయిడ్స్ మరియు టి.బి. అధికారి, పార్వతీపురం మన్యం ఖాతా సంఖ్య: 004012010003135 %×ఖీూజ% కోడ్: %ఖదీ×చీ%0800406 బ్రాంచ్, చిరునామా: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బెలగాం, మెయిన్ రోడ్, పార్వతీపురం మన్యం ఫోన్ నంబర్: 9440365134టి.బి. రహిత పార్వతీపురం మన్యం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్ర సమ్మిళిత అభివృద్ధికి దోహదం చేసే బడ్జెట్ - మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విజయనగరం బ్యూరో ,ఫిబ్రవరి28, మేజర్ న్యూస్ :



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రాధాన్యత రంగాలకు పెద్దపీట వేస్తూ ప్రగతి పథంలో పయనించేందుకు రాష్ట్ర బడ్జెట్ దోహదపడుతుందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈరోజు శాసనసభలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ పై మంత్రి స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన శాఖకు సంబంధించి గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ పరిధిలోని జాతీయ గ్రామీణ జీవనోపాదుల పథకం( యన్ ఆర్ యల్ యం)కు గత ఏడాది బడ్జెట్లో రూ.ఎ 325 కోట్లు కేటాయించగా ఈ బడ్జెట్ లో ఇదే పథకానికి రూ.ఎ 790 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని, గ్రామీణ పేదల జీవనోపాదుల అభివృద్ధికి ఈ కేటాయింపులు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన చెప్పారు. యన్ ఆర్ యల్ యం స్కీంకు అధిక మొత్తంలో కేటాయించడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో నూతన ఆవిష్కరణలు, పెట్టుబడి అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని, ఒకే చోట అన్ని వసతులు కల్పించి సూక్ష్మ పెట్టుబడులను అభివృద్ధి పరచవచ్చని తెలిపారు. ఇదేవిధంగా రైతు ఉత్పత్తిదారుల అభివృద్ధి కోసం వివిధ పథకాలను అమలు, గ్రామీణ పేదల జీవన ప్రమాణాల పెంపు కోసం నూతన ఆవిష్కరణల అభివృద్ధి చేయవచ్చని, ఓపెన్ నెట్వర్క్ ద్వారా డిజిటల్ ప్లాట్ ఫాం ను అభివృద్ధి పరిచి స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు అధిక ధర లభించే విధంగా దోహదం చేస్తుందన్ ఆయన తెలిపారు. స్వయం సహాయ సంఘాల మహిళలు, రైతు ఉత్పత్తి సంస్థల సభ్యుల ఆర్థిక అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యం(పి పి పి)తో కొత్త అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రోత్సాహంగా ప్రాజెక్టు వ్యయంలో 20 శాతం వరకు వయాబులిటీ గ్యాప్ పండింగ్ కోసం ఓ వినూత్న పథకాన్ని ప్రవేశ పెట్టడం ద్వారా రూ.ఎ 2000 కోట్ల కార్పస్ ఫండ్ ను ప్రతిపాదించడం శుభ సూచకమని తెలియజేశారు. ఇదేవిధంగా రాష్ట్ర బడ్జెట్ లో సూక్ష్మ, చిన్న, పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన నిధులు ఇచ్చారని తెలిపారు. మొట్టమొదటి సారిగా తెలుగు భాషాభివృద్ధి కోసం పది కోట్ల రూపాయలు కేటాయించడం ద్వారా తెలుగు భాష, సాంస్కృతిక అభివృద్ధికి బడ్జెట్ లో కేటాయింపులు దోహదపడతాయని ఆయన తెలియజేశారు. నైపుణ్య అభివృద్ధి, నైపుణ్య శిక్షణకు బడ్జెట్ లో అధిక ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు “ఆదరణ” పథకాన్ని పునరుద్దరించటం ద్వారా వివిధ వృత్తుల ద్వారా జీవనోపాధి పొందుతున్న బడుగు బలహీన వర్గాలకు చేయూతను అందించేందుకు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఎస్సీలు, ఎస్టీల సంక్షేమానికి పెద్ద ఎత్తున నిదులిచ్చి గతంలో మూతబడిన సంక్షేమ పథకాలను పునరుద్దరించారని అన్నారు. ప్రధానంగా గిరిజన ప్రాంతాలు, ఐటిడిఏల అభివృద్ధికి అత్యధికంగా నిధులు ఇవ్వడం ద్వారా గిరిజన ప్రాంతాల్లో మౌలిక వస్తువుల కల్పనకు పెద్దపీట వేశారని ఆయన తెలిపారు. నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖకు రూ.ఎ 1028 కోట్ల నిధులు ఇవ్వడం ద్వారా పెద్ద ఎత్తున రాష్ట్రంలో నైపుణ్యాన్ని అభివృద్ధిని పెంపొందించి ఉద్యోగ ఉపాధి కల్పనకు పెద్దపీట వేసే విధంగా బడ్జెట్లో కేటాయింపులు ఉన్నాయని అన్నారు. ప్రధానంగా నీటిపారుదల, వ్యవసాయం, ప్రాథమిక, ఉన్నత విద్యారంగానికి అత్యధికంగా నిధులు కేటాయించారని తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరంలో “తల్లికి వందనం” పథకాన్ని ప్రారంభించడం ద్వారా చదువుకుంటున్న పిల్లలకు ప్రతి ఒక్కరికి రూ.ఎ 15వేల వంతున వారి తల్లిదండ్రులకు నిధులు ఇచ్చే పథకాన్ని ప్రారంభిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని ఆయన తెలియజేశారు. వైద్య రంగానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం, రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి రూ.ఎ 25 లక్షల రూపాయల ఆరోగ్య భీమా పథకాన్ని ప్రవేశపెట్టడం ద్వారా, సామాన్య పేదల ఆరోగ్యం పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని మంత్రి శ్రీనివాస్ తెలియజేశారు. మరోవైపు రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి దోహదం చేసే అమరావతి, పోలవరం నిర్మాణానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం ద్వారా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో పరుగులు తీయించేందుకు ఈ బడ్జెట్ ఎంతగానో తోడపడుతుందని మంత్రి శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు. బడ్జెట్ లో ప్రధానంగా స్వయం సహాయ సంఘాల మహిళల గురించి ప్రస్తావిస్తూ రాష్ట్రంలో స్వయం సహాయ సంఘాల కార్యకలాపాలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయని, రాష్ట్ర ఆర్థిక,రాజకీయ కార్యకలాపాలను ప్రభావితం చేసేంతగా డ్వాక్రా సంఘాలు అభివృద్ధి చెందాయని బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి ప్రస్తావించడం “డ్వాక్రా” మహిళ పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న దృక్పథాన్ని తెలియజేస్తుందని మంత్రి శ్రీనివాస్ ఈ ప్రకటనలో తెలియజేశారు.

# అభివృద్ధి, సంక్షేమంతో పాటు రాష్ట్ర ఆర్థిక స్థితిని చక్కదిద్దే బడ్జెట్ : జనసేన నాయకులు అవనాపు విక్రమ్

విజయనగరం టౌన్ , ఫిబ్రవరి28, మేజర్ న్యూస్ :



అభివృద్ధి , సంక్షేమం లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్ లో కేటాయింపులు జరిగాయని జనసేన నాయకులు అవనాపు విక్రమ్ గారు అన్నారు. అమరావతి నిర్మాణం కోసం రూ.6000 కోట్లు, రహదారుల నిర్మాణానికి రూ.4,220 కోట్లు , వైద్య ,విద్యా శాఖలకు రూ.23,260 కోట్లు, ఎన్టీఆర్ భరోసాకు రూ.27,518 కోట్లు, మత్స్యకారులకు భరోసా కింద రూ.450 కోట్లు కేటాయింపు జరగడం హర్షణీయం అన్నారు. సూపర్ సిక్స్ హామీల అమలుకు బడ్జెట్లో తగిన కేటాయింపులు జరపడం, “తల్లికి వందనం” పథకాన్ని ఈ ఏడాది మే నుంచి అమలు చేసేందుకు రూ.9,407 కోట్లను, అన్నదాతలకు భరోసానిచ్చేలా, ఏడాదికి రూ.20 వేలు ప్రతి రైతుకు సాయం అందేలా “అన్నదాత సుఖీభవ” పథకానికి ప్రణాళికలు సిద్ధం చేయడం, సాగు నీటి రంగానికి రూ.18,019 కోట్లు కేటాయింపులు అన్ని వర్గాలకు ఆమోదయోగ్యంగా బడ్జెట్ ఉందని అభివర్ణించారు. అభివృద్ధికి అమడ దూరంలో ఉన్న పల్లెలు అభివృద్ధి పథంలో దూసుకుపోయే విధంగా గ్రామీణాభివృద్ధికి రూ.18,890 కోట్ల భారీ కేటాయింపుల ద్వారా రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందనుందని అవనాపు విక్రమ్ గారు అభిప్రాయపడ్డారు.

# విజ్ఞాన పరిజ్ఞానాన్ని పెంపొందించుకోండి

పాలకొండ, మేజర్ న్యూస్



విద్యార్థులు విజ్ఞాన పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని వెంకంపేట ఎంపీయూపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.పరాంకుశం నాయుడు సూచించారు. జాతీయ సైన్సు దినోత్సవాన్ని పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పలు విజ్ఞాన ప్రదర్శనలను తయారు చేసి వాటిని వివరించారు. సోలార్ విద్యుత్, కాలిడోస్కోప్, అంతరిక్ష విహారం, విద్యుత్ తయారీ తదితర ప్రదర్శనలను చూపరులను ఆకట్టుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రధానోపాధ్యాయులు పరాంకుశంనాయుడు మాట్లాడుతూ భౌతిక శాస్త్ర పరిశోధకుడిగా గుర్తింపు పొంది నోబెల్ బహుమతిని అందుకున్న చంద్రశేఖర్ వెంకటరామన్(సీవీ రామన్) 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్‌ను కనిపెట్టిన రోజును సైన్సు దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. నేటి ఆధునిక ప్రపంచంలో ఎన్నో కొత్త కొత్త వింతలు సంతరించుకుంటున్నాయని, ఆధునిక పరిజ్ఞానం ఏఐతో నేడు ఎన్నో వింతులను చూస్తున్నామని, వీటిని మూలం రామన్ ఎఫెక్ట్ కారణమన్నారు. శోధన, ప్రయోగాలు, ప్రతి ఆకృతీకరణ విశ్లేషణ ద్వారా మరింతగా విజ్ఞాన శాస్త్రములోని మెళకువలను తెలుసుకోవడం ద్వారా విద్యార్థులు అభివృద్ధి చెందుతారన్నారు. భవిషత్‌లో విజ్ఞానశాస్త్రముదే అంతిమవిజయమని స్పష్టం చేశారు.

# ప్రజాభివృద్ధి బడ్జెట్ అని ప్రశంసలు గుప్పించడం చాలా సిగ్గు చేటు.

## -సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్




**విజయనగరం టౌన్ , ఫిబ్రవరి28, మేజర్ న్యూస్ :**

2025-26 ఆర్థిక సంవత్సరానికి 3,22,359 కోట్లతో అసెంబ్లీలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ ద్వారా రాష్ట్ర ప్రజల అరచేతిలో వైకుంఠం చూపించే ప్రయత్నం చేశారని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్ విమర్శించారు. బడ్జెట్ ప్రసంగం మొదట్లోనే ఆర్థిక మంత్రి రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాలేదని చెబుతూనే ఈ బడ్జెట్ మొత్తాన్ని అధికంగా చూపి మొత్తానికి అంకెలతో గారడీ ప్రదర్శించారు. ద్రవ్య లోటు రూ.68,742.65 కోట్లుగా, రెవెన్యూ లోటు రూ.34,712.84 కోట్లుగా చూపారు. ఈ లోటును ఏ రకంగా భర్తీ చేస్తారో చెప్పలేదు. నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రణ పై ఊసేలేదు, విద్యుత్ రంగం విషయంలో ప్రజల పైన భారాలు పడుతున్నాయి కాబట్టి విద్యుత్ భారాలు మోపకుండా పరిష్కారం చూపలేకపోయారన్నారు. విద్య రంగానికి పాఠశాల విద్యకు 31,805 కోట్లు , ఉన్నత విద్యకు 2,506 కోట్లు మాత్రమే కేటాయించడం దుర్మార్గమన్నారు. కొఠారి కమిషన్ నివేదిక ప్రకారం రాష్ట్రంలో విద్య వ్యవస్థ అభివృద్ధి చెందాలంటే రాష్ట్ర బడ్జెట్లో 30% నిధుల కేటాయించాలని చెబితే రాష్ట్ర ప్రభుత్వం కేవలం 11 శాతం నిధులు కేటాయించి విద్యాభివృద్ధి గురించి గొప్పలు చెప్తే సరిపోదని దుయ్యబట్టారు. ప్రపంచంలోనే అత్యంత ప్రమాణాలు కలిగిన 100 విశ్వవిద్యాలయాలు ఉన్నాయని, ఆ స్థాయిలో విద్యా ప్రమాణాలు పెంచుతామని చెబుతూ , గొప్పలు చెప్పే చంద్రబాబు నాయుడు గారు ఉన్నత విద్యకు కేవలం 2,506 కోట్ల నిధులు ఏమాత్రం సరిపోతాయని అశోక్ ప్రశ్నించారు. నిరుద్యోగులకు ఎన్నికలకు ముందు ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, 5000 రూపాయిలు నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి బడ్జెట్ సమావేశాల్లో నిరుద్యోగ భృతికి నిధులు కేటాయించకపోవడం శోచనీయం అన్నారు. రాష్ట్రంలో పూజారులకు, ఇమాములకు, అర్చకులు, పాస్టర్లకి నెలకు 15000 ఇచ్చే రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కష్టపడి చదివిన చదువుకు ఉద్యోగం దొరకక ఉద్యోగ అవకాశాల కోసం వేచి చూసే నిరుద్యోగులకు ఉద్యోగాలు కలిపించక, నిరుద్యోగ భృతి కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో 1 లక్షా అరవై వేల మంది వాలంటీర్లకి 9 నెలలుగా గౌరవ వేతనాలు చెల్లించకుండా వాళ్ళ బ్రతుకులు రోడ్డున పడేసిన పాపం కూటమి ప్రభుత్వానిదే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వలసల నివారణకు చర్యలు చూపించలేదు అని అన్నారు. వ్యవసాయరంగాన్ని అభివృద్ధి పై మాటలు లేవన్నారు. కౌలు రైతుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలేదన్నారు. కార్మికవర్గాన్ని విస్మరించారు. జిల్లాలో మూతపడిన పరిశ్రమలు తెరవడానికి, కొత్త పరిశ్రమలకి తేవడానికి మాటలు లేవు, జిల్లాలో పెండింగులో ఉన్న నీటి ప్రాజెక్టులు పై మాటలు లేవు, మెడికల్ కాలేజ్ నిర్మాణం పూర్తికి మాటలు లేవు, జిల్లాలో ప్రభుత్వ వైద్య శాలలు మెరుగు కోసం మాటలు లేవు. రాష్ట్ర బడ్జెట్లో జిల్లా సమగ్ర అభివృద్ధికి ఎలాంటి కేటాయింపులు లేకపోయినా స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రి ప్రజాభివృద్ధి బడ్జెట్ అని ప్రశంసలు గుప్పించడం చాలా సిగ్గు చేటు అని విమర్శించారు.

## విశ్వాసం నుంచి పునర్నిర్మాణదిశగా రాష్ట్ర బడ్జెట్ :టీడీపీ

**చీపురుపల్లి ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్:**



విధ్వంస పాలన నుంచి రాష్ట్ర పునర్నిర్మాణదిశగా ప్రభుత్వం బడ్జెట్ ను రూపొందించిందని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్ అన్ని వర్గాలకూ ఆమోదయోగ్యంగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ. రూ.3,22,359 కోట్లతో ప్రభుత్వం బడ్జెట్ లో కేటాయింపులు చేసి, స్వర్ణాంధ్ర నిర్మాణానికి బాటలు వేసిందని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి, హామీల అమలుకు సమ ప్రాధాన్యం ఇచ్చినట్లు చెప్పారు. పేద, మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, రైతు, మహిళల కొనుగోలు శక్తి పెరిగేలా రూపొందించారని ప్రశంసించారు. వ్యవసాయ, అనుబంధ రంగాలకు భారీ ఎత్తున నిధులు కేటాయించడం ద్వారా రైతాంగానికి వెన్నుదన్నుగా కూటమి ప్రభుత్వం నిలుస్తోందని తెలిపారు. గత ప్రభుత్వం సంక్షేమం పేరుతో నిధులు కేటాయించి, వివిధ పథకాలకు మళ్లించిందని, నేడు ప్రజా ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమానికి పెద్ద ఎత్తున కేటాయింపులు చేయడం ద్వారా ఆయా వర్గాల్లో ఆనందం నింపిందని వెల్లడించారు. వైసీపీ చేసిన విధ్వంసాల నుంచి వ్యవస్థలను పునరుద్ధరిస్తూ అనేక సవాళ్లను, సంక్లిష్ట పరిస్థితులను అధిగమించి, రాష్ట్రాన్ని పునర్నిర్మించేలా బడ్జెట్ ను రూపొందించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ధన్యవాదాలు తెలియజేశారు. కాగా బడ్జెట్ పై మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ గద్దె బాబురావు స్పందించారు. గత ప్రభుత్వ విధ్వంస పాలనకు చరమగీతం పాడి ప్రజామోదయోగ్యమైన బడ్జెట్ ను ప్రవేశపెట్టి అన్నివర్గాల ప్రజల అభ్యున్నతికి బాటలు వేసిందని, ఇది ఒక్క ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు మాత్రమే సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర పశు వైద్య విద్యార్థులు న్యాయమైన కోరికలపై సమ్మె

### -విద్యార్థులతో చర్చలు జరపి వారి సమస్యలను పరిష్కరించాలి. -ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం. ఏ ఐ ఎస్ ఎఫ్, ఏ ఐ వై ఎఫ్ నాయకులు డిమాండ్

**పార్వతీపురం, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :**



కొన్ని రోజులుగా రాష్ట్రంలో చదువుతున్న శ్రీ వెంకటేశ్వర పశువైద్య యూనివర్సిటీ విద్యార్థులు న్యాయమైన కోర్కెల పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేస్తున్న విద్యార్థులతో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్చలు జరిపే వారు చేసే న్యాయమైన డిమాండ్స్ ను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఏఐఎస్ఎఫ్,ఎ ఐవైఎఫ్ సంఘాల నాయకులు బుడితి అప్పలనాయుడు, ఏ ఐ ఎస్ ఎఫ్, ఏ వై ఐ ఎఫ్ నాయకులు, రవి కుమార్ కిరణ్డిమాండ్ చేశారు.తరపున విజ్ఞాపన పత్రం అందజేశారు .ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర పశు విద్యాలయ అనుబంధ కాలేజీలైన తిరుపతి,ప్రొద్దుటూరు,గన్నవరం,గరివిడి విద్యార్థులు ఫిబ్రవరి 3వ తేదీ నుండి క్లాసులను బహిష్కరించి సమ్మె మరియు రిలే దీక్షలు చేస్తున్నారు.విద్యార్థులు ఇంటర్న్ షిప్ చేసే వారికిచ్చే స్టైఫండ్ 2013 నుండి 7,000 రూపాయల నుండి 12,000 మాత్రమే ఉంది. జనరల్ వైద్య విద్యను చదివే విద్యార్థులకు స్టైఫండ్ 25 వేల రూపాయల నుండి 65 వేల రూపాయల వరకు పెంచి ప్రభుత్వం ఇసుకున్నది. దేశానికి వెన్నుముక లాంటి రైతులు పెంచే పశువులకు వచ్చే వ్యాధుల భారి నుండి కాపాడుతూ,పశుసంపద అభివృద్ధికి తోడ్పడుతున్న వారి పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వీడి సమస్యల పరిష్కారానికి వెంటనే విద్యార్థులతో చర్చలు జరపాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేస్తుంది. ప్రధానమైన వారి డిమాండ్స్,2013 నుండి ఎదుగుబొదుగు లేకుండా పశు వైద్య విద్యార్థులకు చెల్లిస్తున్న సైథఫండ్ ను జనరల్ మెడిసిన్ చదివే వైద్య విద్యార్థులతో సమానంగా పెంచాలి.2024 నవంబర్ డిసెంబర్ మాసాల నుండి బకాయిలపడిన స్పైన్ వెంటనే చెల్లించాలి.రాష్ట్ర వ్యాప్తంగా వెటర్నరీ కాలేజీలలోఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులనుపంపు వైద్యశాలలో ఖాళీగా ఉన్న పశు వైద్య పోస్టులను భర్తీస్ చేయాలి. రూరల్ లైఫ్ స్టాక్ యూనిట్లను అప్ గ్రేడ్ చేసి పశు వైద్యులను నిర్మించాలని కోరుతూ పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కి విజ్ఞాపత్రం అందించినవారిలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్, కిరణ్ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు, ప్రతినిధులు కలెక్టర్ కి విజ్ఞాపన పత్రం అందజేశారు.

# గొలుసు దొంగతనాల నిందితుడి కోసం డ్రోన్ ద్వారా గాలింపు

## -మన్యం జిల్లా ఎస్ పిఎస్ వి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు ముమ్మర గాలింపు -స్థానిక ఎస్ ఐ పి రమేష్ నాయుడు వెల్లడి -పలు ప్రాంతాలలో డ్రోన్ ద్వారా ముమ్మర గాలింపు చర్యలు





**గరుగుబిల్లి, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్:**





పార్వతీపురం మన్యం జిల్లా పరిధిలోని గరుగుబిల్లి, సీతానగరం, మరియు బలిజిపేట మండలాల మారుమూల ప్రాంతాల్లో గొలుసు దొంగతనాలకు పాల్పడిన వ్యక్తిని పట్టుకోవడానికి గరుగుబిల్లి పోలీ సులు తీవ్రంగా గాలిస్తున్నారు. సదరు నిందితుడు నల్లని పల్సర్ మోటార్ సైకిల్ పై, ముఖానికి మాస్కు ధరించి, హెల్మెట్ పెట్టుకుని, తన గుర్తింపును దాచిపెట్టి, గ్రామీణ మరియు మారుమూల ప్రాంతాల్లో ఒంటరిగా వెళుతున్న మహిళల మెడలో నుంచి బంగారు ఆభరణా లను లాక్కోవడం జరుగుతుందని మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పి రమేష్ నాయుడు వెల్లడించారు. సదరు వ్యక్తి బస్సు కోసం లేదా, పొలం పనుల కోసం వెళుతున్న ఒంటరి మహిళలతో మంచిగా మాట్లాడి, బండిపై లిఫ్ట్ ఇస్తానని నమ్మించి, కొంత దూరం తీసుకెళ్లి, నిర్మానుష్య ప్రాంతాల్లోకి వెళ్లిన తరువాత, చుట్టుపక్కల ఎవరూ లేని సమయంలో, మెడలో ఉన్న బంగా రు ఆభరణాలను బలవంతంగా లాక్కొని పారిపోతున్నాడన్నారు. ఈ ఘటనలు గతంలో గరుగుబిల్లి ప్రాంత%శీ%లో జరిగినందున శుక్రవారం పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్ వి మాధవ రెడ్డి ఆదేశాలు మేరకు సీసీఎస్ ఏఎస్ఐ బెద్సన్ మరియు హెచ్ సీ రామకృష్ణ ,డ్రోన్ హ్యాండిలర్ దేముడుబాబు ఆధ్వ ర్యంలో సదరు నిందుతుడిని పట్టు కోవడానికి ముమ్మరంగా ప్రయ త్నాలు జరుగుతున్నాయన్నారు. ఇందులో బాగంగా మండలంలోని మారుమూల ప్రాంతాలలో చైన్ స్నాచెర్ ని పట్టుకోవడానికి, నాటు సారా బట్టీలు కనుగొనడానికి మరి యు పేకాట స్థావరాలను కనిపెట్ట డానికి ఈరోజు వివిధ ప్రాంతాలలో డ్రోన్ ఎగురవేసి గాలించామన్నారు. సదరు చైన్ దొంగతనాల వ్యక్తి గురిం చి, పేకాట మరియు, నాటు సారా గురించి ఎవరికైనా సమాచారం తెలిసినట్లయితే, డయల్ 100 లేదా, 112 నంబర్లకు పోలీస్ స్టేషన్ లకు ఫోన్ చేసి తెలియజేయాలని ఎస్ ఐ రమేష్ నాయుడు తెలిపారు. సమా చారం ఇచ్చిన వారికి తగిన పారి తోషికం అందజేయడం జరుగు తుందని ఎస్సై రమేష్ నాయుడు పేర్కొన్నారు. అదేవిధంగా సమా చారం అందజేసిన సదరు వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచనున్నా మన్నారు.

# సర్ సివి రామన్ సేవలను విద్యార్థులు గుర్తించుకోవాలి.

## -పీ టి జి బాలికల గురుకుల పాఠశాలలో సైన్స్ డే నిర్వహణ.





**గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 28 (మేజర్ న్యూస్).**

ప్రముఖ భారతీయ భౌతిక శాస్త్రవేత్త సర్ సివి రామన్ సేవలను ప్రతి విద్యార్థి గుర్తించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఏపీ గిరిజన గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ కే.సురేష్ అన్నారు. నేషనల్ సైన్స్ డే సందర్భంగా భద్రగిరి ఏపీ గిరిజన గురుకుల బాలికల (పి టి జి) పాఠశాలలో శుక్రవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. సైన్స్ ఉపాధ్యాయులు జి. బంగారు రాజు, ఎన్.గిరిజ, ఏ.సింహాచలమ్మ ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ జ్యోతి వెలిగించి సర్ సి. వి.రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు పలు సైన్స్ ప్రోజెక్టులతో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. విద్యార్థులకు సైన్స్ అంశాలపై ఉపాధ్యాయులు అవగాహన పరిస్థితి భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా ఎదిగే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ తిరుపతిరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. లిలికేజీబీవీ బాలికల పాఠశాలలో సైన్స్ డే నిర్వహణ: సర్ సివి రామన్ సేవలను విద్యార్థులు మరువకూడదని స్థానిక కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ చుక్క శ్రీ రంజని అన్నారు. శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన సైన్స్ డే కార్యక్రమంలో విద్యార్థులు ఏర్పాటుచేసిన పలు సైన్స్ ఎగ్జిబిషన్లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# పార్వతీపురం మన్యం జిల్లాలో టి.బి. రోగులకు నిక్షయ్ మిత్రలుగా నమోదు చేసుకోవాలి

## -సహకరించాలని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, పిలుపు




**పార్వతీపురం, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :**

ప్రధాన మంత్రి టి.బి. ముక్త్ భారత్ అభియాన్ పథకం కింద టి.బి. రోగులకు పోషకాహార సహకారం అందించడానికి నిక్షయ్ మిత్ర లుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ జిల్లా పౌరులకు విజ్ఞప్తి చేశారు. టి.బి. రోగులకు పోషకాహార మద్దతు కోసం నిక్షయ్ మిత్ర లుగా నమోదు చేసుకున్నవారు, నెలకు రూ. 700 చొప్పున గరిష్టంగా 6 నెలల వరకు, మొత్తం రూ. 4200 ఆర్థిక సహాయం అందించవచ్చు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ ఎ. శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ, "తాను స్వయంగా నిక్షయ్ మిత్ర గా నమోదు చేసుకుని టి.బి. రోగులకు సహకారం అందిస్తున్నానని, ముఖ్యంగా ఉద్యోగులు ముందుకు వచ్చి టి.బి. రోగులను దత్తత తీసుకొని నిక్షయ్ మిత్రగా నమోదు చేసుకోవాలని కోరుతున్నాను. టి.బి. రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని అన్నారు.జిల్లా టి.బి. నియంత్రణ అధికారి డాక్టర్ ఎం. వినోద్ కుమార్ మాట్లాడుతూ, "నిక్షయ్ మిత్రగా సహకారం టి.బి. రోగులకు ఎంతో అవసరం. ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో పోషకాహార లోపం టి.బి. వ్యాధిని మరింత తీవ్రతరం చేస్తుంది. నిక్షయ్ మిత్ర సహకారంతో రోగులు త్వరగా కోలుకోవడానికి అవకాశం ఉంటుంది" అని తెలిపారు.నిక్షయ్ మిత్రలుగా నమోదు చేసుకోవడానికి ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది బ్యాంకు ఖాతా వివరాలను ఉపయోగించి విరాళాలు అందించవచ్చు:ఖాతా పేరు: జిల్లా లెప్రసీ ఎయిడ్స్ మరియు టి.బి. అధికారి, పార్వతీపురం మన్యం ఖాతా సంఖ్య: 004012010003135 %×ఖీూజ% కోడ్: %ఖదీ×చీ%0800406 బ్రాంచ్, చిరునామా: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బెలగాం, మెయిన్ రోడ్, పార్వతీపురం మన్యం ఫోన్ నంబర్: 9440365134టి.బి. రహిత పార్వతీపురం మన్యం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# గోశాలలో మౌలికవసతులు కల్పనకు ముందుకువచ్చిన శ్రీనివాసరావు




**పార్వతీపురం, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :**

తోటపల్లి ఆలయం దగ్గరలో మంజూరైన గోశాలలో మౌలికవసతులు కల్పనకు పార్వతీపురం పట్టణానికి చెందిన గోకవరపు శ్రీనివాసరావు ముందుకువచ్చారు. నాలుగు ఎకరాల స్థలములో గోశాల మంజూరు జరిగిన సంగతి తెలిసిందే. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రూ.50 లక్షలతో నిర్మాణం చేయుట జరుగుతుంది. గోశాలకు ప్రహరి గోడ, బోరు తదితర మౌలిక వసతులు కల్పనకు శ్రీనివాసరావు ముందుకు వచ్చారు. ఈ పనులు చేపట్టుటకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని శ్రీనివాస రావు చెప్పారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అభినందించారు. మూగ జీవాల రక్షణకు ముందుకు రావడం ముదావహమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక అధికారి ఎస్ మన్మథ రావు, తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ కార్యనిర్వాహక ట్రస్టీ డి పారి నాయుడు, కన్వీనర్ శ్రీరామచంద్రమూర్తి పాల్గొన్నారు.

## నేటి నుండి పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు.

**గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 28, (మేజర్ న్యూస్).**



నేటి నుండి ఈనెల 30 వరకు మండలంలో ఉన్న పశువులన్ని%శీ%టికీ గాలికుంటు వ్యాధి టీకాలను వేసేందుకు సన్నహాలు చేస్తున్నామని భద్రగిరి, గొరడ పశు వైద్యులు డాక్టర్ పి. లక్ష్మణరావు తెలిపారు. జాతీయ పశు వ్యాధి నీయంత్రణలో భాగంగా పశువులుకు గాలి కుంటు వ్యాధి నిరోధిక టీకాలు మరియు ఆడ పెయ్య దూడలకు బ్రూసెల్లోసిస్ వ్యాధి నిరోధిక టీకాల కార్యక్రమం కూడా వేస్తామని ఆయన తెలిపారు. ఈ మేరకు మండలంలో ఉన్న రైతులు తమ పశు వులకు అందుబాటులో ఉన్న వెటర్నరీ వైద్యశాలలకు తీసుకువచ్చి వ్యాధి నిరోధక టీకాలను వేయించుకోవాలని కోరారు.

## మూఢనమ్మకాలు వద్దు ...సైన్స్ ముద్దు..!

**పార్వతీపురం రూరల్ ఫిబ్రవరి 28 (మేజర్ న్యూస్):**



నేటి ఆధునిక యుగంలో మూఢనమ్మకాలపై విశ్వాసం వదిలి సైన్సును నమ్మితే మరిన్ని విజయాలు సాధించగలమని ప్రముఖ వక్తలు అభిప్రాయపడ్డారు. జాతీయ సైన్స్ దినోత్సవంలో భాగంగా శుక్రవారం మండలంలోని పెద్ద బండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్తో పాటు సైన్స్ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు శశిధర్ మాట్లాడుతూ దృష్టిలో ప్రతి ఒక్కటి సైన్స్ తో ముడిపడి ఉంటుందని ఈ విషయాన్ని గ్రహించే భావితరాలకు సైన్స్ యొక్క గొప్పతనాన్ని వివరించాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం విద్యార్థులు ఇచ్చిన ప్రదర్శన చూసి విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# వ్యాదుల వ్యాప్తి కారకాలను నిర్మూలించాలి : ప్రోగ్రాం అధికారి





**పార్వతిపురం రూరల్ ఫిబ్రవరి 28 (మేజర్ న్యూస్):**



వ్యాదుల వ్యాప్తి కారకాలను గుర్తించి వాటిని నిర్మూలించాలని అలాగే దీర్ఘకాలిక రోగుల ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆరోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు సూచించారు. మండలంలోని పులిగుమ్మి గ్రామంలో శుక్రవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు.వైద్య బృందంతో కలిసి గ్రామ పలు వీధుల్లో పర్యటించి ఫ్రైడే-డ్రైడే కార్యక్రమాల నిర్వహణ తీరు ,ఇంటి పరిసరాల్లో ప్లాస్టిక్ కంటైనర్లు,రుబ్బురోలు, కుండీలు,టైర్లు ఇలా పలు చోట్ల దోమల లార్వా ఉనికి కోసం తనిఖీ చేశారు.వ్యర్థ పదార్థాలను కాల్వల్లో వేయరాదని తద్వారా నీరు నిల్వ ఉండి దోమలు వ్యాప్తి చెందుతాయని స్థానికులకు సూచించారు. ప్రతీ వారం వైద్య సిబ్బంది విసీహెచ్ యాప్ లో దోమల ఉత్పత్తి కారక ప్రదేశాలను గుర్తించి అప్లోడ్ చేసి సంబంధిత పంచాయతీ సెక్రటరీ ద్వారా నివారణ చర్యలు చేపట్టాలన్నారు.అనంతరం ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరాన్ని తనిఖీ చేశారు.బిపి,షుగరు మొదలగు దీర్ఘకాలిక రోగుల నమోదు ఎక్కువగా ఉండటాన్ని గమనించి అక్కడ వారితో మాట్లాడి మందులు వినియోగం,ఆరోగ్య స్థితి పై అడిగి తెలుసుకున్నారు. దీర్ఘ కాలిక రోగుల ఆరోగ్యం ఏ మేరకు మెరుగు పడుతుందో వైద్య సిబ్బంది పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఎన్సిడి సర్వే పై ఆరా తీసి కొత్తగా దీర్ఘకాలిక రుగ్మతలతో ఎంత మందిని గుర్తించారని తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లల ఆరోగ్యం పై తెలుసుకొని ప్రతీ నెలా పిల్లల బరువు,ఎత్తు నివేదికలు ఖచ్చితంగా నమోదు చేసి ఎదుగుదల,పోషకాహార లోపం లేకుండా చూడాలన్నారు. పిల్లల హెల్త్ స్క్రీనింగ్ పై వైద్య సిబ్బందిని ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి ధనుంజయకుమార్,డెమో యోగీశ్వరరెడ్డి,ఎపిడెమిక్ ఈఓ సత్తిబాబు,సూపర్వైజర్ శంకర్రావు, ఎంటిఎస్ రామకృష్ణ,వైద్య సిబ్బంది సౌజన్య తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ఫెన్సింగ్ పోటీలకు ఎంపికైన తిరుమల సాయి విద్యార్థిని జితేంద్ర.

### -హర్షం వ్యక్తం చేస్తున్న పాఠశాల కరస్పాండెంట్, ఉపాధ్యాయులు.

**గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 28 (మేజర్ న్యూస్).**



రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ క్రీడల పోటీలకు జిఎం వలస మండలం, పెద్దమేరంగి జంక్షన్లో ఉన్న తిరుమల సాయి పాఠశాల విద్యార్థిని నిమ్మల జితేంద్ర. ఈనెల 27న విజయనగరం విజ్జి స్టేడియంలో జిల్లా స్థాయి లో నిర్వహించిన ఫెన్సింగ్ పోటీల్లో పాల్గొన్న జితేంద్ర మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ సరళ కుమారి తెలిపారు. జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో అండర్ -14 సబ్ జూనియర్స్ బాయ్స్ మరియు గర్ల్స్ ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ లో పాల్గొని , రాష్ట్ర స్థాయి పోటీలకి ఎంపిక అయ్యాడని తెలిపారు. విద్యార్థి నిమ్మల జితేంద్ర 7వ తరగతి చదువుతున్నాడు. రాష్ట్ర స్థాయి పోటీలకు మార్చి ఒకటి రెండు తేదీలలో కృష్ణా జిల్లా కంచికచర్ల ఏకత్వ స్కూల్ నందు 11వ ఆంధ్రప్రదేశ్ స్టేట్ సబ్ జూనియర్స్ బాయ్స్, గర్ల్స్ ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ మేరకు జితేంద్ర రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపికైన మేరకు పాఠశాల కరస్పాండెంట్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది హర్షం వ్యర్థం చేశారు.

# అన్ని వర్గాలకు మేలు చేసేలా బడ్జెట్

**పాలకొండ, మేజర్ న్యూస్**



రాష్ట్రంలోని అన్ని వర్గాలకు మేలు చేసేలా రాష్ట్ర బడ్జెట్ ఉందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కర్నేన అప్పలనాయుడు, జాడ శ్రీధర్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ప్రవేశపెట్టిన బడ్జెట్పై శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసంపై లోతుగా అవగాహన వచ్చాక రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ ప్రవేశపెట్టారని అన్నారు. కూటమి నాయకులు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్లోని పథకాలను అమలు చేసే విధంగా ముందు చూపుతో ఈ బడ్జెట్ను రూపొందించారని అభివర్ణించారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటు హామీల అమలుకు బడ్జెట్లో అధిక ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. రైతే ముందు అనే నినాదాన్ని బడ్జెట్లో కేటాయింపుల ద్వారా ఆచరణలో చూపించారని చెప్పారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలకు బడ్జెట్ కేటాయింపులు కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా మార్చేలా జలవనరుల శాఖకు అధిక కేటాయింపులు చేశారని తెలిపారు. బీసీల సంక్షేమానికి సబ్ ప్లాన్ ద్వారా బడ్జెట్లో పెద్ద పీట వేశారని... అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల అభివృద్ధికి బాటలు వేశారని వారు స్పష్టం చేశారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైన్స్ డే కార్యక్రమం నిర్వహణ.

**గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 28, (మేజర్ న్యూస్).**



గుమలక్ష్మీ పురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం సైన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీవరం పాల్గొని మాట్లాడుతూ, విద్యార్థులు అందరూ సైన్స్ కు సంబంధించిన నూతన విషయాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, సైన్స్ పట్ల మక్కువతో చదివినట్లయితే ప్రతి ఒక్కరూ సివి రామన్ గా తయారవుతారని తెలిపారు. పిల్లలందరూ సైన్స్ క్లబ్ గా చేరి నూతన ఎంటర్ప్రెన్యూర్ గా ఏర్పడాలని తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డి. రామయ్య మాట్లాడుతూ, విద్యార్థిని విద్యార్థులు అందరూ తమ మేధస్సును అభివృద్ధి పరచుకోవాలని, అది మిమ్మల్ని ఉన్నత శిఖరాలకు తీసుకొని వెళుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామన్ ఎఫెక్ట్ గురించి సైన్స్ అధ్యాపకులు కే.చిన్నారావు, సత్య రావు సైన్స్ గురించి సవివరంగా విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఎస్సీ కోఆర్డినేటర్ వి.కల్పన, ఉమెన్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ ఏ. శ్రీవాణి, మ్యాథ్స్ అధ్యాపకులు తులసి, కంప్యూటర్ అధ్యాపకులు అశోక్, తదితర అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# అన్ని వర్గాలకు ఆమోదమైన బడ్జెట్

### -నియోజకవర్గం ఎమ్మెల్యే విజయచంద్ర

**పార్వతీపురం, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :**



రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం అసెంబ్లీలో సూపర్ సిక్స్ పథకాల అమలు కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను పార్వతిపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర సూపర్ బడ్జెట్ గా అభివర్ణించారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిగా అమలుచేసేందుకు ఈ బడ్జెట్ ను ప్రవేశపెట్టిందన్నారు. తల్లికి వందనం కార్యక్రమానికి ప్రభుత్వం 9,407 కోట్లు మంజూరు చేయగా, ఒక్కొక్క విద్యార్థి తల్లి బ్యాంక్ ఖాతాకు 15,000 జమ చేస్తారన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద 6,300 కోట్లు, సామాజక పింఛన్ల పంపిణీకి 27,518 కోట్లు, దీపం పథకానికి 2,601 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు బడ్జెట్ లో విడుదల చేసిందన్నారు. ఈ బడ్జెట్ వల్ల రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలన్నింటినీ అమలు చేసే అవకాశం ఉందన్నారు. ఈ బడ్జెట్ పై ప్రజలు సంపూర్ణంగా అవగాహన చేసుకుని ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటుందిని ఆయన అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ను 3 లక్షల కోట్ల రూపాయలతో ప్రవేశపెట్టి, అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావిస్తూ బడ్జెట్ రూపకల్పన చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు.

## పరీక్షా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి



**పార్వతీపురం రూరల్ ఫిబ్రవరి 28 (మేజర్ న్యూస్):**

ఇంటర్మీడియట్ పరీక్షలు రాసేందుకు వచ్చిన విద్యార్థినీ విద్యార్థులకు ఆయా పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రధానంగా మౌలిక సదుపాయాలు త్రాగునీరు మరుగుదొడ్లు విద్యుత్తు వంటివి అందుబాటులో ఉండేలా సరే చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి రవికుమార్ అన్నారు .ఇందుకు సంబంధించి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి మంజుల వీణ శుక్రవారం వినతి పత్రం అందజేశారు. పరీక్ష కేంద్రాలకు సుదూర ప్రాంతాల నుంచి విద్యార్థులు వస్తుంటారని అటువంటి పరిస్థితుల్లో వారికి అందుబాటులో త్రాగునీరు తప్పనిసరిగా ఉంచాలని అలాగే పరీక్ష హాల్లో విద్యుత్ సదుపాయం ఉండేలా చూడాలని కోరారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు నిఘా పై ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని, పూర్తి వివరాలు నోటీస్ బోర్డుల ద్వారా విద్యార్థులకు తెలిసేలా ఏర్పాటు చేయాలని కోరారు.

# జిల్లాలో సుస్థిర ఆర్థిక వృద్ధికి చర్యలు

### -పార్వతీపురం జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



**పార్వతీపురం, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :**

జిల్లాలో సుస్థిర ఆర్థిక వృద్ధి కొరకు అనేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. వెనుకబడిన ప్రాంతాల్లో ఆర్థిక పురోగతిపై నీతి అయోగ్ సభ్యులు శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ, ఉద్యానవన, పర్యాటక, పారిశ్రామిక రంగాల్లో ఆర్థిక వృద్ధి చెందేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయని అన్నారు. వ్యవసాయ రంగంలో ఆర్థిక వృద్ధి సాధించేలా ఐదు ముఖ్య పంటలు ఉన్నాయని తెలిపారు. వాటిలో జీడీ, అరటి, చింతపండు, పైనాపిల్, చిరుధాన్యాలు ప్రధానమని చెప్పారు. ఈ పంటలతో ఇప్పటికే అధిక లాభాలు ఆర్జిస్తున్నారని, వీటిని ప్రోత్సహించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అలాగే జీడీ, పైనాపిల్, అరటి, చింతపండుతో పాటు ఉద్యానవన పంటలకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు స్థాయించి, మరింత మార్కెట్ ఉండేలా కృషి చేస్తున్నామని, నిమ్మగడ్డి పంటను ప్రోత్సహించడం వలన ఆర్థిక వృద్ధి ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే జిల్లాలో పర్యాటక రంగంలో మంచి వృద్ధి సాధించేందుకు అవకాశం ఉందని, ఆ దిశగా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఎకో, సర్క్యూట్ టూరిజంల ఏర్పాటు, పర్యాటక కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించినట్లు చెప్పారు. వీటితో పాటు పార్కుల అభివృద్ధి, , వేర్ హౌసింగ్ యూనిట్ల కల్పన, యువతకు స్కిల్ డెవలప్మెంట్ వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. పారిశ్రామికంగా జిల్లా వృద్ధి చెందేలా కారిడార్ల ఏర్పాటుచేస్తే బాగుంటుందని అన్నారు.జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యలతో సుస్థిర ఆదాయంతో పాటు ఆర్థిక వృద్ధి ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రణాళిక అధికారి వీర్రాజు, పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ ఎం.వి.కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో రెండేళ్లు కఠిన జైలు శిక్ష : ఎస్పీ మాధవరెడ్డి



**పార్వతీపురం రూరల్ ఫిబ్రవరి 28 ( మేజర్ న్యూస్):**

మండలంలోని కృష్ణ పల్లి గ్రామంలో 2022 ఏడాది నమోదైన హత్యాయత్నం కేసు రుజువు కావడంతో న్యాయస్థానం ముద్దాయికి రెండేళ్లు కఠిన కారాగార శిక్షతో పాటు 500 రూపాయలు జరిమానా విధించినట్లు మన్యం జిల్లా ఎస్పీ మాధవరెడ్డి తెలిపారు. ముద్దాయికి సీనియర్ సివిల్ జడ్జ్ ఎస్ అరుణ పై విధంగా తీర్పు వెల్లడించారని పేర్కొన్నారు. కేసు పూర్వపరాలను పరిశీలిస్తే అక్రమ సంబంధం అనుమానంతో గొడవపడి ఖాళీ మద్యం సీసాతో హత్యాయత్నానికి పాల్పడడం దీనిపై బాధితుడు ఫిర్యాదు మేరకు 2022లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగిందని ఇది రుజువు కావడంతో న్యాయస్థానం పై విధంగా శిక్ష విధించిందని అన్నారు.

# మార్చిలోగా రూ. 37 కోట్ల పనులు పూర్తి

### జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్






**పార్వతీపురం, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :**

జాతీయ ఉపాధి హామీ కింద చేపట్టిన పనులన్ని మార్చి నెలాఖరులోగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. ఫిబ్రవరి మాసంలో రూ. 26 కోట్ల మేర పనులు పూర్తిచేశారని, వాటి బిల్లులను శుక్రవారం లోగా సమర్పించాలని అన్నారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉపాధి హామీ పనులపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఉపాధి హామీ కింద ఇచ్చిన పనులను పూర్తి చేస్తే, జిల్లాకు మరిన్ని కొత్త పనులు చేసుకునేందుకు వీలుంటుందని అన్నారు. మార్చి మాసంలో ఐటిడిఎ, పీఆర్, పిఐయు ద్వారా రూ. 37కోట్ల పనులను పూర్తిచేయాలని లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందని అన్నారు. అందులో ఐటీడిఎ రూ.15 కోట్లు, పంచాయతీ రాజ్ రూ.15 కోట్లు, పిఐయు రూ.6.67 కోట్ల పనులను చేపట్టాల్సి ఉందని తేల్చిచెప్పారు. ఇచ్చిన లక్ష్యాలను శత శాతం పూర్తిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందులో నిర్లక్ష్యం వహించ రాదని, బిల్లులను ఎప్పటికపుడు ఆన్ లైన్ నందు అప్ లోడ్ చేయాలని సూచించారు. ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన (పీఎంజైజీ )-4 కు జిల్లా ఎంపికైందని కలెక్టర్ తెలిపారు దీని ద్వారా 250 మంది జనాభా ఉన్న గ్రామాలకు ఏడాది పొడవునా రోడ్లు, ఇతర సౌకర్యాలు కల్పించబడతాయని అన్నారు. అందులో భాగంగా వాటి అంచనా లను రూపొందించి, డీపీఆర్ లను మార్చి 10లోగా సిద్ధం చేయాలని ఇంజినీర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో డ్వామా పీడి కె.రామచంద్రరావు, పీఆర్ ఇంజినీరింగ్ అధికారి బి.చంద్రశేఖర్, పిఐయు, ఐటిడిఎ ఇంజినీరింగ్ అధికారులు, కార్యనిర్వాహక ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాలకు మేలు చేసేలా బడ్జెట్.. రౌతు వేణుగోపాల్ నాయుడు. కంకణపల్లి అరవింద్.

**సీతానగరం ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్**

రాష్ట్రంలోని అన్ని వర్గాలకు మేలు చేసేలా రాష్ట్ర బడ్జెట్ ఉందని టీడీపీ మండల పార్టీ నాయకులు రౌతు వేణుగోపాల్ నాయుడు. కంకణపల్లి అరవింద్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ప్రవేశపెట్టిన బడ్జెట్పై శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసంపై లోతుగా అవగాహన వచ్చాక రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ ప్రవేశపెట్టారని అన్నారు. కూటమి నాయకులు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్లోని పథకాలను అమలు చేసే విధంగా ముందు చూపుతో ఈ బడ్జెట్ను రూపొందించారని అభివర్ణించారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటు హామీల అమలుకు బడ్జెట్లో అధిక ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. రైతే ముందు అనే నినాదాన్ని బడ్జెట్లో కేటాయింపుల ద్వారా ఆచరణలో చూపించారని చెప్పారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలకు బడ్జెట్ కేటాయింపులు కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా మార్చేలా జలవనరుల శాఖకు అధిక కేటాయింపులు చేశారని తెలిపారు. బీసీల సంక్షేమానికి సబ్ ప్లాన్ ద్వారా బడ్జెట్లో పెద్ద పీట వేశారని... అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల అభివృద్ధికి బాటలు వేశారని వారు స్పష్టం చేశారు.

# అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యమైన బడ్జెట్

### -వ్యవసాయ రంగానికి పెద్ద పేట వేసిన కూటమి ప్రభుత్వం -రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధు -సంక్షేమ%శీ%, అభివృద్ధికి,బడ్జెట్ కేటాయింపుల్లో అధిక ప్రాధాన్యం

**గరుగుబిల్లి,ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్:**



శాసనసభలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ శుక్రవారం 3.22 లక్షల కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు ఆమోద యోగ్యమైన బడ్జెట్ అని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర కొప్పల వెలమ వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు(మధు) ప్రశంసించారు. మండల పరిధిలోని నాగూరు గ్రామంలో శుక్రవారం స్థాని క విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వ డం జరిగిందన్నారు. బడ్జెట్ లో వ్యవ సాయరంగానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేయడం జరిగిందన్నారు. సంక్షేమము అభివృద్ధికి బడ్జెట్ కేటాయింపుల్లో ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసేందుకు బడ్జెట్ లో పెద్ద ఎత్తున కేటాయింపు లు చేయడం అభినందనీయమన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి లోటులో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు,పోల వరం, అమరావతికి, భారీ కేటాయిం పులు చేయడం హర్షనీయమని మధుసూదనరావు పేర్కొన్నారు.

# విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

**-శ్రీసాయి నికేతన్ హైస్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవం - సైన్స్ నమూనాలను ప్రదర్శించిన విద్యార్థులు -పాఠశాల ప్రధానోపాధ్యాయులు రొంపిల్లి ఉదయ్ కిరణ్**



గరుగుబిల్లి,ఫిబ్రవరి 28,మేజర్ న్యూస్:

విద్యార్థులు ప్రపంచ శాస్త్ర వేత్తలుగా ఎదగాలని మండల కేంద్రం లోని శ్రీసాయి నికేతన్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రొంపిల్లి ఉదయకిరణ్ అన్నారు.మండల కేంద్రంలోని శ్రీసాయి నికేతన్ హై స్కూల్ లో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సివిరామన్ చిత్రపటంకు పూలమాలలు వేసి ఘ నంగా నివాళులర్పించారు.అదే విధం గా జాతీయ సైన్స్ దినోత్సవం సంద ర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు.సివిరామ న్ స్ఫూర్తితో విద్యార్థులు పలు నమూనాలను ప్రదర్శించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజ మాన్య ప్రతినిధులు పెద్దింటి శ్రీధర్, పక్కి సదాశివరావు, చిగురువలస లీలాప్రసాద్, సైన్స్ ఉపాధ్యాయులు పత్తిగూల ఆదినారాయణ, జాగాన లక్ష్మి,పత్తిగూల నారాయణదాసు, బొంతాడ సత్యనారాయణ, ఇజ్జు రోతు తాతినాయుడు, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డ్ ల వినియోగదారులకు ఈకెవైసి తప్పనిసరి

**-ఆయా గ్రామాలలో ఈ కె వై సి చేస్తున్న డీలర్లు -ప్రభుత్వ ఆదేశాల మేరకు రేషన్ కార్డుల వినియోగదారులకు ఈకెవైసి -త్వరితగతిన ఈకెవైసి పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్న డీలర్లు**



గరుగుబిల్లి,ఫిబ్రవరి 28,మేజర్ న్యూస్:

ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల పరిధిలోని ఆయా గ్రామాల లో డీలర్లు రేషన్ కార్డులు వినియోగ దారులకు ఈకెవైసిని నమోదు చేస్తు న్నారు. ఈమేరకు మండల పరిధిలో ని 25 గ్రామపంచాయతీలలో రేషన్ కార్డుల వినియోగదారులకు ఈకెవైసి ని పూర్తి చేయాలని పౌర సరఫరాల శాఖ అధికారులు డీలర్లకు తెలియ జేశారు.ఈనేపథ్యంలో మండల పరిధిలోని ఆయా గ్రామాల డీలర్లు రేషన్ కార్డుల వినియోగదారులకు ఈకెవైసీని త్వరితగతిన పూర్తి చేసేం దుకు రియల్ చేపడుతున్నారు. ప్రభుత్వ ఆదేశాలు మేరకు రేషన్ కార్డులో ఉన్న కుటుంబ సభ్యులం దరికి ఈకెవైసి పూర్తి చేయాల్సి ఉంద ని పౌరసరఫరా శాఖ ఉన్నతాధికారు లు డీలర్లకు సూచించారు.

# కురుపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ డే నిర్వహణ.



గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 28 (మేజర్ న్యూస్).

నేషనల్ సైన్స్ డే సందర్భంగా కురుపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. సైన్స్ ఉపాధ్యాయులు ఎన్.రామ్ గాంధీ, ఎం.పి.ఎస్. బోస్, ఆర్.ఈశ్వర రావు ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట శంకర రావు జ్యోతి వెలిగించి సర్ సి. వి.రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు పలు సైన్స్ ప్రోజెక్టులతో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖాధికారి ఎన్.సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేటి నుండి ప్రభుత్వ పాఠశాలల్లో నూతన మెనూ అమలు

**-డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజనం పథకంలో నూతన మెనూ -మండల విద్యాశాఖ అధికారి దత్తి అప్పలనాయుడు వెల్లడి -ప్రభుత్వ ఆదేశాలు మేరకు నూతన మెనూ అమలు చేయాలి**



గరుగుబిల్లి ,ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్:

ప్రభుత్వ పాఠశాలల్లో శని వారము నుంచి డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు కు సంబంధించి నూతన మెనూను అమలు చేయాలని ప్రభుత్వం ఆదే శాలు జారీ చేసింది. ఈనేపథ్యంలో డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం నూతన మెనూకు సంబంధిం చిన ఉత్తర్వులు మండల విద్యాశాఖ అధికారులకు అందాయి. ప్రభుత్వం నూతనంగా డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం సంబంధించి సోమవారం అన్నము, ఆకుకూర పప్పు, ఉడకబెట్టిన గుడ్డు, శనగ చక్కీ ని విద్యార్థులకు అంద జేయా ల్సి ఉందని మండల విద్యాశాఖ అధికారి దత్తి అప్పలనాయుడు వెల్లడించారు. మంగళవారం అన్న ము,ఎగ్ కర్రీ ,రసంతో పాటు, రాగి జావను అందజేయాల్సి ఉందని తెలిపారు. బుధవారం వెజిటేరియన్ పలావ్, బంగాళదుంప కుర్మా, ఉడక బెట్టిన గుడ్డు, శనగ చక్కీని అంద జేయాల్సి ఉందని ఎంఈఓ అప్పల నాయుడు పేర్కొన్నారు. గురువారం అన్నం, సాంబారు, ఎగ్ కర్రీ, రాగి జావను విద్యార్థులకు అందించాల న్నారు. శుక్రవారం టమోటా రైస్, చట్నీ, ఉడకబెట్టిన గుడ్డు, శనగ చక్కీ ని ఇవ్వాల్సి ఉందన్నారు. శనివారం అన్నం, వెజిటబుల్ కర్రీ, రసం, రాగి జావతో పాటు, స్వీట్ పొంగల్ ను విద్యార్థులకు అందించాలని ఎంఈఓ తెలిపారు. ఈమేరకు శనివారం నుం చి ప్రభుత్వ పాఠశాలలో నూతన మె నూను కచ్చితంగా అమలు చేయా లని ఎంఈఓ అప్పలనాయుడు, మండల విద్యాశాఖ అధికారి (2) కె కొండలరావు పేర్కొన్నారు.

# ఫిష్ పాండ్స్ తో రైతులకు ఆర్థికంగా ఎంతో మేలుఎంపీడీవో ఎస్ రామకృష్ణ



బాడంగి, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్:

ఉపాధి హామీ పథకంలో భాగంగా గూడెపు వలస, వాడాడ గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్నటువంటి ఫిష్ పాండ్స్ పనులను క్షేత్ర స్థాయిలో శుక్రవారం ఎంపీడీవో ఎస్ రామకృష్ణ పరిశీలించారు గూడుపు వలస చెగుడివాని చెరువులో నిర్వహిస్తున్నటువంటి పని ప్రదేశాల్లో ఎంపీడీవో రామకృష్ణ వేతనదారులతో మాట్లాడుతూ వేసవి తీవ్రతను బట్టి పని ప్రదేశాలలో నీడ నిచ్చేటటువంటి టెన్స్ గాని లేదా కొబ్బరి మట్టలతో లేదా హౌరు గడ్డితో చిన్న పాకలు వంటి నిర్మాణాలు ఏర్పాటు చేయాలని అలాగే ప్రజలందరూ కూడా పనికి వచ్చే సమయంలో కలిగితే పల్చని మజ్జిగ, త్రాగునీరు తీసుకున్న రావాలని మంచినీటి సౌకర్యాలు పని ప్రదేశంలో ఏర్పాటు చేయాలని క్షేత్రస్థాయి సహాయకులకి సూచించారు ఫిష్ పాండ్స్ 50 మీటర్లు పొడవు 40 మీటర్లు వెడల్పు కొలతలతో నిర్మించాలి అని ఆయన అన్నారు వీటివలన రైతులు చేపలు పెంపకం చేసుకొని చేపలు పెరిగాక విక్రయించుకోవచ్చని ఆ నీటి గుంతలు చుట్టూ బొప్పాయి చెట్లు కూడా వేసుకొని ఆర్థికంగా ప్రయోజనం పొందవచ్చునని వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు ఆ నీటితో పంటలు పండించవచ్చునని ఆయన సూచించారు క్షేత్ర సహాయకులు అందరు కూడా నిశితంగా పరిశీలించి సరాసరి వేతనం వేతనదారులందరికీ గరిష్టంగా 300 రూపాయలు వచ్చే విధంగా ముందుగా కొలతలు కొలిచి పని కల్పించాలని ఆయన అన్నారు

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరు వ్యక్తులకు జరిమాన

పాచిపెంట, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్:



డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరు వ్యక్తులకు ఒక్కొక్కరికి 10వేలు రూపాయలు చెప్పున్న 20వేలు రూపాయలు జరిమాన జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వి కనక లక్ష్మి శుక్రవారం విధించినట్లు స్థానిక ఎస్సై కె వెంకట సురేష్ విలేకరులకు తెలియజేశారు. కె వెంకట సురేష్ మాట్లాడుతూ రెండవ సారి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన యెడల మూడు నెలలు జైలు శిక్ష విధించబడుతుందని జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు వారు హెచ్చరించినట్లు ఎస్సై కే వెంకట సురేష్ మరియు కోర్టు కానిస్టేబుల్ ఆర్. రామ్మోహన్ తెలియజేశారు.

# కొత్తూరు శ్రీకాకుళం 28/02/2025... మెట్టూరు బిట్ 2లో శివరాత్రి ఉత్సవాలు





కొత్తూరు ఫిబ్రవరి 28(మేజర్ న్యూస్ )

కొత్తూరు మండలం మెట్టూరు బిట్ 2 వంశధార నిర్వాసిత గ్రామం లో మహా శివరాత్రి సందర్భంగా నీలాకాంటేశ్వర స్వామి దేవాలయం లో శివరాత్రి ఉత్సవాలు ముగిసాయి. మహాదేవుని కి ఆలయ ధర్మకర్త బూర్లే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్వా మివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తూర్పు కాపు కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ మామిడి శ్రీకాంత్, గోగుల వర ప్రసాదరావు నాయుడు తో సహా పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తుల కోసం అన్న ప్రసాదాలు మామిడి శ్రీకాంత్ స్వయంగా వడ్డించారు. ఆలయ ధర్మ కర్త శ్రీనివాసరావు మాజీ చైర్మన్ శ్రీకాంత్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాసల్గొన్నారు.

# బాడంగి హైస్కూల్లోఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



బాడంగి, ఫిబ్రవరి 28,మేజర్ న్యూస్:

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాడంగిలో శుక్రవారం సైన్స్ డిపార్ట్మెంట్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు.ముందుగా చంద్రశేఖర్ వెంకటరామన్ (సి.వి.రామన్).చిత్రపటానికి ఎంఈఓ రాజేశ్వరి,హెచ్ఎం సత్యన్నారాయణ నివాళులు అర్పించారు అనంతరం హెచ్ఎం మాట్లాడుతూ సి.వి రామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ను కనుగొన్నారు దీంతో ఈ రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటారని తెలిపారు.ఎంఈఓ రాజేశ్వరి మాట్లాడుతూ సి వి రామన్ చిన్నతనం నుంచి భౌతికశాస్త్రంలో ఎన్నో అద్భుతాలను సృష్టించారు. అయన స్ఫూర్తి అందరికీ అందేలా విద్యా సంస్థల్లో సైన్స్ దినోత్సవాలు నిర్వహిస్తున్నాయని, విద్యార్థులు వైజ్ఞానిక దృక్పథాన్ని అలవర్చుకోవాలని సైన్సు ఫలాలు మంచిపనులకు మాత్రమే విద్యార్థులు వాడాలని,విద్యార్థినీ,విద్యార్థుల్లో ఆయన స్ఫూర్తిని నింపుతూ సైన్స్ అంటే మక్కువ కలిగేలా మండల స్థాయిలో ప్రతీ ఏడాది సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహిస్తన్నామని ప్రతీ విద్యార్థి సృజనాత్మక ఆలోచనలతో కొత్త విషయాలను తెలుసుకోవాలని తెలిపారు విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రాజెక్ట్స్ చూపరులను ఆకర్శించాయి,సైన్స్ క్విజ్,సైన్స్ ప్రాజెక్ట్స్ విజేతలకు బహుమతులను హెచ్ఎం,ఎంఈఓ అందజేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు రమేష్,సత్యన్నారాయణ, రామారావు,ఈశ్వరరావు ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కృష్ణ గ్రామర్ స్కూల్ లో ఘనంగా సైన్స్ డే

## - హాజరైన ఏపీ మాజీ డీజీపీ




ఆరిలోవ, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్

జీవీఎంసీ, పదో వార్డు ఆదర్శనగర్, కృష్ణ గ్రామర్ స్కూల్ లో నేషనల్ సైన్స్ డే సందర్భంగా ప్రిన్సిపల్ ఎం. మోహన్ కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ డీజీపీ ఎన్.సాంబశివరావు హాజరయ్యా రు. విద్యార్థులు తమ నైపుణ్యంతో చేసిన సైన్స్ ప్రాజెక్టలను పరిశీలించి వారిని అభినందించారు. పట్టుదలతో కృషి చేస్తూ భావితరాల శాస్త్రవేత్తలుగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ సైన్స్ ఫెస్ట్ కు డీటీఎస్ ఉమెన్ సైంటిస్ట్ డాక్టర్. రజనీ విలియమ్స్, పదో వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్, వైస్ ప్రిన్సిపల్ ఎం చంద్రశేఖర్, విజయ్ భాస్కర్, ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గున్నారు.

# పోర్టు హాస్పిటల్ పోర్టు సోంత నిధులతో అభివృద్ధి చేయాలి -సిఐటీయు

అక్కయ్యపాలెం ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్



శుక్రవారం 151వ రోజు పోర్ట్ హాస్పిటల్ వద్ద రిలే నిరాహార దీక్షలు అక్కయ్యపాలెం గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్ వద్ద కొనసాగింది ఈ దీక్షలను సిఐటియు ప్రధాన కార్యదర్శి కె. సత్యనారాయణ దీక్షలు ప్రారంభించారు. పోర్టు హాస్పటల్ ప్రైవేటీకరణ ఆపాలని , సోంత నిధులతో అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. గతంలో పోర్టు లో వచ్చిన లాభాలతో పోర్ట్ ఏర్పడిన తర్వాత 50 ఏళ్లు అయిన సందర్భంగా గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్ ఏర్పడింది. ఈ హాస్పటల్ ఏర్పాటులో కార్మికుల యొక్క రక్తపుబొట్లు ఉన్నాయి. ప్రస్తుతం హాస్పటల్ నడపడానికి 100 సంవత్సరాల సరిపోయే రిజర్వ్ ఫండ్స్ పోర్ట్ దగ్గర ఉన్నాయి. అయినా ప్రైవేట్ వాళ్లకి ఇవ్వాలి అన్న బిజెపి విధానం చాలా దుర్మార్గం. స్టీల్ ప్లాంట్ గత 4 సంవత్సరాలుగా పోరాడి కాపాడుకున్నారు, గతంలో డిసిఐ కూడా పోరాడి కాపాడుకున్నారు, ఆ స్ఫూర్తి తో పోర్టు హాస్పిటల్ కాపాడుకుంటాం. సిఐటియు నాయకులు సిహెచ్ తిరునాధ రావు ఆనందరావు అప్పారావు రామాలింగేశ్వర రావు, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 11న ఐక్యూ నియో 10ఆర్ లాంచ్
# యువ యూజర్లు, గేమర్లకు..

**విశాఖపట్నం, ఫిబ్రవరి 28,మేజర్ న్యూస్:**
యువ యూజర్లు, గేమర్లు, టెక్ ఔత్సాహికుల కోసం రూపొందించిన ఐక్యూ నియో 10ఆర్ ను మార్చి 11న విడుదల చేయనుంది. స్నాప్ డ్రాగన్ 8ఎస్ జెన్ 3 ఆపరేటింగ్ సిస్టంపై పనిచేసే ఈ ఫోన్ 1.7ఎంఐం అన్ టుటూ స్కోర్ తో టాప్ టైర్ పెర్ఫార్మెన్స్ ను అందిస్తుంది. గేమర్లు 6043 వేపర్ కూలింగ్ ఛాంబర్ మరియు 2000 హెర్ట్జ్ తక్షణ టచ్ శాంప్లింగ్ సహాయంతో 5 గంటల వరకు స్థిరమైన 90 ఎఫ్పిఎస్ అనుభవాన్ని పొందుతారు. ఇది 80వాట్ ఫాస్ట్ ఛార్జింగ్ తో భారతదేశం స్లిమ్ 6400 ఎమ్ఏహెచ్ బ్యాటరీ (7.98 మిమీ) కలిగి ఉంది. 1.5కే అమోఎల్ఈడీ డిస్ ప్లే అద్భుతమైన విజువల్స్ ను అందించగా, 50 ఎంపీ సోనీ పోర్ట్రెయిట్ కెమెరా, 32 ఎంపీ ఫ్రంట్ కెమెరా హై క్వాలిటీ షాట్స్ ను క్యాప్చర్ చేస్తాయి. రేజింగ్ బ్లూ, మూన్ నైట్ టైటానియం రంగుల్లో లభించే ఐక్యూ నియో 10ఆర్ హై పెర్ఫార్మెన్స్ స్మార్ట్ ఫోన్లను పునర్నిర్వచించింది.

# శరవేగంగా తోటపల్లి కాలువ అభివృద్ధి పనులు



**పూసపాటిరేగ, ఫిబ్రవరి 28,మేజర్ న్యూస్:**
మండలంలోని తోటపల్లి ప్రధాన కాలువ నిర్మాణ పనులు సర్వ వేగంగా సాగుతున్నాయి. 15 ఏళ్ల కిందట తోటపల్లి నుంచి శివారు ప్రాంతమైన పూసపాటిరేగ మండల తీర ప్రాంతంలో ఉన్న బంగాళాఖాతంలో ఈ కాలువ నిర్మాణ పనులు వరకు సాగనున్నాయి. అప్పట్లో తెదేపా ప్రభుత్వ హయాంలో ఇప్పటి మన్యం జిల్లా పార్టీ పురం లో ఉన్న తోటపల్లి నుంచి గొరుగుపల్లి మండలం మీదగా వీర ఘట్టం పాలకొండ, రాజాం, చీపురుపల్లి, గుర్ల మండలాల మీదగా నెల్లిమర్ల నియోజకవర్గం లోని నెల్లిమర్ల, పూసపాటిరేగ మండలంలోని కనిమెళ్ళ, గుండపరెడ్డి పేట,, కనిమట్ట, కందివలస మీదగా గోవిందపురం, సముద్ర తీరాన్ని ఆనుకుని ఉన్న పతివాడ పంచాయతీ బంగాళాఖాతంలో ఈ ప్రధాన కాలువ నిర్మాణ పనులు ముగియనున్నాయి. అయితే తెదేపా ప్రభుత్వ హయాంలో సింహ భాగం కాలు నిర్మాణ పనులు చేపట్టినప్పటికీ కొన్ని సాంకేతిక కారణాల వలన పలుచోట్ల నిర్మాణ పనులు నిలిచిపోయాయి. ప్రధాన కాలువ తో పాటు చెరువులు కూడా అనుసంధానం చేసే విధంగా పిల్ల కాలువల నిర్మాణాలు కూడా చేపట్టనున్నారు. ఫలితంగా తోటపల్లి కాలువ నుంచి చెరువులకు సాగునీరు నా అందించడం ద్వారా ప్రధాన కాలువన ఆనుకొని ఉన్న వ్యవసాయ భూములు సస్యశ్యామలో అవుతాయన్న సంతోషం రైతుల్లో వ్యక్తం అవుతుంది. గత పదేళ్ల కిందట ట్రయల్ రన్ కింద తోటపల్లి నుంచి సాగునీరును అందించినప్పటికీ కొన్ని కొన్ని ఇబ్బందులు వలన సాగునీరు నిలిచిపోయింది. దీనితో ప్రధాన కాలువ కింద ఉన్న కాలువ భూముల రైతులు నిరాశ వ్యక్తం చేశారు. తాజాగా మరలా తోటపల్లి ప్రధాన కాలువ నిర్మాణ పనులు రేయింబవళ్లు శర వేగంగా సాగుతుండడంతో కరి కాలానికైనా సాగునీరు అందుతుందన్న ఆశాభావాన్ని రైతులు వ్యక్తం చేస్తున్నారు.

# కూటమి ప్రభుత్వ బడ్జెట్ భేష్



**విజయనగరం, ఫిబ్రవరి 28,మేజర్ న్యూస్:**
శాసనసభలో ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మూడు లక్షల కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ సంతృప్తికరంగా ఉందని జనసేన నేత గురాన అయ్యలు అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజామోదయోగ్యమైనదని ప్రశంసించారు. గత వైసీపీ ప్రభుత్వ బడ్జెట్ కొందరికి మాత్రమే లాభదాయకమైనదిగా ఉండేదన్నారు. వ్యవసాయరంగానికి పెద్దపీట వేశారన్నారు. సంక్షేమం, అభివృద్ధికి బడ్జెట్ కేటాయింపుల్లో ప్రాధాన్యం ఇచ్చేరన్నారు. ప్రధానంగా అధికారంలోకొచ్చేందుకు దోహదపడ్డ సూపర్ సిక్స్ పథకాలకు ఈ బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం అభినందనీయ మన్నారు. కరువు రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దేలా ఏపీ బడ్జెట్ కేటాయింపులు చేసేరన్నారు. ఆర్థిక లోటు ఉన్నా కూడా సంక్షేమ పథకాలకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పోలవరం, అమరావతికి భారీ కేటాయింపులు చేయడం హర్షనీయమన్నారు.

# విక్టరీలో విజ్ఞానదాయకంగా సైన్స్ దినోత్సవం






**పాతపట్నం మేజర్ న్యూస్: ఫిబ్రవరి 28:**
సర్ సి వీ రామన్ పుట్టిన రోజుని పురస్కరించుకుని స్థానిక విక్టరీ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం విజ్ఞాన దాయకంగ జరిగింది. ముందుగా సీవి రామన్ చిత్రపటానికి డైరెక్టర్లు శ్రీ అప్పారావు గారు,శ్రీ తారాకేశ్వర రావులు నివాళులు అర్పించి,వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన అనేక సైన్స్ మోడల్స్ చూపరులను విశేషంగా ఆకర్షించి, ఆలోచింపజేశాయి. తల్లిదండ్రులు ఈ ప్రదర్శనలు తిలకించి తమ పిల్లల లోని నైపుణ్యాలకు మురిసిపోయారు. ఇటువంటి ప్రదర్శనలు పిల్లలలోని నైపుణ్యాలను వెలికి తీసి,కొత్త ఆవిష్కరణలకు తోడ్పడతాయని, ప్రిన్సిపాల్ శంకరనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సైన్స్ ఉపాధ్యాయులను సత్కరించారు. ఇందులో ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# ప్రారంభమైన సీతారామా ఆలయ ప్రతిష్టోత్సవం

**ఆమదాలవలస రూరల్, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్**
ఆమదాలవలస మండలం లొద్దలపేట గ్రామంలో వెలసి యున్నటువంటి రామాలయం శతజయంతి ఉత్సవాలు, ఆలయ ప్రతిష్ఠోత్సవ కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. గ్రామస్తుల ఆధ్వర్యంలో వేద పండితులు పెంట వాసుదేవరావు శర్మ (గూడెం పంతులు) ఆధ్వర్యంలో రిత్వికులు, ఆలయ అర్చకులు కవికొండల వాసు బాబు ఆధ్వర్యంలో వేకువ జాము నుండే పూజా కార్యక్రమాలు ప్రారంభమైనయి. పంచలోక విగ్రహాల స్థానంలో మూలవిరాట్ లు ఏర్పాటు చేసేందుకు పూజాధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. విగ్రహ ప్రతిష్ట సందర్భంగా శుక్రవారం ఉత్సవాలు మొదలైనాయి. వేకువ జామున ప్రతిష్ట సంకల్పం, విశ్వక్షాన పుణ్యాహవచనం, పరిషత్ ప్రాయశ్చిత్తం, కుచ్చత్రయం, పంచగవ్యప్రాసన, రిత్విక్ వరుణ, రక్షా సూత్రధారణ, యాగశాల విహారము, అఖండ దీప స్థాపన, షోడశ స్తంభపూజ, అనంతరం బేరదేవతా మూర్తులను ఊరేగింపు పూర్ణ కళాశాల మధ్య నిర్వహించారు. సాయంత్రం మత్సగ్రహణం, అంకురారోపణం, మంటపారాధన, పతాక ప్రతిష్ట, అగ్ని ప్రతిష్ట, సర్వ దేవత ఆవాహనం, జలాధివాసం, నీరాజనం మంత్రపుష్పం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోలాటాలు ప్రత్యేక భజన కార్యక్రమాలు నిర్వహించారు. పూర్ణ కలశాలతో మహిళలు పెద్ద సంఖ్యలో గ్రామ పురవీధుల మీదుగా ఆలయం వద్దకు చేరుకోవడంతో సందడి వాతావరణం నెలకొంది.

# ఘనంగా సైన్స్ డే

**లక్కవరపుకోట, ఫిబ్రవరి 28,మేజర్ న్యూస్:**
మండలములో జాతీయ సైన్స్ డే వుత్సవాలను జమ్మదేవి పేట మహాత్మా జ్యోతి బా పూలె బి సి బాలికల పాఠశాలలో ప్రిన్సిపాల్ యూ విజయకుమార్ ఆద్వర్యములోను కొట్యాడ ఉన్నత పాఠశాలలో ఎచ్ ఎం పద్మావతి ఆధ్వర్యములో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సి వి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి సర్ సి వి రామన్ గొప్పదనాన్ని విద్యార్థులకు వివరించారు రామన్ ఎఫెక్ట్ అంటే ఏమిటి దానిని సి వి రామన్ దేనికోసం కనిపెట్టారు అనే విషయాలను ప్రయోగ పూర్వకముగా ఫిజిక్స్ వుపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేసారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పీ బి ఎల్ మేళలో మెరిసిన మహాత్మా జ్యోతి బా పూలె విద్యార్థినీల ప్రాజెక్ట్స్

**లక్కవరపుకోట, ఫిబ్రవరి 28,మేజర్ న్యూస్:**
మండలములోని జమ్మదేవి పేట కేంద్రంగా నడుపబడుతున్న కొత్తవలస జ్యోతి బా పూలె బి సి బాలికల పాటశాల విద్యార్థినీలు రాష్ట్ర స్థాయి లో సైన్స్ డే సందర్బంగా నిర్వహించిన ప్రాజెక్ట్ ఆధారిత శిక్షణ (పీ బి ఎల్ ) రాష్ట్ర స్థాయి ప్రాజెక్ట్ పోటీలలో తమ పాఠశాల విద్యార్థినీలు తయారు చేసిన డిసైన్






యువర్ ఓన్ ఫర్నిచర్(మేథమేటిక్స్ ) ప్రాజెక్ట్ అలాగే సెట్ అప్ యువర్ ఓన్ ఫార్మసీ (బైలాజికల్) అనే ప్రాజెక్స్ ఎంపిక అయ్యాయి అని వీటికి సైన్స్ డే రోజున ఏపీ బి సి వెల్ఫేర్ మంత్రి ఎస్ సావిత్రి చేతుల మీదగా బహుమతులు అందుకున్నారని ప్రిన్సిపాల్ యూ విజయకుమార్ పాత్రో తెలిపారు ఈ సందర్భంగా ప్రాజెక్ట్ గైడ్ చేసిన ఉపాధ్యాయినీలు జి సత్యవతి జి ఇంద్రజలను అలాగే ఈ ప్రాజెక్ట్ తయారు చేసిన విద్యార్థినీలు జి తేజేశ్వని కె మానసా బి హేమలత ఎల్ ధీరజ వై యజశ్వని జి యసస్వని ఎస్ హరి చాందినీలను ప్రిన్సిపాల్ శుక్రవారం సైన్స్ డే రోజున అభినందించారు.

# ఈనెల 6 నుంచి ఎల్లమ్మతల్లి ఉత్సవాలు

**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్:**
ఈనెల 6వ తేదీ నుంచి 8వ తేదీవరకు మండలం చిన్నసాన గ్రామంలో శ్రీ ఎల్లమ్మతల్లి గ్రామదేవత ఉత్సవాలు ఘనంగా నిర్వహించటం జరుగుతుందని ఆలయ ధర్మకర్త బోనేల ఎల్లయ్య రాములమ్మలు శుక్రవారం తెలిపారు.



ఈనెల 6వ తేదీ గురువారం ఎల్లమ్మతల్లిని గ్రామంలో వీధి వీధుల్లో ఘనంగా ఊరేగింపుతో పాటు, తప్పెడు గుళ్ళు, మేళతాల లతో గ్రామ ప్రజలు మధ్య అంగరంగవైభవంగా ముర్రాటలు, మొక్కుబడులు భక్తులు చెల్లించటం జరుగుతుందని ఆయన తెలిపారు. అలాగే అదే రోజు మధ్యాహ్నం 12 గంటల నుంచి సుమారు 5వేలు మందికి మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని, 7,8వ తేదీలలో ఎల్లమ్మతల్లికి కుంకుమ పూజలు, తదితర ప్రత్యేక పూజలతోపాటు రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతాయని ఈ కార్యక్రమానికి చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరు అయి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాధం తీసుకొని ఈ కార్యక్రమాలు విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# బడ్జెట్ కేటాయింపుల్లో రైతులకు తీవ్ర అన్యాయం

**- వైసీపీ మండల పార్టీ అద్యక్షుడు హేమసుందరరాజు**

**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్:**



కూటమి ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల్లో రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు తీవ్ర అన్యాయం చేశారని వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అద్యక్షుడు సంపతిరావు హేమసుందర రాజు అన్నారు. ఆయన శుక్రవారం స్థానిక విలేకర్లుతో మాట్లాడుతూ రైతులు గిట్టుబాటు ధరలేక అవస్థలు పడుతున్నారని, అన్నదాత సుఖీభవకు కూడా కూటమి సర్కార్ భారీగా కోత పెట్టిందని, ఈ పథకం ద్వారా రైతుకు రూ. 20వేలు చొప్పున్న ఇస్తే రూ. 10వేల400కోట్లు అవసరం కాగా కేవలం రూ. 6.300కోట్లు మాత్రమే కేటాయించిందని, రైతుల పై అవగాహనలేని మంత్రి అచ్చెన్నాయుడు యని ఆయన తీవ్రంగా విమర్శించారు. రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. గత ప్రభుత్వంలో 3వేల కోట్లు మార్కెట్ ఇంటర్వెన్షన్ కోసం పెడితే.. ఇప్పుడు సున్నా తీసేసి 300కోటర్లు పెట్టారని, మిర్చి రైతుల సమస్యలపై పోరాటం చేస్తే మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపై కేసు పెట్టారు.

## ఘనంగా శ్రీ ఉమాకామేశ్వర స్వామి
# చక్రతీర్థ స్నానం



**సరుబుజ్జిలి, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్**
సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం గ్రామంలో ఉన్న శ్రీ ఉమా కామేశ్వర స్వామి వారి చక్ర తీర్థ స్నానం ఆలయ అర్చకులు గంగవరపు వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో భక్తులు శివనామ స్మరణ, మేళతాళాల మధ్య వంశధార నదిలో కోలాహంగా నిర్వహించారు. శివరాత్రి ఉత్సవాల సందర్భంగా అమావాస్య రోజున పార్వతీ పరమేశ్వరుల పంచలోహ ఉత్సవమూర్తులను, భక్తులు నడుము ఊరేగింపుగా మంగళ వాయిద్యాలు సాయంతో నది స్నానం చేయించి స్వామి వారితో పాటు పార్వతీమాతను అలంకరించి గ్రామంలో ఊరేగింపు చేపట్టి అనంతరం ఆలయానికి చేర్చారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించి, ప్రసాదాలు వితరణ కార్యక్రమం చేశారు.

# నేడు టిడిపి కార్యాలయం వద్ద ప్రజా దర్బార్



**ఆమదాలవలస, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్**
ఆమదాలవలస పట్టణ టిడిపి కార్యాలయం వద్ద ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ ఆధ్వర్యంలో శనివారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం నుంచి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఉన్న ప్రజలు తన సమస్యలపై నేరుగా దరఖాస్తు రూపంలో అందజేయాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. ప్రజా సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు.

# అన్న క్యాంటీన్ పరిశీలించిన మున్సిపల్ కమిషనర్




**ఆమదాలవలస, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్**
ఆమదాలవలస పట్టణంలో గల అన్న క్యాంటీన్ లో శుక్రవారం ఉదయం మున్సిపల్ కమిషనర్ బాలాజీ ప్రసాద్ పరిశీలించారు. పేదలకు రుచికరమైన భోజనాన్ని, టిఫిన్ అందజేయాలని నిర్వాహకులకు సూచించారు. క్యాంటీన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న క్యాంటీన్ లో సక్రమంగా భోజనాలను సరఫరా చేయాలని ఆదేశించారు. భోజనాల వద్ద తాగు నీటిని అందుబాటులో ఉంచాలని తెలిపారు. క్యాంటీన్ లో టిఫిన్ పంపిణీ సక్రమంగా ఉండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు.

# పాతపట్నంలో ఘనంగా చక్ర తీర్థ స్నానాలు





**పాతపట్నం మేజర్ న్యూస్: ఫిబ్రవరి 28:**
పాతపట్నంలోని మహేంద్రతనయ నదీతీరాన శ్రీ నీలకంఠేశ్వర,శ్రీ కేదారేశ్వర స్వాములవారికి భక్తి శ్రద్ధలతో చక్రతీర్థ స్నానాలు నిర్వహించారు. మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా పాతపట్నం పుర వీధుల్లో శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను నంది వాహనంపై మేళతాళాలతో ఊరేగించారు. అనంతరం మహేంద్రతనయ నదిలో ఉత్సవ విగ్రహాలకు వేదమంత్రాలతో చక్రతీర్థ త్రిశుల స్నానాలు చేశారు. భారీ సంఖ్యలో భక్తులు స్నానాలకు తరలివచ్చారు. మధ్యాహ్నం శ్రీ నీలకంఠేశ్వర,శ్రీ కేదారేశ్వర స్వాములవారి ఆలయాల్లో భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.



# అరకులోయలో డెంటల్ క్యాంప్ సక్సెస్

## 205 మంది పిల్లలకు దంత వైద్య పరీక్షలు

**అరకులోయ, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్:**
అరకులోయ ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన దంత వైద్య శిబిరం విజయవంతమయ్యింది. మండలంలోని గన్నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక దంత వైద్య శిబిరంలో 205 మంది గిరిజన పిల్లలకు దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. జాతీయ ఆరోగ్య మిషన్,రాష్ట్రీయ బాలల స్వాస్తవ్య కార్యక్రమం సంయుక్తంగా గిరిజన ప్రాంతంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసింది. ఆర్ బి ఎస్ కె,ఎన్ వో హెచ్ పి డెంటల్ క్యాంప్ లో దంత పరీక్షలు చేయించుకున్న పిల్లల్లో 167 మంది చిన్నారులకు స్కేలింగ్,15 మంది పిల్లలకు ఫీలింగ్స్,ముగ్గురికి ఎక్స్ట్రాక్షన్ చేసినట్టు వైద్యులు తెలిపారు. దంత వైద్య శిబిరంలో భాగంగా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థినీలకు దంత సంరక్షణ పై విశాఖపట్నం గీతం డెంటల్ కాలేజ్ వైద్యులతో కలిసి గన్నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి శెట్టి. కమలకుమారి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విశాఖపట్నం గీతం దంత వైద్య కళాశాల ప్రొఫెసర్ ప్రిన్సిపాల్ డాక్టర్ నరసింహ మాట్లాడుతూ దంత సంరక్షణలో భాగంగా విద్యార్థినీలు ప్రతిరోజు రెండుసార్లు బ్రష్ చేయాలని సూచించారు. ఉదయం,సాయంత్రం సమయాల్లో రెండు మూడు నిమిషాల పాటు మాత్రమే బ్రష్ చేయాలని, బ్రష్ చేయడంలో ఎక్కువ సమయం తీసుకోకూడదని ఆయన చెప్పారు. అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి. జమాల్ బాషా



మాట్లాడుతూ ఆర్ బి ఎస్ కె చైల్డ్ ట్రాన్స్ పోర్ట్ వెహికల్ ను విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,వైద్య ఆరోగ్య సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు గుర్తించిన పిల్లలను ఈ వాహనం ద్వారా అరకులోయ ఏరియా ఆసుపత్రికి లేదా డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ పాడేరుకు తరలించి పూర్తిస్థాయిలో దంత వైద్య పరీక్షలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఆయా ఆసుపత్రుల్లో చికిత్స పూర్తయిన తర్వాత పిల్లలను సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు లేదా వారు విద్యనభ్యసించే పాఠశాలలకు ఇదే వాహనంలో చేరవేస్తారని ఆయన చెప్పారు. గిరిజన ప్రాంతంలోని పిల్లల ఆరోగ్య సేవలను బలోపేతం చేయాలని ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కోరారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం గీతం డెంటల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ ప్రొఫెసర్ డాక్టర్ జయలక్ష్మి,ప్రొఫెసర్ డాక్టర్ పి. కోమలి,అసిస్టెంట్ ప్రొఫెసర్లు, గన్నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు శెట్టి. కమల కుమారి,జె. కె. నాయుడు,డుంబ్రిగుడ104 డేటా ఎంట్రీ ఆపరేటర్ రాజ్ కిషోర్,గన్నెల పిహెచ్ సి వైద్య సిబ్బంది కామరాజు, ఆర్ బి ఎస్ కె ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ టి ఎన్. ప్రతాప్,వై. కిషోర్ కుమార్, గన్నెల పీహెచ్ సి,అరకులోయ సబ్ సెంటర్ వైద్య సిబ్బంది, స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల బోధన,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆక్రమణ తొలగించరా.?

**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్:**



మండలంలో నౌపడ పంచాయితీ వైయస్సార్ కాలనీలో అనపాన నగేష్ అనే వ్యక్తి ప్రభుత్వ స్థలం ఆక్రమించారని ఆక్రమణపై ఆర్డీవోకు ఉలాస మోహిని ఫిర్యాదు చేయగా గురువారం పంచాయతీ కార్యదర్శి ఉమాపతి, వీఆర్వో మంగులు, విలేజ్ సర్వేయర్ శివాజీ సంయుక్తంగా గురువారం సర్వే చేయగా కొంత ఆక్రమణకు గుర్తిం చారు. ఆక్రమించిన స్థలంలో బోరు ఉండటంతో తక్షణమే



బోరును తొలగించాలని అధికారులు నగేష్ కు నోటీసులు ఇచ్చారు. నోటీసులు ఇచ్చినప్పటికీ నగేష్ బోరు ను తొలగించకపోవడంతో ఫిర్యాదుదారులు పంచాయతీ కార్యదర్శులు నిలదీశారు. అధికారులు ఆదేశాలు జారీ చేసిన ఆక్రమణలను తొల గించరా అంటూ ప్రశ్నించారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి ఉమాపతిని వివరణ కోరగా నగేష్ కు ఆక్రమణలో ఉన్న బోరును తొలగించాలని నోటీసులు ఇచ్చామని రెండు రోజుల్లో తొలగిస్తామని, మరోసారి మండల సర్వేయర్ తో సర్వే జరపాలని నగేష్ కోరినట్లు ఆయన తెలిపారు.

# జవాన్ రాజేష్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు రివార్డ్



**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :**

మండలంలో చెట్ల తాండ్ర గ్రామానికి చెందిన జవాన్ డొక్కరి రాజేష్ కు రాష్ట్ర ప్రభుత్వం రూ. ఐదు లక్షలు రివార్డ్ ప్రకటించింది. గత ఏడాది జులై 15న జమ్మూ కాశ్మీర్ , దొడా జిల్లాలో ఉగ్రవాదుల మధ్య జరిగిన ఎదురు కాల్పులలో ద డొక్కరి రాజేష్ గాయాల పాలై కొద్దిరోజులు చికిత్స పొంది అనంతరం మరణించాడు. ఆ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. ఈ మేరకు డొక్కరి రాజేష్ కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు రివార్డును ప్రకటిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కు డొక్కరి రాజేష్ తల్లి పార్వతి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరు వ్యక్తులకు జరిమాన

**పాచిపెంట, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్:**




డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరు వ్యక్తులకు ఒక్కొక్కరికి 10వేలు రూపాయలు చెప్పున్న 20వేలు రూపాయలు జరిమాన జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వి కనక లక్ష్మి శుక్రవారం విధించినట్లు స్థానిక ఎస్సై కె వెంకట సురేష్ విలేకరులకు తెలియ జేశారు. కె వెంకట సురేష్ మాట్లాడుతూ రెండవ సారి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన యెడల మూడు నెలలు జైలు శిక్ష విధించబడుతుందని జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు వారు హెచ్చరించినట్లు ఎస్సై కే వెంకట సురేష్ మరియు కోర్టు కానిస్టేబుల్ ఆర్. రామ్మోహన్ తెలియజేశారు.

# ఘనంగా టైలర్స్ డే

**పాతపట్నం మేజర్ న్యూస్: ఫిబ్రవరి 28:**

స్థానిక ఆల్ ఆంధ్ర రోడ్ జంక్షన్ వద్ద పాతపట్నం మండలం శ్రీ సాయి దుర్గ టైలర్స్ యూనియన్ అధ్యక్షులు కొంచాడ ప్రభాకర్ రావు అధ్యక్షతన టైలర్స్ జెండా ఎగరవేసి టైలర్స్ డే జరుపుకున్నారు అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వం టైలర్స్ ను గుర్తించి చేనేత కార్మికుల వల్లే ప్రత్యేక పెన్షన్ ఇప్పించాలని, టైలర్లకు ప్రత్యేక ప్రభుత్వ సబ్సిడీలు కల్పించాలని, ప్రత్యేక ఆరోగ్య సురక్ష పథకం ఇప్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో గుప్త టైలర్, నల నాగేశ్వరరావు టైలర్, నల్ల భద్రయ్య టైలర్ సూర్య టైలర్, పోలుబోతు గురుమూర్తి, పోలుబోతు లక్ష్మణ అలంకార టైలర్, పసర రమణ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**శృంగవరపుకోట, ఫిబ్రవరి 28,మేజర్ న్యూస్:**

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని మండలంలోని పలు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. మండలంలోని ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం బి ఉమామహేశ్వరరావు, సైన్స్ ఉపాధ్యాయులు పొట్నూరు శివాజీ, బి జయ, తమ్మినాన రాజేష్, వానపల్లి రమేష్, వాకాడ సరస్వతి, అరసాడ సురేంద్రనాద్, ఏవి స్వామి, జి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థులచే సైన్స్ ప్రాజెక్ట్ తయారు చేయించారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సుమారు 90 కి పైగా ప్రాజెక్టులు విద్యార్థులు ప్రదర్శించారు. కౌముది గ్లోబల్ పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపాల్ శాంతి మహంతి ఆధ్వర్యంలో సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల శృంగవరపుకోటలో సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ గారు డాక్టర్ సిహెచ్ కేశవరావు గారి అధ్యక్షతన జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సి వి రామన్ సైన్స్ లో చేసిన పరిశోధనలు ఫలితంగా రామన్ ఎఫెక్ట్ ని కనుక్కొని ప్రపంచ ప్రఖ్యాత నోబెల్ బహుమతిని పొందారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వాసుదేవరావు, సుధీర్, శ్రీలక్ష్మి, భాస్కర్, ఈరన్న, రామకృష్ణ, అప్పలరాజు, శివకుమార్, దివ్య మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# మార్చి 11న ఐక్యూ నియో 10ఆర్ లాంచ్ యువ యూజర్లు, గేమర్లకు..

**విశాఖపట్నం, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్**

యువ యూజర్లు, గేమర్లు, టెక్ ఔత్సాహికుల కోసం రూపొందించిన ఐక్యూ నియో 10ఆర్ ను మార్చి 11న విడుదల చేయనుంది. స్నాప్ డ్రాగన్ 8ఎస్ జెన్ 3 ఆపరేటింగ్ సిస్టంపై పనిచేసే ఈ ఫోన్ 1.7ఎంఐం అన్ టుటూ స్కోర్ తో టాప్ టైర్ పెర్ఫార్మెన్స్ ను అందిస్తుంది. గేమర్లు 6043mm² వేపర్ కూలింగ్ ఛాంబర్ మరియు 2000 హెర్ట్జ్ తక్షణ టచ్ శాంప్లింగ్ సహాయంతో 5 గంటల వరకు స్థిరమైన 90 ఎఫ్పిఎస్ అనుభవాన్ని పొందుతారు. ఇది 80వాట్ ఫాస్ట్ ఛార్జింగ్ తో భారతదేశం స్లిమ్ 6400 ఎమ్ఏహెచ్ బ్యాటరీ (7.98 మిమీ) కలిగి ఉంది. 1.5కే అమోఎల్ఈడీ డిస్ ప్లే అద్భుతమైన విజువల్స్ ను అందించగా, 50 ఎంపీ సోనీ పోర్ట్రెయిట్ కెమెరా, 32 ఎంపీ ఫ్రంట్ కెమెరా హై క్వాలిటీ షాట్స్ ను క్యాప్చర్ చేస్తాయి. రేజింగ్ బ్లూ, మూన్ నైట్ టైటానియం రంగుల్లో లభించే ఐక్యూ నియో 10ఆర్ హై పెర్ఫార్మెన్స్ స్మార్ట్ ఫోన్లను పునర్నిర్వచించింది.

# సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## వరల్డ్ టైలర్స్ డే సమావేశంలో గంటా శ్రీనివాసరావు




**విశాఖపట్నం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్ :**

టైలర్స్ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. వరల్డ్ టైలర్స్ డే సందర్భంగా చిట్టివలస జూట్ మిల్ కళ్యాణమండపంలో స్థానిక ఎల్లమాంబ టైలర్స్ సంక్షేమ సేవా సంఘం శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికుల మాదిరిగా టైలర్స్‌ను కూడా కళాకారులుగా అభివర్ణించారు. రెడీమేడ్ ప్రభంజనంలో టైలరింగ్ కు ఆదరణ తగ్గుతోందని, మారుతున్న ట్రెండ్ కు తగ్గట్టు వ్యాపార సరళిని మార్చుకోవాలని సూచించారు. టైలర్స్ సంఘం కోరినట్టు సామాజిక భవన నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వరల్డ్ టైలర్స్ డే సందర్భంగా గంటా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గాడు అప్పలనాయుడు, కొప్పల రమేష్, టైలర్స్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమాన్ని ప్రగతిని సమపాళ్లలో కూర్చిన బడ్జెట్

## భీమిలి ఎమ్మెల్యే గంటా



**విశాఖపట్నం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్ :**

రూ. 3.22 లక్షల కోట్లతో శుక్రవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర ప్రగతిని, సంక్షేమాన్ని సమపాళ్లలో కూర్చిన ప్రజా బడ్జెట్. తల్లికి వందనం కింద 2025-26 విద్యా సంవత్సరానికి రూ.9,407 కోట్లు కేటాయించి ఎన్నికల హామీని నిలబెట్టుకున్నాం. ఆంధ్రప్రదేశ్ జీవ నాడి పోలవరానికి రూ.6,705 కోట్లు వెచ్చించడం ద్వారా ప్రాజెక్టు పనులు మరింత వేగాన్ని పుంజుకుంటాయి. సంక్షేమానికి అత్యధికంగా లక్ష కోట్లకు పైగా కేటాయించి సంక్షేమ ప్రభుత్వమని నిరూపించుకున్నాం. బీసీ సంక్షేమానికి రూ. 47,457 కోట్లు, ఎస్సీల సంక్షేమానికి రూ. 20,281 కోట్లు, వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమానికి రూ. 19,264 కోట్లు, ఎస్టీ సంక్షేమానికి రూ.8,159 కోట్లు, అల్ప సంఖ్యాక వర్గాల కోసం రూ. 5,434 కోట్లు, మహిళా శిశు సంక్షేమానికి రూ. 4,332 కోట్లు, కేటాయించాం. ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లకు రూ.27,518 కోట్లు, దీపం 2.0 పథకానికి రూ.2,600 కోట్లు వెచ్చించడం జరిగింది.

# ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

## మొత్తం 565 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు



**తెర్లాం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్**

మార్చి ఒకటి నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షలకు మండల విద్యాశాఖ సర్వం సిద్ధం చేసింది. ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సర విద్యార్థులు కు జరుగునున్న పరీక్షలకు సంబంధించి విద్యాశాఖ ధి అధికారి జే. త్రినాథ్ రావు శుక్రవారం పెరు మాలి ఆదర్శ పాఠశాలలో పరీక్షల నిర్వహణ పై ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్ష గదులలో రోల్ నెంబర్ల వేసిన తీరు విద్యార్థులకు కావాల్సిన మౌళిక సదుపాయాలు పైన ఆరా తీశారు. ముఖ్యంగా తాగునీరు మరుగు దొడ్లు పనితీరు విద్యుత్ సౌకర్యాలను స్పెషల్ అధికారిణి జ్యోతి లక్ష్మిని అడిగి తెలుసుకున్నారు. పరీక్షలకు వచ్చే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండాలని ఆమెకు సూచించారు. అందుకు ముందు జాగ్రత్తల చర్యలుపైన దృష్టి సారించారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు అధ్యాపకులు అధికార అన ధి కారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో సైన్స్‌పై అవగాహన కల్పించాలి




**అరకులోయ, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్:**

గ్రామాల్లో సైన్స్ పై అవగాహన కల్పించాలని విద్యార్థినులకు స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి.చలపతిరావు సూచించారు. అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా ఉన్నత విద్యనభ్యసిస్తున్న గిరిజన విద్యార్థినులు ఆటపాటలతో ఉర్రూతలూగించారు. అదేవిధంగా సాంప్రదాయ నృత్యాలు చేయడంతో పాటు పలు వినోద భరితమైన కార్యక్రమాలు చేపట్టి కళాశాల బోధన,బోధనేతర సిబ్బందికి హుషారు ఎక్కించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి.చలపతిరావు మాట్లాడుతూ గ్రామాల్లో నివాసముండే పూర్వికులకు సైన్స్ పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా ఏజెన్సీ వాసులు మూఢనమ్మకాలపై మొగ్గ చూపకుండా, మూఢనమ్మకాలను విడనాడేలా విద్యార్థినులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.సమాజంలో జరిగే ప్రతి విషయం సైన్సుతో ముడిపడి ఉంటుందన్న సత్యాన్ని గ్రామీణులకు అర్థమయ్యేలా చెప్పగలిగితే సైన్స్ బలోపేతం కాగలదని ప్రిన్సిపాల్ పట్టాసి.చలపతిరావు పేర్కొన్నారు.నేషనల్ సైన్స్ డే పై స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకులు ప్రసాద్,ప్రణీత,మురళీకృష్ణ,అఖిల్, సరస్వతి,శోభన,ధర్మారావు, బాలరాజు, స్వర్ణలత ప్రసంగించారు.అనంతరం నేషనల్ సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన,డిబేట్, క్విజ్ పోటీల్లోని విజేతలకు కళాశాల,ప్రిన్సిపల్ అధ్యాపకులతో కలిసి బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# శేష జీవితాన్ని ఆనందంగా గడపండి

## ఏపీ డబ్ల్యూ సి ఎఫ్ సి ఉద్యోగులు






**గుంటూరు, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :**

సుదీర్ఘకాలం ఏపీడబ్ల్యుసిఎఫ్సిలో ఉద్యోగి గా విధులు నిర్వహించి శుక్రవారం పదవి విరమణ పొందిన ఈదుపల్లి వర్ధివేణిని ఆ సంస్థ ఉద్యోగులు కుటుంబ సభ్యులు ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పాల్గొని దంపతులను ఆంధ్రప్రదేశ్ వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఉద్యోగులు గుంటూరు లోని ఆమె కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యుసిఎఫ్సి ఉద్యోగులు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని, ఉద్యోగ విరమణ అనంతరం వారి శాస జీవితం ఆనందంగా గడపాలని కోరుకున్నట్లు తెలిపారు. విధి నిర్వహణలో తన కుటుంబానికి దూరంగా ఉంటూ సంస్థ కొరకు అంకితమైన సేవ చేశారని, ఆమె సూచనలు సలహాలు తీసుకొని మేము సంస్థ కొరకు పని చేస్తామని కొనియాడారు.